


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 22 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 119

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ త్రయోదశి మ.1.47, పుష్యం సా.5.16 వర్జ్యం లేదు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.21 నుంచి 11.07 వరకు తిరిగి మ. 2.55 నుంచి 3.41 వరకు



# మేడారం జనసంద్రం

- గద్దెపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ
- ఆదివాసీ సంప్రదాయంలో ఆరంభమైన పూజలు
- జంపన్న వాగులో భక్తుల పుణ్యస్నానాలు
- లక్షలాది మంది భక్తులతో కిటకిట

ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం మహా జాతరకు దేశ వ్యాప్తంగా భక్తులు పోటెత్తారు. లక్షలాది మంది అమ్మవార్ల గద్దెలను దర్శించుకుంటున్నారు. లక్షలాది మంది భక్తులతో మేడారం కిక్కిరిసింది.. జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి పరిస్థితులు తలపిస్తున్నాయి. బుధవారం మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

వివరాలు-3లో

## గగన్‌యాన్ ఇంజన్
# సిద్ధం

- మానవ ప్రయాణానికి అనుకూలమైన సిఈ20 క్రయోజనిక్ ఇంజన్ సిద్ధం
- ఇంజిన్లను జయవంతంగా పరీక్షించినట్లు సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రకటన
- ఎల్‌వీఎం3 లాంచ్ వెహికల్ క్రయోజనిక్ దశలో వాడే ఆస్కారం

ఇస్రోకు చెందిన సీఈ20 క్రయోజనిక్ ఇంజిన్ గగన్‌యాన్‌లో మానవ ప్రయాణానికి అనువైనదిగా రుజువైంది. ఇది కఠిన పరీక్షలను ఎదుర్కొంది.



6లో



6లో

# తవ్వకాలు నిజమే

- కేవలం 40 రీచ్‌లలో మ్యానువల్ మైనింగ్‌కు ఈసీ అనుమతి
- 500 లకుపైగా రీచ్‌లలో ఈసీ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు
- సాక్ష్యాధారాలతో సుప్రీంకు నివేదించిన కేంద్ర కమిటీ

# వైసీపీకి రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి రాజీనామా

- కాక రేపుతున్న నెల్లూరు రాజకీయాలు
- వైసీపీకి రాజీనామా చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- టీడీపీలోకి రావాలంటూ ఆహ్వానం పలికిన సోమిరెడ్డి




2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మీరు సిద్ధం అంటే...
# మేం యుద్ధం

- కులాలు కొట్టుకు చావాలనేదే జగన్ నైజం
- సొంత చెల్లికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకేం చేస్తారు
- డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



2లో

## ఢిల్లీ రైతులు
# చలో మార్చ్



2లో

- శంభు వద్ద ఉద్రిక్తత.. మరోదఫా చర్చలకు కేంద్రం ఆహ్వానం
- కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఎక్స్‌లో పోస్టు
- నాలుగు దఫాలుగా చర్చలు జరిగినా ఎలాంటి ఫలితం శూన్యం

## కొడంగల్‌ను గుండెల్లో
# పెట్టుకుంటా

- ప్రజల అండతోనే సీఎం స్థాయికి ఎదిగా
- భారీ మెజార్టీతో ఎంపీ అభ్యర్థిని గెలిపించండి
- కెసిఆర్‌తో ముందున్నది అసలైన యుద్ధం
- కోస్గి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొడంగల్ ప్రజలు గుండెల్లో హత్తుకుని ఆదరించడంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇక్కడ నిలబడగలిగానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



3లో

## అంతా ఇంతే!




టిక్కెట్లు పెడితే ఆదాయం వస్తుందేమో సార్

## రాజశ్యామల అమ్మవారికి
# జగన్ పూజలు

- శారదా పీఠం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్
- మన్యుసూక్త హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- శారదా పీఠంలో సీఎం జగన్‌కు సాదర స్వాగతం



2లో

## సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి



6లో

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు
- కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి
- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి
- ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క

## మార్చి 3న కేంద్ర
# కేబినేట్ భేటీ



2లో

- సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌పై చర్చకు అవకాశం
- భేటీకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వం
- లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం

## బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ పాలన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణను అప్పుల పాలు చేసింది గత బీఆర్ఎస్ సర్కారు అయితే ఇప్పటికే ఎఫ్ఆర్బీఎం పరిమితులు మించి పోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బడ్జెట్ లో కేవలం కొత్త అప్పుల ద్వారానే నిధులు సమకూర్చుకోవాలని భావిస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పడమే కాకుండా ఖజానా ఖాళీ అయ్యిందని తెలంగాణ ప్రభుత్వానికి కొత్తగా అప్పులు పుట్టే పరిస్థితి లేదని తెలిపారు. అందుకే ఢిల్లీలో కేంద్రమంత్రులను కలుస్తూ కాంగ్రెస్ నేతలు వినతిపత్రాలు సమర్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. పాత బీఆర్ఎస్ ప్రభుత్వ అడుగుజాడల్లోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని ఆయన దుయ్యబట్టారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా... తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రానికి భారమయ్యే సలహాదారుల పదవులు, రాజకీయ నియామకాలు అవసరమా..? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అడ్వర్టైస్మెంట్ల కోసం కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాకు మరింత భారంగా మారేలా సలహాదారుల నియామకాలు, కార్పొరేషన్ చైర్మన్లను నియమిస్తూ ఆర్థిక క్రమశిక్షణను గాలికి వదిలేస్తోందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని రాజకీయ నియామకాలు ఆపివేయాలని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి నడుస్తున్నాయని చేస్తున్న అసత్యపు, అవాస్తవ ప్రచారాలు మానకపోతే క్రిమినల్ చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రజాకోర్టులో బట్టలూడదీసి కొడుతామని హెచ్చరించారు. విజయ సంకల్ప యాత్రకు తెలంగాణ ప్రజల్లో అపూర్వ స్పందన వస్తుండడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తెలంగాణలో రెండు పార్టీల చిరునామా గల్లంతవుతుందనే భయం ప్రారంభమైందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయంతో మరోసారి నరేంద్ర మోదీ ప్రధాని పదవి అధిష్టించాలనే కోరిక ప్రజల కండ్లల్లో బలంగా కనిపిస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు.

# రాజశ్యామల అమ్మవారికి జగన్ పూజలు

- శారదా పీఠం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్
- మన్యుసూక్త హెూమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జగన్
- శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న సీఎం
- శారదా పీఠంలో సీఎం జగన్‌కు సాదర స్వాగతం





విశాఖపట్నం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారికి సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజ్యశ్యామల అమ్మవారి యాగం పూర్ణాహుతి కార్యక్రమంలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీ శారద స్వరూప రాజ్ శ్యామల అమ్మ వారి ఉత్సవ విగ్రహాలను సీఎం దర్శించుకుని అమ్మవారి దీక్ష పీఠం వద్ద పూజలో పాల్గొన్నారు. శారదా పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతితో కలిసి రాజశ్యామల అమ్మవారిని, వన దుర్గ అమ్మవారిని శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామిని సీఎం జగన్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. శారదాపీఠంలో ఉత్తరాధికారి స్వాత్మానందం సరస్వతి, పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతిలను సీఎం జగన్ మోహన్ రెడ్డి కలిశారు. శారదాపీఠం చేరుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మంత్రులు బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణ దాస్, వెస్ట్ ఇంచార్జ్ ఆడారి ఆనంద్ కుమార్ స్వాగతం పలికారు.


## వైసీపీకి రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి రాజీనామా



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్యనేత, రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు లేఖను పార్టీ అధ్యక్షుడు, సీఎం జగన్ మోహన్ రెడ్డికి పంపారు. దీన్ని తక్షణమే ఆమోదించాలని కోరారు. రాజ్యసభ సభ్యత్వానికీ రాజీనామా చేస్తున్నట్లు వేమిరెడ్డి పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాల వల్లే వైసీపీని వీడుతున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరవున నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు ఆయన గతంలో ప్రకటన చేశారు. అనంతర పరిణామాల్లో పేరుకు జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారే తప్ప ఆయనకు కనీస గౌరవం దక్కలేదని వేమిరెడ్డి అనుచరులు బహిరంగంగా చెబుతున్నారు. అందుకు తగ్గట్టుగానే అధిష్ఠానం అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల మార్పు విషయంలో ప్రాధాన్యం ఇవ్వలేదు. ఇటీవల నెల్లూరు నగర సమన్వయకర్తగా ఎం.డి.ఖలీల్‌ను నియమించిన విషయమై కనీస సమాచారం ఇవ్వకపోవడంతో వేమిరెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. అప్పటి నుంచి వైసీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన ఆ పార్టీని వీడేందుకు సిద్ధపడ్డారు. ఈక్రమంలోనే పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# మీరు సిద్ధం అంటే...మేం యుద్ధం అంటాం

- కులాలు కొట్టుకు చావాలనేదే జగన్ నైజం
- సొంత చెల్లికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకేం చేస్తారు
- డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్
- జనసేనానికి బ్రహ్మరథం పట్టిన భీమవరం
- జయ జయ ధ్వానాలతో స్వాగతం పలికిన జనసైనికులు, వీర మహిళలు
- టీడీపీ, బిజెపి నేతలతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన పవన్ కళ్యాణ్



భీమవరం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : కుటుంబాలను విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్. మనుషులను విడగొట్టే ఆయన విషసంస్కృతి కుటుంబాల్లోకి కూడా వెళ్లిపోయింది. వివిధ కులాలు కొట్టుకు చావాలనేదే జగన్ నైజం అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజాన్ని కలిపే వారినే జనం గుర్తు పెట్టుకుంటారు. ప్రాణత్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములును గుర్తు పెట్టుకుంటాం. వైకాపా ఎమ్మెల్సీ అతడి కారు డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశాడు. అనంతబాబు జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు బాస్ ఈజ్ బ్యాక్ అన్నారు. సమాజానికి మనం ఏది ఇస్తే అదే మనకు తిరిగివస్తుంది. చర్యకు ప్రతిచర్య తప్పకుండా ఉంటుంది. దళిత కులాల నుంచి దామోదరం సంజీవయ్య వంటి వారు రావాలి. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని అందరూ గౌరవిస్తారన్నారు.

**సొంత చెల్లికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకేం చేస్తారు :** రాజశేఖర్‌రెడ్డి చాలా కష్టపడి రూ.వేల కోట్లు సంపాదించి ఇద్దరు బిడ్డలకు సమానంగా ఇస్తే అందులో చెల్లికి వాటా ఇవ్వలేదు జగన్. చాలా బాధ కలిగించే అంశం ఇది. సాక్షి పేపర్, భారతి సిమెంట్‌లో వాటాలు ఇవ్వలేదు. సొంత చెల్లికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకేం చేస్తారు. నేను ఎవరినైనా నమ్మితే చిత్తశుద్ధితో పనిచేస్తా. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటా. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం ఉన్నప్పుడే నిజమైన అభివృఎద్ధి ఉంటుంది. అప్పులు తెచ్చి బటన్లు నొక్కడం ఎందుకు? అభివృఎద్ధి పనులు చేసేందుకు బటన్లు నొక్కాలి. ఏ ప్రభుత్వం వచ్చినా పథకాలు కొనసాగించాల్సిందేనని జగన్ అన్నారు. సంక్షేమ పథకాలు భవిష్యత్తులోనూ కొనసాగుతాయి. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డాం. మీరు సిద్ధం అంటే...మేం యుద్ధం అంటాం. నన్ను ఎక్కడైనా ఆపాలని చూస్తే మాటల్లో కాదు..చేతల్లో చూపిస్తా. తీవ్ర అప్పుల్లో కూరుకుపోయిన ఏపీని రక్షించాలి.మనకు ధైర్యం ఉంది. పోరాటం చేస్తాం. కానీ ఓట్లు వేయించుకోవడం తెలియలేదు. అందుకే ఈసారి ఓట్లు చీలకూడదని పిలుపునిచ్చా. రాష్ట్రానికి మంచి జరగాలనే పొత్తుల కోసం ప్రయత్నించా. టీడీపీ , భాజపా, జనసేన కలిస్తే మనల్ని ఏ శక్తి ఆపలేదని పవన్ అన్నారు.

**జనసేనానికి బ్రహ్మరథం పట్టిన భీమవరం :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి భీమవరం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి అడుగులో పూల వర్షం కురిపిస్తూ, హారతులు పడుతూ అపూర్వ స్వాగతం పలికారు. వేలాది బైకులతో పట్టణం మొత్తం భారీ ర్యాలీ నిర్వహించారు. హెలీ ప్యాడ్ నుంచి బలుసుమూడి, డిఎన్ఆర్ కళాశాల రోడ్డు, పట్టణంలో ప్రధాన రహదారి అయిన జువ్వలపాలెం రోడ్డు, మావుళ్లమ్మ గుడి, బ్యాంక్ కాలనీల మీదుగా పవన్ కళ్యాణ్ భీమవరం పట్టణంలో పర్యటించగా వేలాది మంది జనసైనికులు, వీర మహిళలు ఆయనను అనుసరించారు. దారి పొడుగునా జయహో జనసేన అంటూ నినదించారు. జనసేన, టీడీపీ నాయకులతో కీలక సమావేశం నిమిత్తం బుధవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళగిరి నుంచి హెలికాప్టర్ లో భీమవరం చేరుకున్నారు. ఉండి రోడ్డులో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, పిఏసీ సభ్యులు కనకరాజు సూరి, పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ బన్నీ వాసు, ప్రోటోకాల్ కమిటీ ఛైర్మన్ మల్లినీడి తిరుమలరావు, పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు ఘన స్వాగతం పలికారు. వీర మహిళలు పూలవర్షం కురిపించారు.

**టీడీపీ, బీజేపీ ముఖ్య నేతలతో మర్యాదపూర్వక భేటీ :** జన సైనికులు జేజేల మధ్య వేలాది ద్విచక్ర వాహనాలు ర్యాలీగా అనుసరించగా అక్కడి నుంచి మాజీ రాజ్యసభ సభ్యురాలు, టీడీపీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి గారి ఇంటికి మర్యాదపూర్వక భేటీ నిమిత్తం వెళ్లారు. అక్కడ జనసేనటీడీపీ నేతలతో సుమారు 40 నిమిషాల పాటు ముచ్చటించారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు పితాని సత్యనారాయణ, నిమ్మల రామానాయుడు, రామరాజు, ఆరిమిల్లి రాధాకృఎష్ణ, అంగర రామ్మోహన్, శివరామరాజు, బొమ్మిడి నారాయణరావు, జనసేన నేతలు చినబాబు, బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు. అక్కడి నుంచి డిఎన్ఆర్ కళాశాల రోడ్డు, జువ్వలపాలెం రోడ్డు, మావుళ్లమ్మ గుడి మీదుగా ర్యాలీగా బ్యాంక్ కాలనీలోని టీడీపీ మాజీ శాసనసభ్యుడు వులపర్తి రామాంజనేయులు ఇంటికి వెళ్లారు. అక్కడ భారీ జన సందోహం పవన్ కళ్యాణ్ కి స్వాగతం పలికింది. శ్రీ రామాంజనేయులు తో మర్యాద పూర్వక భేటీ అనంతరం డిఎన్ఆర్ లా కాలేజీ ఎదురుగా ఉన్న బీజేపీ సీనియర్ నేత పాక సత్యనారాయణ ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి నేరుగా పార్టీ సమావేశాల వేదిక నిర్మలాదేవి ఫంక్షన్ హాల్ కి చేరుకున్నారు.

**జనసైనికులతో కిక్కిరిసిన భీమవరం పురవీధులు :** పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు దారి పొడుగునా ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టేందుకు పోటీ పడ్డారు. చిన్నారులు పూలవర్షం కురిపించారు. పలు ప్రధాన కూడళ్లలో బాణ సంచా పేలుస్తూ పండుగ వాతావరణం సృఎష్టించారు. ర్యాలీ ఆద్యంతం జనసేనానికి మద్దతుగా జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున ప్లకార్డులు, జెండాలు ప్రదర్శిస్తూ ముందుకు సాగారు. రహదారికి ఇరు వైపులా ఉన్న ప్రతి ఒక్కరికీ కరచాలనం చేస్తూ, అభివాదం చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు.



## ఢిల్లీ రైతులు చలో మార్చ్



ఢిల్లీ: రైతులు మరోసారి దిల్లీ చలో మార్చ్‌కు సన్నద్ధమవుతోన్న తరుణంలో.. పంజాబ్‌– హరియాణా సరిహద్దు శంభు వద్ద ఉద్రిక్తత నెలకొంది. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. అదే సమయంలో కేంద్రం వారిని మరోసారి చర్చలకు ఆహ్వానించింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఎక్స్(ట్విటర్)లో పోస్టు పెట్టారు. రైతుల డిమాండ్లపై మరో దఫా చర్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. చర్చలకు రైతు సంఘం నాయకులను మరోసారి ఆహ్వానిస్తున్నాను. శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడం ముఖ్యం అని దానిలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు వర్గాల మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ ఎలాంటి ఫలితం లభించలేదు. ప్రస్తుతానికి రైతుల వైపు నుంచి ఎలాంటి స్పందనా రాలేదన్నారు. వారి డిమాండ్లను పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదిలా ఉంటే.. రైతుల నిరసనల వల్ల దేశ రాజధాని, దాని సరిహద్దు ప్రాంతాల్లో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా హరియాణా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. పొక్లెయిన్లు, జేసీబీ ఆపరేటర్లను హెచ్చరికలు జారీ చేశారు. మీ భారీ మెషినరీతో ఆందోళనకారులకు సహకరించవద్దు. వాటివల్ల సరిహద్దుల వద్ద మోహరించిన భద్రతా సిబ్బందికి హాని కలిగే అవకాశం ఉంటుంది. ఇది నాన్ బెయిలబుల్ నేరం అని హెచ్చరించారు. అన్నదాతల డిమాండ్లపై భాజపా నేతృఎత్వంలోని ప్రభుత్వం కాలయాపన చేస్తోందని డల్లేవాల్ ఆరోపించారు. దేశ రాజధానిలోకి ప్రవేశించకుండా సరిహద్దుల్లో రక్షణ వలయాలు ఏర్పాటు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వమే వాటి తొలగింపునకు ఆదేశాలిచ్చి.. తమను నగరంలోకి ప్రవేశించేందుకు అనుమతించాలన్నారు. నిరసన తెలియజేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. కనీస మద్దతు ధరపై చట్టం విషయంలో కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడాన్ని తప్పుబట్టారు. మరోవైపు భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో పంజాబ్, హరియాణా సరిహద్దుల్లో నిలిచిపోయిన తాము శాంతియుతంగానే దిల్లీ వైపు కవాతు చేస్తామని రైతు నేత జగ్జీత్ సింగ్ డల్లేవాల్ బుధవారం తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం తమ లక్ష్యం కాదని చెప్పారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం సహా పలు డిమాండ్ల సాధనకు ఆందోళన చేస్తున్న రైతులు .. కేంద్ర ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే.

రైతులకు మద్దతుగా కాంగ్రెస్: ఖర్గే

తమ పార్టీ రైతులకు అండగా ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. వారి డిమాండ్లకు పరిష్కారం లభించాలి. కొన్ని అవసరమైన పంటలకు కనీస మద్దతు ధర విషయంలో చట్టబద్ధత ఉండాలి అని ఖర్గే అన్నారు.

## మార్చి 3న కేంద్ర కేబినేట్ భేటీ



ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మార్చి రెండో వారంలో షెడ్యూల్ ప్రకటించే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృఎత్వంలో మార్చి 3న కేంద్ర మంత్రిమండలి సమావేశం కానుంది. దిల్లీ చాణక్యపురిలోని సుష్మస్వరాజ్ భవన్‌లో ఈ భేటీ ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల ప్రకటనకు కొన్ని రోజుల ముందే కేంద్ర మంత్రిమండలి భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం () కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో పర్యటించి.. ఎన్నికల సంసిద్ధతను పర్యవేక్షిస్తోంది. మరోవైపు, 2014 లోక్‌సభ ఎన్నికలను తొమ్మిది విడతల్లో నిర్వహించారు. మార్చి 5న ఎన్నికల ప్రక్రియ మొదలై మే 16న ఫలితాలు వెలువడ్డాయి. 2019లో మాత్రం ఏడు విడతల్లో నిర్వహించారు. మార్చి 10న ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా మే 23న ఫలితాలు వచ్చాయి. ఈక్రమంలోనే 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ మార్చి 9 తర్వాత ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం శాసనసభలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సిఉంది. వీటితోపాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది.

# వైసీపీ వ్యతిరేక పార్టీలతో కలిసి ముందుకెళ్తాం

- సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- ఈస్టిండియా కంపెనీలా మారిన బీజేపీ
- సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో భావసారుప్యత కలిగిన పార్టీలతో కలిసి 2024 ఎన్నికలకు వెళ్తామని సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ వ్యతిరేక పార్టీలతో కలిసి ముందుకు సాగుతామన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 23న వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శులతో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమావేశమవుతారని తెలిపారు. చర్చల తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. విభజన హామీలు, రాజధాని వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగసభలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఈనెల 26న అనంతపురంలో నిర్వహించే బహిరంగసభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : చండీఘర్ మేయర్ ఎన్నికకు సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సీడ్ల్యూసీ సభ్యులు, పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మలతో కలిసి విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అన్యాయాలు ప్రజలందరికీ తెలిసాయని ఆయన తెలిపారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న విధానాన్ని గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అందరికీ చెబుతూనే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ఇంకా ప్రజాస్వామ్యం బతికే ఉందని తెలిపారు. రాముడిని తమతో పాటు కాంగ్రెస్ పార్టీ వారు కూడా పూజిస్తారని, అందరం రాముడిని దేవుడిగా కొలుస్తామని పేర్కొన్నారు. రామునికి ఉన్న కార్యదక్షత మోదీ, అమిత్ షాలలో ఎవరికీ లేదన్నారు. తాజాగా జరిగిన బీజేపీ జాతీయ సమావేశాల్లోనూ అంతా రామనామ స్మరణ, మోదీ నామస్మరణగా జరిగిందని ఆయన ఆరోపించారు.

ఈస్టిండియా కంపెనీలా మారిన బీజేపీ : ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలోని పార్టీలను ఆక్రమించడంలో గతంలో భారత దేశాన్ని ఆక్రమించిన ఈస్ట్ ఇండియా కంపెనీలా మారిందని గిడుగు రుద్రరాజు విమర్శించారు. ఆర్టికల్ 370., లోక్ సభలో 370 సీట్లు అంటూ విలువలులేని రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ని., స్థానికంగా బీజేపీకి వ్యతిరేంగా ఉన్న ప్రాంతీయ పార్టీలను ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మొదలగు రాష్ట్రాల్లో బీజేపీ చేస్తున్న అక్రమాలు, అరాచకాలు ప్రజలందరూ గమనించాలని పేర్కొన్నారు. సీబీఐ, ఈడీలతో దాడులు చేయించి, కేసులు నమోదు చేయించి భయభ్రాంతులకు గురి చేయడం., ఆనక బీజేపీలో చేరిన తరువాత సదరు నేతలపై ఆ కేసులు ఎత్తేయడం పరిపాటిగా మారిందని వాపోయారు. మిలింద్ దేవర., జితిన్ ప్రసాద్, ఆర్పీఎన్ సింగ్ తో పాటు పలువురు నేతలే దీనికి ఉదాహరణ అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించాలన్నారు. ఆనకట్టలు దేశంలో ఆధునిక దేవాలయాలు అని చెప్పిన ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో పాటు ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్ మోహన్ సింగ్ వంటి ఎందరో కాంగ్రెస్ ప్రధానులు దేశాన్ని ఎంతో అభివృఎద్ధి చేశారని కొనియాడారు. బీజేపీ వ్యవహార శైలి రాజ్యాంగ వ్యవస్థలకు పూర్తి వ్యతిరేకంగా ఉందని గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి అధికార వైసీపీతో ఒక చేయి, టీడీపీతో మరో చేయి కలిపిన బీజేపీ, మరోపక్క పవన్ కళ్యాణ్ తోనూ తమ పొత్తు కొనసాగిస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎవరకి ఓటేసినా పరోక్షంగా బీజేపీకే ఓటేసినట్లే అన్నారు. అందుకే రాష్ట్రంతో పాటు కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కేంద్రంలో బీజేపీ వ్యతిరేక, రాష్ట్రంలో వైసీపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేసి ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఈ నెల 23న సీపీఎం అగ్రనేత శ్రీనివాసరావు, సీపీఐ అగ్రనేత రామకృఎష్ణ లతో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అవుతారని తెలిపారు. అనంతరం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు తేదీని ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

## ఈ విషయం అర్థమైంది కాబట్టే భువనేశ్వరి తెలివిగా మాట్లాడారు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి :కుప్పంలో చంద్రబాబును 35 ఏళ్లుగా గెలిపిస్తున్నారు... ఈసారి నన్ను గెలిపిస్తారా? అంటూ నారా భువనేశ్వరి కుప్పంలో సరదాగా చేసిన వ్యాఖ్యలపై మంత్రి రోజా స్పందించారు. చంద్రబాబు పనైపోయిందని నారా భువనేశ్వరి ప్రసంగం చూస్తే స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. మేం ఏదైతే ఇన్ని రోజుల నుంచి చెప్పుకుంటూ వచ్చామో, ఇవాళ భువనేశ్వరి కూడా అదే చెప్పారని తెలిపారు. చంద్రబాబుకు విశ్రాంతి తీసుకునే వయసొచ్చింది... కుప్పంలో పోటీ చేయాలని నాకు ఆసక్తిగా ఉంది అని నారా భువనేశ్వరి మనసులో మాట చెప్పడం చూసిన తర్వాత తన పనైపోయిందని చంద్రబాబుకు అర్థమై ఉంటుంది. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు కుప్పం ప్రజలకు మంచినీరు కూడా ఇవ్వలేకపోయారు.



## కొత్త సంస్కృతికి కాంగ్రెస్ తెరలేపింది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ కొత్త సంస్కృాఎతికి తెరలేపి భారతీయ జనతా పార్టీని బదనాం చేస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని అడ్డుకోవడానికి కాంగ్రెస్, టిఆర్ఎస్ రెండు కూడబలుక్కొని విమర్శలు చేసుకుంటున్నారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకునే ఖర్మ మాకు పట్టలేదనీ, సొంతంగా పోటీచేస్తాం ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తామన్నారు. అదిష్టానం ఆదేశిస్తే మల్కాజ్గిరి నుండి పోటీ చేస్తానని తెలిపారు.రాష్ట్రాల అభివృాఎద్ధిలోనే దేశ అభివృాఎద్ధి ఉంది అని చెప్పిన వ్యక్తి మోదీ అని అన్నారు.టాక్స్ దేవల్యూషన్ లో 42 శాతం రాష్ట్రాలకు ఇచ్చి రాష్ట్రాల వురోభివృాఎద్ధికి దోహదపడిన ప్రధాని నరేంద్ర మోడీ. పెన్షన్, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు ఏం ఇచ్చినా నేనే ఇచ్చిన అని కెసిఆర్ ప్రగల్భాలు పలికారు. ప్రతిపక్ష పార్టీల నేతలకు గౌరవం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. దానికి బిన్నమైన పరిపాలన ఉండాలని ప్రజాస్వామ్యంలో అధికారపక్షంతో పాటు ప్రతిపక్ష పార్టీకి కూడా విలువ ఉండాలని మార్పుని కోరి ప్రజలు కాంగ్రెస్ తెచ్చుకున్నారు. కానీ వీరి వాలకం కూడా ఏం మార్పులేదు. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థితోనే అభివృాఎద్ధి పనులు చేయిస్తమనే నీచమైన సంస్కృాఎతి కి ఈ ముఖ్యమంత్రి తెరలేపారు. కాంగ్రెస్ లో ఐదు సంవత్సరాల్లో అనేకమంది ప్రధానులు మారారు. అతుకుల ప్రభుత్వంలో అభివృాఎద్ధి జరగదు అని, సుస్థిర ప్రభుత్వం కావాలని ప్రజలు మోదీని ప్రధానిని చేశారు. కెసిఆర్ అహంకారం, సంకుచితంగా వ్యవహరిస్తున్నారు అని వీరికి అధికారం ఇస్తే వీరు ఇంకా సంకుచితంగా వ్యవహరిస్తున్నారు.ఇప్పుడు ఏదో కాంగ్రెస్ కి వేసినం వచ్చే ఎన్నికల్లో బీజేపీకే ఓటు వేస్తామని ప్రజలు చెప్తున్నారు. కాంగ్రెస్ హామీలపట్ల ఇప్పుడిప్పుడే భ్రమలు తొలగిపోతున్నాయి అని చెప్తున్నారు. బస్ లో ప్రయాణీకులు పెరిగినా బస్ ల సంఖ్య పెంచడం లేదు.

# మేడారం జనసంద్రం



- గద్దెపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ
- ఆదివాసీ సంప్రదాయంలో ఆరంభమైన పూజలు
- జంపన్న వాగులో భక్తుల పుణ్యస్నానాలు
- లక్షలాది మంది భక్తులతో కిటకిట

తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం మహా జాతరకు దేశ వ్యాప్తంగా భక్తులు పోటెత్తారు. లక్షలాది మంది అమ్మవార్ల గద్దెలను దర్శించుకుంటున్నారు. లక్షలాది మంది భక్తులతో మేడారం కిక్కిరిసింది.. జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి పరిస్థితులు తలపిస్తున్నాయి. బుధవారం మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జంపన్నవాగులో వుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. మహాజాతరలో తొలిఘట్టం ఆవిష్కృతం అయ్యింది. కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి సారలమ్మ చేరుకుంది. ఆదివాసి సంప్రదాయంలో వూజలు చేసి కన్నెపల్లి నుంచి అమ్మవారిని తరలించారు. ఈఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు మేడారంకు పోటెత్తారు. భక్తకోటి మూట, ముల్లే కట్టుకుని మేడారం వైవు అడుగులు వేస్తున్నారు.వన దేవతల్లో ఒకరైన సారలమ్మ బుధవారం మేడారం గద్దె మీద కొలువుదీరింది. పగిడిద్దరాజు, గోవిందరాజు కూడా గద్దె కొలువైనారు.సారలమ్మ మేడారానికి వేంచేయడంతోనే నాలుగురోజుల మహాజాతరకు తెరలేచింది. తెల్లవారుజాము నుంచే సారలమ్మ కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలయ్యాయి. పొద్దున్నే సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి.. అలికి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన వూజారి అయిన కాక సారయ్య వూజలు నిర్వహిస్తారు. సాయంత్రం ఆదివాసీ వూజారులు రహస్య వూజలు చేస్తారు. ఈ సమయంలోనే వూజారి సారయ్యను సారలమ్మ ఆవహించింది. తర్వాత సారలమ్మ (సారయ్య రూపంలో)ను ఆలయం నుంచి గద్దెల వైవు వూజారులు తీసుకెళ్లారు. సమ్మక్క గారాల బిడ్డ అయిన సారలమ్మ ధైర్యానికి, వీరత్వానికి, త్యాగానికి ప్రతీక. 12వ శతాబ్దంలో తమ గిరిజన ప్రాంతాన్ని కాపాడుకునేందుకు కాకతీయలతో సారలమ్మ యుద్ధం సాగించిన తీరును, వీరమరణం ద్వారా ఆమె త్యాగాన్ని భక్తులు స్మరించుకుంటూ దైవంగా కొలుస్తారు. తల్లిని మొక్కితే సంతానం ప్రాప్తిస్తుందని, రుగ్మతలు పోతాయని భక్తుల విశ్వాసం. ఫలితంగా మేడారానికి సాగుతున్న సమయంలో సారలమ్మకు కన్నెపల్లిలో భక్తులు ఎదురెళ్లి మంగళహారతులు ఇస్తారు. సంతానం కలగాలని, సమస్యలు తీరాలని తడి బట్టలతో భక్తులు వరం పడతారు. సారలమ్మ వీధిలోకి రాగానే వూజారులు పీటలు వేసి కాళ్లు కడిగి.. మంగళహారతులు ఇచ్చి తల్లిని సాగనంవుతారు. సారలమ్మ కన్నెపల్లి మీదుగా తన తమ్ముడు జంపన్నను పలకరిస్తూ జంపన్నవాగును దాటి సాయంత్రానికి గద్దెకు చేరుకుంది. అలాగే మహ బూబాబాద్ జిల్లా గంగారం మండలం వూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజును .. ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి పగిడిద్దరాజు



తమ్ముడు గోవిందరాజును పడిగె రూపాల్లో రాత్రి 8 గంటలవరకు గద్దెపైకి తీసుకొచ్చారు. 22న అంటే.. గురువారం చిలకల గుట్ట నుంచి సమ్మక్కను గద్దెకు చేర్చుతారు. ఆ రోజు మహాజాతర మరోస్థాయికి చేరుతుంది. 24న సాయం త్రం వనదేవతలు తమ తమ ప్రాంతాలకు తిరుగు ప్రయాణమవుతారు. కాగా, ఈసారి జాతర కు 1.3 కోట్ల మంది వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భక్తులకు ఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా రూ.105 కోట్ల నిధులు కేటాయించింది. తాత్కాలికంగా 5,600 మరుగుదొడ్లు నిర్మించారు. 200 దాకా ఉన్న శాశ్వత మరుగుదొడ్లకు మరమ్మతులు చేశారు. మేడారం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, నార్లాపూర్ తదితర చోట్ల 354 బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ను ఏర్పాటు చేశారు. జాతర ఏర్పాట్లను మంత్రులు సీతక్క, పొన్నం, కొండా సురేఖ, పొంగులేటి పర్యవేక్షిస్తున్నారు. జాతర మూడోరోజు, శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి వస్తున్నారు.

### మేడారం జాతరపై మోడీ, షా శుభాకాంక్షలు



మేడారం జాతర ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మేడారం జాతర గిరిజనుల అతిపెద్ద పండుగలలో ఒకటని పేర్కొన్నారు. భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక ఇదని మోదీ తెలిపారు. మనం సమ్మక్క-సారక్కలకు ప్రణమిల్లుదామన్నారు. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని.. పరాక్రమాన్ని గుర్తుచేసుకుందామని ప్రధాని ఎక్స్ వేదికగా వెల్లడించారు. పవిత్రమైన మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నాను. భక్తులందరికీ కోరిన కోర్కెలు నెరవేరేలా అమ్మవారు అనుగ్రహించాలి అమిత్ షా అని ట్వీట్ చేశారు.

కిషన్ రెడ్డి... నీకు దమ్ముంటే

## కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడు

### మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కిషన్ రెడ్డి.. నీకు దమ్ముంటే కాంగ్రెస్‌ను టచ్ చేసి చూడు అంటూ సవాల్ విసిరారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీని వ్యతిరేకించిన అందరినీ జైలుకు పంపారని.. మరి కేసీఆర్ కుటుంబంపై చర్యలేవి అని ప్రశ్నించారు. బీజేపీ - బీఆర్ఎస్ దోస్తీ ప్రజలకు తెలుసన్నారు. కిషన్ రెడ్డికి పదవి ఇప్పించింది కేసీఆరే అని అన్నారు. కిషన్ రెడ్డిని.. నామినేటెడ్ బై కేసీఆర్ అంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. మిగతా రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చినట్టు తెలంగాణలో కుదరదన్నారు. బీజేపీ - బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నది తమకు తెలుసన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఏదో చేయబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అనుమానం వ్యక్తం చేశారు.

## విద్యా, వైద్యం సౌకర్యాలను మెరుగుపరుస్తా




తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః అరాచకం, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ... ప్రలోభాలకు గురి చేసినా.. బెదిరించినా తన గెలువునకు కృాఎషి చేసిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు, అధికార పార్టీ నేతలు కలిసి ప్రజాస్వామ్యంగా పనిచేసే వారని తుమ్మల తెలిపారు. రహదారులు, విద్య, వైద్యం ప్రతి గ్రామానికి సౌకర్యం కల్పించే బాధ్యత తనదన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి పదవుల్లో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. నాయకుడు ప్రజల్లో నుంచి రావాలని తుమ్మల అన్నారు. మార్కెట్ కమిటీలు... ఆలయ కమిటీల నియామకంలో పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ సమస్యలపై గ్రామ.. మండల కమిటీలు భాధ్యతగా వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు ఒత్తిళ్లతో తప్పులు చేశారన్నారని... అలాంటివి వునరావృాఎతం అవొద్దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఆరు గ్యారంటీ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు వచ్చాయని తుమ్మల అన్నారు.

## ఎన్నికల నగారా మోగించిన బీజేపీ

- త్వరలో రంగంలోకి అమిత్ షా
- 24న నగరంలో విజయ్ సంకల్పయాత్రకు హాజరు
- అసెంబ్లీ ఎన్నికల గెలుపు జోష్‌తో ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటాలని భావన
- 17 ఎంపీ సీట్లలో సగానికిపైగా సగం సీట్లు దక్కించుకోవాలని వ్యూహరచన
- తొలిదశ ప్రచారం ముగిసిన వెంటనే మోడీ రాక

తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణ బీజేపీ పార్టీ దూకుడు పెంచింది. అసెంబ్లీ ఎన్నికల గెలువు జోష్ తో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. మొత్తం 17 ఎంపీ సీట్లలో సగానికిపైగా సగం సీట్లు దక్కించుకోవాలని వ్యూహరచన చేస్తోంది. అయితే 10 రోజుల పాటు సాగే విజయ సంకల్ప్ యాత్రతో తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఇప్పటికే లోక్ సభ ఎన్నికల కోసం మొదటి దశ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ యాత్రను నాలుగు వేర్వేరు ప్రాంతాలకు చెందిన పార్టీ సీనియర్ నేతలు ఒకేసారి జెండా ఊపి ప్రారంభించారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ బిజెపి పార్లమెంటు బోర్డు సభ్యుడు కె లక్ష్మణ్ తో కలిసి బాసర ఆలయం వద్ద కొమరం భీమ్ క్లస్టర్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 24న హైదరాబాద్ లో జరిగే విజయ్ సంకల్ప్ యాత్రలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొంటారని తెలిపారు. మార్చి 1న యాత్ర ముగుస్తుందని సుభాష్ తెలిపారు. తొలి దశ ప్రచారం ముగిసిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించి బహిరంగ సభలో ప్రసంగిస్తారని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. అయితే తేదీ, స్థలం ఇంకా ఖరారు కాలేదని పేర్కొన్నారు. కాగా పార్టీ విజయ సంకల్ప యాత్రకు ముందు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకోవడంలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) చేతులు కలిపాయని, 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) ప్రభుత్వంలో బీఆర్ఎస్ భాగస్వామిగా ఉందని గుర్తు చేశారు. 2జీ, బొగ్గు కుంభకోణాల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న కాంగ్రెస్ ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉంది. రెండు పార్టీలు ఒకే నాణేనికి రెండు వైవులని ఆయన



అన్నారు. మరోవైవు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ తాండూరులోని రాజ రాజేశ్వరి క్లస్టర్ నుంచి ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. గత పదేళ్లుగా మోదీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, దేశం ఐక్యంగా, శాంతియుతంగా, సుభిక్షంగా ఉండేలా చూశారన్నారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ బీజేపీ 8 స్థానాలు దక్కించుకుంది. అయితే ఈ క్రమంలో పార్టీ కీలక నేతలు ఈటల రాజేందర్, బండి సంజయ్, రఘునందన్ లాంటి నేతలు అన్యూహంగా ఓటమి పాలయ్యారు. వీరితోపాటు మరికొంతమంది నేతలు ఓటమిని చవి చూశారు. అయితే వీళ్లంతా లోక్ సభ బరిలో నిలిచేందుకు పావులు కదువుతుండటం గమనార్హం.

అదనపు చార్జీలు వసూలు చేయట్లే

## మేడారంకు బస్సులపై ఆర్టీసీ ఎండీ



తెలంగాణ బ్యూరో్రప్రతినిధి: తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమక్క - సారక్క జాతర ఈరోజు (బుధవారం) నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. మేడారం జాతరకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడువుతోంది. ఈ విషయంపై టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడారం జాతరకు ఆర్టీసీ 6000 ప్రత్యేక బస్సులు నడువుతోందన్నారు. మేడారం జాతరలో 51 బేస్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉందన్నారు. ఇందు కోసం ఈ జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులు నడువుతున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చేటువంటి అవకాశం ఉన్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా కాజీపేట నుంచి కూడా బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. మేడారం జాతరకు మహాలక్ష్మి స్కీమ్ అమల్లో ఉంటుందన్నారు. ఈనెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించామని... ఎలాంటి అదనవు చార్జీలు వసూలు చేయట్లేదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.

## మేడారం జాతరకు కేంద్రం నిధులు : 3.14 కోట్లు విడుదల చేసిన సర్కారు

మేడారం సూర్య బ్యూఎందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్): తెలంగాణ కుంభమేళ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. మేడారం జాతర నిర్వహణకు గానూ కేంద్రం రూ. 3 కోట్లు కేటాయించినట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి రూ.2.30 కోట్లు, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నుంచి రూ. 0.84 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.తెలంగాణలోనే గాక, చుట్టుపక్కల రాష్ట్రాలలో ఎంతో ప్రాధాన్యత కలిగిన, గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ సమ్మక సారక్క మేడారం జాతర నిర్వహణకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో.. కేంద్ర పర్యాటక, గిరిజన మంత్రిత్వశాఖలు కేటాయించిన రూ. 3.14 కోట్ల నిధుల విడుదలకు ఆయా మంత్రిత్వ శాఖలు ఆమోదం తెలిపాయి. ఇందులో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, పథకం పరిమితులకు మించి నిధుల విడుదలకు ఆమోదం తెలపడం విశేషం.గతంలో కూడా మేడారంలో మౌలిక సదుపాయాల కల్పనకు, జాతర నిర్వహణకు కేంద్ర పర్యాటక, గిరిజన మంత్రిత్వశాఖలు సంయుక్తంగా రూ. 18.50 కోట్లను ఖర్చు చేశాయి. అంతేకాకుండా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత వాటర్ ఫాల్స్ వంటి ప్రాంతాలలో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం గిరిజన సర్క్యూట్ పేరిట రూ. 80 కోట్లతో ఆయా ప్రాంతాలలో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా పలు అభివృాఎద్ధి పనులను కూడా పూర్తి చేసింది.అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి, రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వేశాఖ 30 ప్రత్యేక రైళ్లను కూడా నడువుతోంది. ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్స్కు మద్దతు అందించే పథకం కింద మేడారం జాతర నిర్వహణకు కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ అందించిన నిధులతో 4 రోజులపాటు 350 మంది నాట్యకారులతో జాతీయ గిరిజన నృాఎత్య వేడుకలు నిర్వహించడం, బహుమతులు అందించడం, గిరిజన యువతకు సాధికారత కార్యక్రమాలు, ఏకలవ్య, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు గిరిజన కళలు, సాహిత్యం మీద పోటీలు నిర్వహించడం, కోయ గ్రామం నమూనాను వునరుద్ధరించడం, మ్యూజియం వద్ద పార్కు ఏర్పాటు, మేడారం జాతరను



తెలియజేసేలా డాక్యుమెంటరీని రూపొందించడం, గిరిజన వంటకాలను ప్రదర్శించే స్టాళ్లను ఏర్పాటు చేయడం, పర్యాటకులను ప్రోత్సహించేలా ట్రైబల్ హోం స్టే లను ఏర్పాటు చేయడం, సోలార్ లైట్ల ఏర్పాటు, వెనుకబడిన గిరిజన జాతుల అభివృాఎద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం జన్ మన్ కార్యక్రమం, స్కాలర్ షిప్ లు, వివిధ పథకాల కింద గిరిజనులకు లభించే ఋణాలు, రక్తహీనత (సికిల్ సెల్ అనీమియా) తదితరాల మీద కరపత్రాలు, బ్యానర్లు, వీడియో ప్రదర్శనల రూపంలో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించడం, హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం వంటి అనేక పనులను చేపట్టడం జరుగుతుంది.సమ్మక్క సారక్క మేడారం జాతర వేడుకల నిర్వహణకు, భక్తుల రాకపోకలకు వీలుగా ప్రత్యేక రైళ్ల రూపంలో రవాణా సౌకర్యాలను ఏర్పాటుకు అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, మేడారం జాతరకు తెలంగాణ నుంచే గాక, ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు వచ్చి సమ్మక్క-సారక్కలను దర్శించుకుంటున్నారు.

## త్రిముఖ పోరుతో తప్పని ఉత్కంఠ

- తెలంగాణలో కాంగ్రెస్‌దే హవా
- బీజేపీ, బీఆర్ఎస్ హోరాహోరీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించింది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ ఎక్కువ సీట్లు సాధిస్తుందనే అనే విషయమై సర్వత్రా ఆసక్తి నెలకొంది.వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు రానున్నాయో సర్వే సంస్థలు అంచనా వేస్తున్నాయి. తాజాగా తెలంగాణలో సౌత్ ఫస్ట్ కోసం పీవుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ ట్రాకర్ పోల్ సర్వే చేసేంది. ఈ సర్వే ప్రకారం తెలంగాణలోని 17 ఎంపీ స్తానాల్లో కాంగ్రెస్ అత్యధికంగా గెలిచే అవకాశం ఉందని అంచనా వేసింది.బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని పేర్కొంది. బీజేపీ గతంలో లాగానే సీట్లు సాధించే అవకాశం ఉందని తెలిపింది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 8 నుంచి 10 స్థానాలు, బీఆర్ఎస్ పార్టీ 3 నుంచి 5 స్థానాలు, బీజేపీ 2 నుంచి 4 స్థానాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతరులు ఒక స్థానంలో విజయం సాధించవచ్చని పేర్కొంది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో బీజేపీ బలంగా ఉన్నట్లు సర్వే సంస్థ పేర్కొంది.అదే సమయంలో ఇదే జిల్లాల్లో కూడా బీఆర్ఎస్ కు పట్టు ఉంది. అయితే లోక్ సభ ఎన్నికల విషయానికి వచ్చేసరికి బీజేపీ కి పరిస్థితులు అనుకూలించే అవకాశం ఉంది. ఫిబ్రవరి 11 నుంచి 17వ తేదీ వరకు సౌత్ ఫస్ట్ వెబ్ సైట్ కోసం పీవుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ ఈ ట్రాకర్ పోల్ సర్వే నిర్వహించినట్లు పేర్కొంది. ప్రధాన మంత్రి ఎవరయితే బాగుంటుందని అడిగినప్పుడు 34 శాతం మంది నరేంద్ర మోడీకే జై కొట్టినట్లు సర్వే వివరించింది.23 శాతం మద్దతుతో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రెండో స్థానంలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వైవు మొగ్గిన ముస్లింలు,లోక్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైవు మొగ్గు చూపే అవకాశం ఉన్నట్లు సర్వే సంస్థ అంచనా వేసింది. దాదావు 52 శాతం ముస్లిం సామాజికవర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తుండగా, బీఆర్ఎస్కి 38 శాతం ముస్లింలు మాత్రమే మద్దతిస్తున్నారు. మహిళల్లో 42 శాతం, వురుషుల్లో 37 శాతం మంది కాంగ్రెస్కి మద్దతిస్తున్నారని పేర్కొంది.

## 28 బీసీ కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలి

- కేంద్ర బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి రెండు లక్షల కోట్లకు పెంచాలి
- పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు చేసేలా సిఫార్స్ చేయాలి
- జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఆంధ్ర ప్రదేశ్ బీసీ కమిషన్ మెంబర్ డా. ఎన్. మారేష్ చర్చలు



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః ఆంధ్ర ప్రదేశ్ లో 28 బీసీ కులాలను ఓబిసీ జాబితాలోకి చేర్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ్యులు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023లో ప్రభుత్వం తరువున జాబితా పంపించిన నేటి వరకు కార్యరూపం దాల్చక పోవడం బాధాకరం కాబట్టి వెంటనే పరిశీలించి ఓబీసీ జాబితాలో చేర్చాలని, కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాం ను ఢిల్లీలో లో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఆర్.కృష్ణయ్య, ఆంధ్ర ప్రదేశ్ బీసీ కమిషన్ మెంబర్ ఎన్. మరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు 2150 కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ 47 కోట్ల 65లక్షల 768 కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు కేవలం 2150 వేల కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుంది ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ బిసి అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు పెట్టారు. వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు స్కాలర్ షిప్ లు, ఫీజు మంజూరు, హాస్టల్స్, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదు. ప్రత్యేక హాస్టళ్ళు విద్యా సంస్థలు లేకపోతే బి.సి లు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. ఐ.ఐ.టి - ఐ.ఐ.యం - నీట్ లాంటి ముఖ్యమైన కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఈ కోర్సుల ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నవి. ఒక లక్షా 30 వేల నుండి ఒక లక్షా 70 వేల వరకు ఫీజులు ఉన్నవి. పైగా బీసీలకు క్రిమిలేయర్ ఆర్థిక పరిమితి విధించారు అత్యంత వెనకబడిన కులాల వారు సీట్లు పొందినప్పటికీ ఫీజు కట్టే సోమత లేక చదువు మానుకుంటున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

**కేంద్రానికి సిఫార్సు చేస్తామని హామీ :** బీసీల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ హంసరాజ్ గంగారాం హామీ ఇచ్చారు .

చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్య సమితి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/ 62/10 ద్వారా తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుప బడింది. ఐక్య రాజ్య సమితి, 2007 నవంబర్ 26నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలందరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ వలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమాన త్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యల ను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధ వ్యాలు ఏర్పాటుచేయడం, సామర స్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్ప డంబీ విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశం లో మొదటిసారిగా సామాజిక న్యాయంకు సంబంధించి సూత్రాలను రూపొందించింది. అన్ని సభ్య దేశాలు ఖచ్చితంగా వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక ఆవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటు పడే

## వివక్షత నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజిక న్యాయ పాలన గురించి కలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగి ఉండడం వారి జన్మ హక్కు. అయితే అలాంటి హక్కును అధిక శాతం పొందలేక పోతున్నారు.ప్రపంచ జనాభాలో 80 శాతం మందికి సామాజిక భద్రత వర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తి యుక్తులను వినియోగించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహద పడేందుకు అనేక రూపాల్లో వున్న వివక్షత అవరోధంగా మారుతు న్నది. పర్యవసానంగా అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యో గులుగా ఉంటున్నారు. శ్రామిక జనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీ చాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్ళలేక పోతున్నారు.అత్య ధిక సంఖ్యాకులైన యువజన, స్త్రీ, పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగి పోతున్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకులోనై తమ బంగారు జీవితాలను బలి పెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు – సమానత్వం అనే భావనలపై ఆధారపడింది. సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమానత్వం మరియు ఐకమత్యం సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపన జరగాలి. అన్ని రకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచి వేయాలి. యువజన స్త్రీ పురుషుల ఉపాధి లేమితో పాటు నానాటికీ పెరిగిపోతున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు గై కొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారిద్ర్యం, ఉచ్చులనుండి విముక్తి కలిగించాలి. ప్రతి పౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. పని ప్రదేశాల్లో మౌలిక హక్కులను పరిరక్షించాలి..సామాజిక న్యాయం సాకారం కావాలంటే... పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తి ఉపాధి మరియు మంచి పనిని అందించడానికి, స్త్రీ పురుషులకు సమాన హక్కులను సాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం మరియు సామాజిక న్యాయాన్ని అందించ డానికి పాలక వర్గాలు కృషి సల్పాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## సుప్రీం తీర్పు ప్రజాస్వామ్యానికి గెలుపు

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అక్రమాన్ని నిలువరించి,నిజమైన విజేత కు పట్టం కడుతూ సుప్రీం వెలువరించిన తీర్పు అభినందనీయం. ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఆలంబన. జనవరి 30 న జరిగిన ఆ ఎన్నికలో రిటర్నింగ్ అధికారి బహిరంగంగా,నిర్లజ్జగా నిబంధనల్ని త్రోసిపుచ్చి,ఆమ్ ఆద్మీ పార్టీ,కాంగ్రెస్ లకు చెందిన ఎనిమిది ఓట్లని ఉద్దేశ్యపూర్వకంగా చెల్లనివి గా ప్రకటించి అసలు విజేత ను వెనక్కి నెట్టాడు. పరాజిత బీజేపీ అభ్యర్థిని మేయర్ గా ప్రకటించాడు. పట్టపగలు, వీడియోల సాక్షిగా బయటపడ్డ ఆ అన్యాయపు ఎన్నిక ను బీజేపీ ఏ శషభిషలు లేకుండా తన ఖాతాలో వేసుకుంది.ఇప్పుడు సుప్రీం కోర్టు 142 ఆర్టికల్ ద్వారా తనకున్న అధికారాన్ని వినియోగించి ఆ ఎన్నిక చెల్లనేరదని చెప్పడమే కాకుండా రిటర్నింగ్ అధికారి రద్దు చేసిన ఓట్లను లెక్కలోకి తీసుకుని అసలు విజేతను మేయర్ గా ప్రకటించింది.తప్పు చేసిన అధికారి పై కన్నెర్ర చేసింది.
వివాదాస్పదం గా మారిన ఒకఎన్నికల ప్రక్రియలో సుప్రీం స్పష్టమైన వైఖరి తీసుకోవడం ఇదే మొదటిసారి.ఆహ్వానించదగ్గ పరిణామం.ఇది స్థానిక ఎన్నిక కు పరిమితమైన చిన్న విషయం కాదు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి భంగం కలిగే పరిస్థితి వస్తే న్యాయపాలిక చూస్తూ ఊరుకోబోదన్న భరోసా ఇచ్చిన తీర్పు.ఇది జాతీయ పార్టీ బీజేపీ తలదించుకోవాల్సిన తీర్పు.దేశాన్నేలుతూ ఎన్నికల రాజకీయాల్లో పై చేయిగా ఉన్న ఆ జాతీయ పార్టీ ఒక చిన్న స్థానిక ఎన్నికలో తప్పుడు మార్గంలో గెలవాలని చూడడం,గెలుపు కోసం ప్రజాభిప్రాయాన్ని తారుమారు చేయడం,తప్పు నిరూపితం అయిన తర్వాత కూడా వేరే మార్గాల్లో దొడ్డిదారిలో వచ్చిన పదవిని కాపాడుకోజూడడం దాని విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.ఆ ఎన్నికని సుప్రీం ఒకవేళ రద్దు చేసి,రీపోలింగ్ జరిపేటట్లు తీర్పు ఇచ్చి ఉంటే మరలా తమ అభ్యర్థి గెలిచే వీలుగా,ముగ్గురు ఆమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లు పార్టీ మారడం ఇందుకు సాక్ష్యం.అలాంటి జిత్తులకు తావివ్వకుండా సుప్రీం అసలైన విజేతను నిర్ద్వందంగా ప్రకటించింది.ఈ స్ఫూర్తిదాయక తీర్పు ప్రజల్లో చైతన్యం పెంచాలి.ఎన్నికల దీపాన్ని గాలిలో పెట్టి సుప్రీం దే భారం అంటే కుదరదు.అన్ని వేళలా న్యాయపాలిక ఆదుకోవడం అసాధ్యం. పౌరులు చైతన్యంతో మెలగడం,ఎక్కడికక్కడ ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య రీతులు అమలయ్యేలా చూడడం చెయ్యాలి.ఎన్నికల ప్రక్రియను అవహేళన చేసే ప్రయత్నాలను తిప్పికొట్టాలి.ప్రజాస్వామ్యానికి ప్రజలు ప్రభువులు మాత్రమే కాదు రక్షకులు కూడా.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

# కాలపరీక్షకు కాళేశ్వరం ప్రాజెక్టు నిలిచేనా?

■ తరాలు గడిచినా తరగని నాటి నాణ్యత ■ నేడు ప్రమాణాలు పట్టని ప్రాజెక్టులు ■ కమిషన్ల కోసం కక్కుర్తి వ్యవస్థకే అపకీర్తి ■ పర్యావరణ సమస్య, భూకంపాల భయం, నిర్వాసితుల గోడు పట్టదా? ■ నిబద్ధత, చిత్తశుద్ధి అనివార్యం ■ సమస్యల పుట్ట మేడిగడ్డ ■ కాళేశ్వరం ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్థకమేనా? ■ కదలిక లేని పాలకులు

రమణాచారి
9989863039



మానవాళి నాగరికతా, అభివృద్ధి అంతా నదీ తీరాల వెంటనే సాగింది.నదులపైన అడ్డుకట్ట నిర్మించి, నీటిని నిల్వ చేయడం, పిల్ల కాల్వలతో నీటిని మళ్లించి ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయడం గా మార్పు చెందింది. ఆయా సందర్భాల్లో నష్టాలు జరగకుండా ఉండేందుకు,ఎన్నో విధాలుగా రక్షణ చర్యలు చేపట్టేవారు.అందువల్లనే అలనాటి నిర్మాణాలు తరాల తరబడి నిలిచిపోయాయి.
ఒక చిన్న నిర్మాణం మొదలు పెట్టినా కూడా ,మట్టి నాణ్యత పరీక్ష , పునాది ఎంత లోతు ఉండాలి? పిల్లర్ ఎంత లోతు తవ్వాలి? ఎన్ని ఇంచుల మందపు స్లాబ్ ఉండాలి ? ఎంత స్టీల్ వాడాలి? అని వాటి భద్రత కోసం ఎంతగానో తపన పడతాం. ఉండే ఇల్లు అయినా, కట్టే ప్రాజెక్టు అయినా నమ్మకంతో బాధ్యత గల మేస్త్రీ/ కాంట్రాక్టర్ కు అప్పగిస్తాం. సుమారు రెండు వందల ఏళ్ళ కింద సర్ ఆర్థర్ కాటన్ అనే పరదేశీ ఇంజనీర్, గోదావరి తీరాన “బీడు భూములకు” నీళ్ళు అందిస్తే పంటల బాగా పండటమే కాకుండా , ప్రజలనుంచి ఎక్కువ మొత్తంలో పన్నులు వసూలు చేయ వచ్చని బ్రిటిష్ పాలకులను మెప్పించి మరీ చరిత్ర లో నిలబడి పోయే విధంగా ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాడు. అదీ బాధ్యతగా చేసిన పని, అని గుర్తుచేసుకోవడం ఎంతైనా అవసరం కదా !
ధవళేశ్వరం వద్ద ప్రాజెక్టు కట్టే సమయంలో.... గోదావరి పుట్టిన ప్రదేశం నుండి మొదలు పెట్టి, సముద్రంలో కలిసే వరకు అడుగు , అడుగునా నీటి ఉధృతిని అంచనా వేసి మరీ పరిగణలోకి తీసుకున్నారు . గోదావరినది సముద్రంలో కలిసే చోట, వంపులు తిరిగే చోట , నీటి వేగం చాలా ఎక్కువ గా ఉంటుందని గ్రహించి , ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశాన్ని నిర్ధారించాడు.

**ఇంజనీరింగ్ పరిజ్ఞానం అంటే.......**

దవళేశ్వరం ప్రాజెక్టును మొదట పోలవరం దగ్గర ఆనకట్ట కడదామని అనుకున్నాడట. గోదావరి నీటి వడి అక్కడ ఎక్కువ ఉందని గ్రహించి, ఆ ప్రాంతంలో ఆనకట్ట నిర్మాణ ఆలోచన విరమించుకుని , ధవళేశ్వరాన్ని ఎంచుకున్నాడు. ప్రస్తుత విషయానికి వస్తే లక్షలాది మంది ఆదివాసీలను నిర్వాహసితులను చేసి కోటాను కోట్లు పెట్టి పోలవరం ప్రాజెక్టు కడుతున్నారు. కానీ అది అంతగా భద్రమైనది కాదని ప్రపంచ జలవనరుల నిపుణులు ఏనాడో తేల్చి చెప్పారు కూడా. భవిష్యత్తులో ఏదో ఒకరోజు దాని వలన జరగబోయే నష్టాన్ని ఊహించు కోడానికే భయమేస్తోంది.
నీటి గుంటలలో,వాగులలో చేపలు పట్టేవాడు కూడా నీటికి ఎక్కడ అడ్డుకట్ట ఎక్కడ వేయాలి? నీళ్లు ఎలా బయటకు గుప్పాలి? అని దీర్ఘాలోచన చేస్తాడు.లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, హడావుడిగా గోదారమ్మ కు నడకలు నేర్పాలి అనుకుంటే ఎలా?. ఇటీవల వచ్చిన వరదలు, గతం లో ఎన్నడూ లేనంత గా వచ్చాయి . కానీ బ్రిటిష్ కాలం నాడు కట్టిన ప్రాజెక్టు నీట మునిగినా కూడా, తట్టుకుని నిలబడగలిగింది అదీ నిర్మాణ కౌశలం అంటే.
ప్రపంచంలోనే అత్యంత పురాతన నాగరికతలలో మొహంజోదారో నాగరికత ఒకటి. మొహంజోదారో నాగరికత అంటే మట్టిమనుషుల స్వేద జలంతో ఏర్పరచిన పురాతన జ్ఞాపకం. నదీ నాగరికత అంటేనే ,మానవాళి మనుగడకు,వికాసానికి మూలం. ప్రజల నాగరికతకు ఏ నది జీవం పోసిందో , అదే నది తూడ్చిపెట్టిన “పురాతన జ్ఞాపకం” మొహంజో దారో నాగరికత అని మరువకూడదుమీకు తెలుసో, లేదో మరి.... మొహంజోదారో నాగరికత తూడ్చి పెట్టుకు పోవడానికి ప్రధాన కారణం, అవగాహనా రాహిత్యంగా నదికి ఆనకట్ట కట్టడమే అని! చరిత్రలో నిరూపణ జరిగింది .అదీ నీళ్లకు ఉన్న శక్తి. మరి “మేడి గడ్డ” దగ్గర , ఎలాంటి వానలు వరదలు లేని సమయంలోనే , ఆనకట్ట రెండు అడుగులు కుంగి పోయింది అంటే ?ప్రమాద తీవ్రత ను అర్థం చేసుకోవచ్చు. ఇంజనీర్లు ఆనకట్ట కింద ఫిల్లింగ్ చేస్తే నిలబెడతుంది అంటారేమో కాళేశ్వరం ప్రాజెక్టు అంటే.... 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్ , 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోయడం, 240 టిఎంసీల ఉపయోగం... అర్థం అయ్యేది ఏమిటి? అంటే పైన పేర్కొన్న అన్ని నిర్మాణాలకు మూలమైనది, ప్రధాన కట్టడం మేడిగడ్డ. దాని ద్వారానే మిగతా అన్ని దారులకు నీళ్ళు వెళ్ళాలి. అంటే మొత్తం ప్రాజెక్ట్ కు వెన్నెముక లాంటిది మేడిగడ్డ. అంత పెద్ద పిల్లర్ లు కూడా,నిట్ట నిలువుగా చీలిపోయాయి అంటే ముందు జరగబోయే ప్రమాదాన్ని మనం ఎలా అర్థం చేసుకోవాలి.వెన్ను పూస విరిగితే, మిగతావి ఉండేది ఏలా? ప్రాజెక్టు నిలబడేది ఎలా???
భారీ ప్రాజెక్టుల నిర్మాణం సరైనది కాదని పర్యావరణ వేత్తలు, ఉద్యమకారులు దశాబ్దాలుగా హెచ్చరిస్తున్నారు, ఆందోళనలు చేస్తున్నారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరగకుండా చూడాలని గగ్గోలు పెడుతున్నారు. ఈ నిర్మాణాల వలన పర్యావరణ సమస్య, భూకంపాల భయం, నిర్వాసితుల సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుందని బుద్ధిజీవులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజా ప్రయోజనాలను, పర్యావరణ వేత్తల సూచనలను పెడచెవిన పెడుతూ, కమీషన్ల కోసం కక్కుర్తి పడి,ఆర్భాటంగా నిర్మాణాలు చేస్తున్నారు . అంత్యత ప్రతిష్టాత్మకమైనదిగా ప్రచారం చేసిన, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, భవిష్యత్తు పై నీలి నీడలు కమ్ముకున్నాయి.ప్రధాన రాజకీయ ఎజెండా గా ముందుకు వచ్చిన తరుణమిది. ఇలాంటి ప్రత్యేక సందర్భంలో భారీ ప్రాజెక్టుల వల్ల కలిగే నష్టాన్ని ఎవరి నుండి, ఎలా పూడ్చాలి? అన్న చర్చ జోరుగా సాగుతోంది.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన పాలకుల నుండా?, కాంట్రాక్టు సంస్థల నుండా?, ప్రాజెక్టు డిజైన్ చేసిన ఇంజనీర్ల నుండా? సిన్సియర్ గా, సీరియస్ గా ఆలోచించాలి.

# రష్యాలో ప్రజాస్వామ్యానికి చీకటిరోజులు

■ చైనాలో,రష్యాలో అనూహ్య పరిస్థితులు ఉత్పన్నం ■ గోప్యత అంతా ఆ దేశాల నైజంగా కనిపిస్తోంది ■ ఇనుప తెరలను చీల్చుకొని వెలుగు చూడని నిజాలు ■ సంచలనం సృష్టిస్తున్న అలెక్సీ నవాల్నీ మరణ వార్త ■ తలపై,చాతిపై బలమైన గాయాలు ఉన్నట్టు ధృవీకృతం ■ అకస్మిక అనుమానాస్పద మరణాలపై “క్రేమ్లిన్” మౌనం

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.



రష్యా,చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలలో ఏమి జరుగుతుందో బయట ప్రపంచానికి అక్కడ సమాచారం తెలియదు. ఆ ఇనుప తెరలను చీల్చుకొని నిజాలు వెలుగు చూడవు. వారు తమంతట తాము ప్రెస్ మీట్ పెట్టి వారికి సంబంధించిన సమాచారం అందిస్తే తప్ప అక్కడి చిదంబర రహస్యం ఎవరికీ తెలిసే అవకాశం లేదు.స్టాలిన్,మావో కాలం నుండి ఇప్పటి వరకు , చైనాలో,రష్యాలో ఏలాంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయో ఇప్పటి వరకు నరమానవుడికి స్పష్టంగా తెలియదు. గోప్యత ఆ దేశాల నైజం.
అయితే ఈ సమాచారం ప్రపంచానికి ఏలా తెలుస్తుంది అంటే... ఇప్పటికీ పాశ్చాత్య దేశాల నుండి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా అమెరికా వార్తా సంసంస్థలు తముకు ఉన్న శాటిలైట్ శాస్త్ర సాంకేతిక వ్యవస్థల సహాయంతో సమాచారం సేకరించి ఈ వార్తలను ప్రపంచానికి తనదైన రీతిలో వండి వడ్డిస్తాయి. ఈ వార్తలలో నిజాయితీ ఎంతో ఎవరూ నిర్ణయించ లేరు.
ఇప్పుడు రష్యాలో అలెక్సీ నవాల్నీ మరణ వార్త సంచలనం సృష్టిస్తున్నది. ఇటీవల కాలంలో రష్యాలో రాజకీయ ప్రత్యర్థులు అనుమానాస్పద పరిస్థితిలో మరణిస్తున్నారు. నిజానికి ఇదేమీ కొత్తే వార్త కాదు. గతంలో అనేకమంది రష్యా ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారు అంతు తెలియని మరణాల పాలయ్యారు. ఇప్పుడు తాజాగా అలెక్సీ నవాల్నీ అకస్మిక మరణం ఆ కోవలోకే చేరింది.
అలెక్సీ నవాల్ని(47) యధాప్రకారం ఉదయం వాకింగ్‌కు వెళ్ళినప్పుడు అక్కడ ఒక్కసారిగా కుప్పకూలి పోయాడుఅని ఆయన తిరిగి లేవలేదని రష్యా జైలు అధికారులు అంటున్నారు. గత మూడేళ్లుగా ఆయన రష్యాలో ‘ఐకే– త్రీ’ లేదా’పోలార్ పల్ప్’ అనే జైలులో రాజకీయ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నారు. అంతే కాంకుండా గత మూడు వందల రోజులుగా ఆయన సాలిటరీ సెల్ లో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు.అతనిని బయట వ్యక్తులు ఎవరూ కలుసుకోలేరు. దుర్భర ఒంటరితనం ఆవరించి ఉంటుంది. తన బాధలు, భావాలు పంచుకోవటానికి పరిసరాలలో ఎవరూ ఉండరు.ఒంటరితనం భయంకరమైన నిశబ్దం అక్కడ తాడవం ఆడుతూ ఉంటుంది. అలాంటి పరిసరాలలో ఎవరో ఒక్కరో ఇద్దరో మానసిక స్థైర్యం కలవారు తప్ప ఇతరులకు ఆనరకం అనుభవించటం సాధ్యం కాదు. తనలో తాను మాట్లాడుకుంటూ పిచ్చివాడు కావల్సిందే.
అయితే మరణానికి ఒకరోజు ముందు అలెక్సీ నవాల్నీ ఆయన ఒక కోర్టు వీడియోలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉత్సాహంగా కనిపించాడని విషయం బయటకు పొక్కింది.ఈ నేపథ్యంలో అలెక్సీ నవాల్నీ హఠాన్మరణం వార్త సంచలనం సృష్టించింది. దానితో పాటు అనేక అనుమానాలకు ఆస్కారంకలిగింది. ఆయన తలపై,చాతిపై బలమైన గాయాలు ఉన్నట్టు ధృవీకృతం కాని అనాధికార వార్త ఒకటి బయటకొచ్చింది.అది ఎంతవరకు నిజమో తెలియదు.
అకస్మికంగా ఆరోగ్యం దిగజారిందా? లేక హఠాత్తుగా గుండెపోటు వచ్చిందా? లేక మరి ఏదైనా ఇతర సంఘటనలు కారణమా? ఆయన ప్రాణాలు ఏలా పోయాయో ఇప్పటికిప్పుడే నిజానిజాలు వెలువడక పోవచ్చు.
“తనను చంపాలని రష్యా ప్రభుత్వం చూస్తున్నట్టు” అలెక్సీ నవ్వాల్నీ మొదటనుంచి చెబుతూనే ఉన్నవార్త ప్రచారంలో ఉంది. రష్యాలో జరుగుతున్న ప్రజా అణచివేతను ప్రతిఘటించినందుకు నవాల్నీ తన ప్రాణాలతో మూల్యం చెల్లించారని పాశ్చాత్య దేశాలు కోడై కూస్తున్నాయి.గత దశాబ్ద కాలంగా నవ్వాల్నీ రష్యా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎండ గడుతూనే ఉన్నాడు.
నవాల్నీ అకస్మిక అనుమానాస్పద మరణాలపై “క్రేమ్లిన్” మౌనం వహించింది. దాని మౌనాన్ని చూస్తుంటే ఇందులో తనకు ఏలాంటి సంబంధాలు లేదని ప్రకటించి,చేతులు దులిపేసుకునే తంతు కనపడుతుంది.
అలెక్సీ నవాల్నీ రష్యా రాజకీయాల్లోకి కొత్తగా రంగ ప్రవేశం చేసినప్పుడు ఆయనకు ఎంతో అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అందరూ భావిచారు. ఆయన ఏదో ఒక రోజున రష్యాలో ప్రజాస్వామిక పునరుద్ధరణ చేస్తాడని ఆశించారు. అలెక్సీ నవ్వాల్నీ దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా తరహాలో రష్యాలో మహా నాయకుడు అవుతాడని అంతా అనుకున్నారు.
అయితే, 2008 నుండి ఆయన రష్యాలో రాజకీయ విషయాలకన్నా,పుతిన్ అవినీతి అంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. పుతిన్ ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి కోట్లు కొల్లగొట్టే అధికారుల అవినీతిని ఆయన బహిర్గతం చేశాడు. “పార్టీ ఆఫ్ గ్రూప్స్ అండ్ థీవ్స్” అంటే “మోసగాళ్ల తో కూడిన దొంగల పార్టీ” అని ఆయన పుతిన్ ప్రభుత్వాన్ని సూటిగా,ఘాటుగా దుయ్యబట్టేవారు. అది ఇప్పుడూ “హంతకుల పార్టీ”గా కూడా పరిణామం చెందింది. అని అక్కడి జనం చెప్పుకుటున్నారు.
ఇప్పుడు రష్యాలో అధ్యక్ష ఎన్నికలు మరో నెల రోజుల్లో జరగనున్నాయి.ఈ తరుణంలో నవాల్నీ చనిపోవడం ఈ ఎన్నికల్లో పుతిన్ గెలిచి మరో ఆరు ఏళ్ళ పాటు రష్యాపై తన పట్టును నిలుపుకోవాలని పుతిన్ భావిస్తున్నారు. అధికారం ఒక వ్యక్తి చేతుల్లో కేంద్రీకృతమై ఉండడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, దానిని భగ్నం చేయాలనీ నవాల్నీ తరచూ అంటూ ఉండేవాడు. రష్యాలో పుతిన్ నియంతృత్వాన్ని అడ్డుకోవాలీ అంటే పార్లమెంటరీ రిపబ్లిక్ ఏర్పాటే ఒక్కటే శరణ్యమని ఆయన చెప్పేవారు. ప్రజల మాటే అంతిమం కావాలని వాదించిన నవాల్నీ అనుమానాస్పద స్థితిలో ఇలా మరణించటం ప్రజాస్వామ్యానికి అంత మంచింది కాదు.రష్యాకు ఆయన గొప్ప విషాదాన్ని మిగిల్చిపోయాడు. ఆయనమ అకస్మిక మరణం రష్యా ప్రజా స్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి తీవ్ర విఘాతమేనని చెప్పాలి.

# ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన సుప్రీం

- జె.జె.సి.పి. బాబూరావు
94933 19690.

అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్నికలు నిర్వహించ బడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్నికలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెలువెత్తుతూనే ఉన్నాయి. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో ప్రభావితం చేస్తూ ప్రజాస్వామిక హననానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూనే ఉన్నాయి. ఎన్నికల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్త తరహాలో చండిఘడ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి అనిల్ మాసీ బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు. ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక ‘ఆ ఎన్నికల ఫలితాలు బూటకం’ అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ( బి.జె.పి ) నుంచి మనోజ్ సోంకర్, ప్రతిపక్షాల కూటమి ( ఆప్ – కాంగ్రెస్ ) అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసుకుంటే ఆప్ – కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ – కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి అనిల్ మాసీ తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ ఆయన బి.జె.పి. పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారితీసిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు.మొత్తం 36 మంది సభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్‌కి ఎన్నికలు జరుగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ అనిల్ మాసీ ఆప్ – కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవు అని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రం సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. ఆంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయి అని నిర్ధారించి 16 ఓట్లతో బి.జె.పి అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి అనిల్ మాసీ ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసింది అని చెప్పవచ్చు.
ఓట్ల లెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయాసంగా గెలిచి ఉండేవారు అనేది జగమెరిగిన నగ్నసత్యం. కాని ఫలితం తారుమారు కావడంతో ఈ చండీగఢ్ మేయర్ ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయడం గమనార్హం. చండీగఢ్ మేయర్ ఎన్నికల తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ దాఖలు చేసిన పిటిషన్‌పై సి.జె.ఐ. జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా మరియు జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణను చేపట్టింది. బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారి అనిల్ మాసిహ్ చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం వీడియోలో చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారి వ్యవహరించిన తీరును సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఎన్నికల చివరి దశను కోర్టుగదిలో పరిశీలించి ఓట్ల లెక్కింపును సుప్రీంకోర్టు ధర్మాసనం స్వయంగా వీక్షించడం సుప్రీంకోర్టు చరిత్రలోనే తొలిసారి కావడం గమనార్హం. మొత్తం ఎన్నికల ప్రక్రియను చెల్లనిదిగా ప్రకటించడం లేదని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అవకతవకలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని రిటర్నింగ్ అధికారి అనిల్ మాసిహ్ ‘ఎక్స్’ గుర్తులు వేసి చెల్లవని ప్రకటించిన 8 ఓట్లు ఆప్ అభ్యర్థికే దక్కుతాయి అని ధర్మాసనం వెల్లడించడాన్ని స్పష్టంగా గమనించవచ్చు.
ఫలితంగా మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పు పడుతూ జనవరి 30 నాడు నిర్వహించిన మేయర్ ఎన్నికల ఫలితాలను రద్దు సుప్రీంకోర్టు ధర్మాసనం రద్దు చేసి చేసింది. అంతిమంగా చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అభ్యర్థి కుల్దీప్ కుమార్‌ను ‘చట్టపరంగా విజేత’ అని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటిస్తూ మంగళవారం తీర్పుని వెలువరించడం విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. అంతిమంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసింది అని చెప్పవచ్చు.
ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ తన పదవిని అడ్డం పెట్టుకొని ఎన్నికల ఫలితాలను మార్చేందుకు ప్రయత్నించిన తీరును సుప్రీంకోర్టు తీవ్రంగా దుయ్యబట్టి అంతిమంగా ఇది ‘ప్రజాస్వామ్య హత్య’ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన బీజేపీ నేత అనిల్ మాసిహ్ ఈ ఎన్నికల్లో తీవ్రమైన అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆయనపై విచారణకు ఆదేశించడాన్ని ప్రజాస్వామిక పౌరసమాజం స్వాగతించడాన్ని సునిశితంగా గమనించవచ్చు. రిటర్నింగ్ ఆఫీసర్ అనిల్ మాసిహ్ వ్యవహరించిన తీరు అంతిమంగా ‘ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ’గా మిగిలిపోతుంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఎన్నికల ప్రక్రియను హైజాక్ చేశాడన్న కారణంగా ఎన్నికల అధికారిపై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేయడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి అని చెప్పవచ్చు.
భారతీయ జనతా పార్టీ ( బి.జె.పి ) అడ్డదారుల్లో అధికారాన్ని చేజిక్కించుకునే అక్రమ ప్రక్రియకు సుప్రీం కోర్టు తన తీర్పుతో నియంత్రించడంతో వివిధ రాజకీయ పక్షాలతో పాటు ప్రజలు మరియు ప్రజాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కిందిస్థాయిల్లో ప్రజాస్వామ్యాన్ని ఎలా విధ్వంసం చేస్తున్నారో అనే దానికి ఈ చంఢీఘడ్ మేయర్ ఎన్నిక ఉదంతం మచ్చుతునకగా మిగులుతుంది అని చెప్పవచ్చు. అంతిమంగా చండీగఢ్ మేయర్ ఎన్నికల వ్యవహార తీరుపై సుప్రీంకోర్టు తీర్పు అనునిత్యం సత్యం, న్యాయం, ధర్మం అని ప్రవచనాలు వల్లించే భారతీయ జనతా పార్టీకి చెంపపెట్టుగా పేర్కొనవచ్చు. ఏది ఏమైననూ ఎన్నికల కమీషన్ ఇలాంటి ప్రజాస్వామ్య హత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలుపరుస్తూ సజావుగా ఎన్నికల ప్రక్రియని నిర్వహించే దిశగా ముందుకు


# బిజినెస్

## ఆరు రోజుల వరుస లాభాలకు బ్రేక్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ ( ) సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. బుధవారం నాటి ట్రేడింగ్‌లో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఐటీ, ఫైనాన్షియల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో ఆరు రోజుల వరుస లాభాల అనంతరం తొలిసారి సూచీలు నష్టాలు చవిచూశాయి. నిఫ్టీ 22,100 దిగువకు చేరింది. ఉదయం 73,267.48 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,057.40) లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం 2 గంట వరకు లాభాల్లో కొనసాగాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 72,450.56 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 434.31 పాయింట్ల నష్టంతో 72,623.09 వద్ద ముగిసింది. నిఫ్టీ 141.90 పాయింట్ల నష్టంతో 22,055.05 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ లాభాల్లో ముగిశాయి. ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎల్అండ్ టీ షేర్లు నష్టపోయాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.97గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 82.15 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2039.10 వద్ద ట్రేడవుతోంది.



## స్మార్ట్‌ఫోన్‌కు దుల్కర్ సల్మాన్ డిజిటల్ ప్రచారం




అధిక-పనితీరు గల స్మార్ట్ఫోన్ బ్రాండ్ ఐక్యూఓఓ, దుల్కర్ సల్మాన్తో కలిసి తన తాజా డిజిటల్ ప్రచారాన్ని ప్రారంభించింది. అతను తమ రాబోయే ఐక్యూఓఓ నియో 9 ప్రో కోసం ఐక్యూఓఓతో మరోసారి భాగస్వామ్యం చేసుకున్నాడు. స్వాబాంగ్ ఐక్యూఓఓ రూపొందించిన వీడియోలో దుల్కర్ ఏదో పెద్దగా రాబోతున్నట్లు సూచనలను అందించాడు. ప్రచారం యొక్క తాజా భాగం ప్రముఖ టెక్ సృష్టికర్తలు మరియు దుల్కర్ సల్మాన్ల మధ్య సరదాగా పరిహాసానికి కేంద్రంగా ఉంది, ఒకరి సాంకేతిక నైపుణ్యాన్ని మరొకరు సరదాగా అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి 18న విడుదల చేయబడిన, ప్రచార వీడియో రాబోయే ఐక్యూఓఓ నియో 9 ప్రోను అద్భుతమైన ప్రీమియం లెదర్ డిజైన్ మరియు శక్తివంతమైన డ్యూయల్-టోన్ డిస్ప్లేతో హైలైట్ చేస్తుంది,

## 100 మంది వైద్య విద్యార్థులకు మాక్స్ హెల్త్‌కేర్ ఫౌండేషన్
## మాక్స్ మెడికల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్



న్యూఢిల్లీ: ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తరచుగా ఆటంకం కలిగించే ఆర్థిక పరిమితుల అడ్డంకులను తొలగించే ప్రయత్నంలో, మాక్స్ హెల్త్కేర్ ఫౌండేషన్ 'మాక్స్ మెడికల్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్'ను ప్రవేశపెట్టింది. మాక్స్ మెడికల్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్ మాక్స్ హెల్త్కేర్ ఫౌండేషన్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్లో భాగం, ఇది తదుపరి తరం వైద్య నిపుణుల ఆకాంక్షలను ప్రోత్సహించడం, మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ఎగ్జామినేషన్)లో అర్హత సాధించి బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ మరియు బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ ) ప్రోగ్రామ్లో ప్రవేశం పొందిన ఆర్థికంగా బలహీన వర్గాల నుండి ప్రతి సంవత్సరం 100 మంది విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ పూర్తిగా నిధులు సమకూరుస్తుంది. ఈ స్కాలర్షిప్ కోసం రిజిస్ట్రేషన్లు 20 ఫిబ్రవరి, 2024 నుండి తెరవబడతాయి. మాక్స్ హెల్త్కేర్ ఫౌండేషన్ చైర్పర్సన్ శ్రీమతి తరుణ సోయి మాట్లాడుతూ, ఆర్థిక పరిమితులు తరచుగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులను వారి విద్యను పూర్తి చేయడానికి ముందు మినహాయించగలవు. అటువంటి విద్యార్థులను శక్తివంతం చేయడానికి, మాక్స్ మెడికల్ స్కాలర్షిప్ ప్రోగ్రామ్ను ప్రకటించినందుకు మేము గర్విస్తున్నాము, ఇది అటువంటి ప్రతిభావంతులైన 100 మంది విద్యార్థుల వైద్య విద్యకు పూర్తిగా నిధులు సమకూరుస్తుంది అని అన్నారు.

## మిలియన్ వీక్షకులతో భామా కలాపం 2 సంచలనం




దిగ్గజ నటి, జాతీయ అవార్డు గ్రహీత ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన 'భామాకలాపం 2' ఇప్పుడు ఆహాలో ప్రసారం అవుతోంది. ఈ చిత్రంలో సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషించారు. మీడియా, పబ్లిక్కి వేసిన ప్రీమియర్లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.

ప్రియమణి నటనకు ప్రత్యేక విమర్శకుల ప్రశంసలతో పాటు మంచి రివ్యూలు కూడా వచ్చాయి. మొదటి పార్ట్ బ్లాక్ బస్టర్ అవ్వడంతో ఈ రెండో పార్ట్ మీద భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇప్పుడు భామా కలాపం 2 ప్రపంచవ్యాప్తంగా ఆదరణను దక్కించుకుంటోంది. ఫ్యామిలీ ఆడియెన్స్, మరీ ముఖ్యంగా గృహిణులు ఎక్కువగా వీక్షిస్తున్నారు. ఇప్పుడు ఈ బ్లాక్ బస్టర్ సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్కు ఫేవరెట్గా మారింది. ఆహాలో భామాకలాపం 2 రికార్డులను బద్దలు కొట్టేస్తోంది. కేవలం ఐదు రోజుల్లోనే 100 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సొంతం చేసుకుంది. 5 రోజుల్లోనే మిలియన్ మంది వీక్షించారు. ఇక ముమ్మందు కూడా భామా కలాపం హాట్ ఫేవరేట్గా మారి టాప్లో ట్రెండ్ కానుంది. భామాకలాపం 2కి వచ్చిన స్పందన, ప్రేక్షకుల ప్రేమను చూసిన తర్వాత.. భామాకలాపం 3 త్వరలో రాబోతోందని మేకర్స్ ప్రకటించారు. భామాకలాపం తదుపరి భాగం కోసం ప్రేక్షకులు ఇప్పటికే ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. దార్శనికుడైన దర్శకుడు అభిమన్యు తడిమేటి క్రైమ్, కామెడీ ఇలా అన్నింటినీ కలిపి తీయడంతో అన్ని వర్గాల ఆడియెన్స్ను ఆకట్టుకుంటోంది.

## సప్తపర్ణిలో ఇకెబనా ప్రారంభం



హైదరాబాద్ : పర్యావరణంపై అవగాహన కలిగిన ఇకెబానా ప్రదర్శన ఇకోబానా పేరుతో సప్త పర్ణిలో ప్రారంభమైంది. జంట నగరాలకు చెందిన సుమారు 30 మంది చిన్నారుల కళాత్మక ప్రతిభకు ఇది వేదిక గా మారింది. ఇకెబానాకు చెందిన ఒహరా స్కూల్ సబ్ గ్రాండ్మాస్టర్ ఒహ్రియు రేఖా రెడ్డి మార్గనిర్దేశం చేసిన ఈ ఎగ్జిబిషన్ బుధవారం ప్రారంభమైంది. ప్రారంభానికి ముందుగా వారం రోజుల పాటు దీనిపై చిన్నారులు ప్రాక్టీ స్ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ ప్రదర్శన కార్యక్రమానికి చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ టాగా మస యుకీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా టాగా మసయుకి మాట్లాడుతూ, ఏటేటా ఈ ఇకెబనా కార్యకలాపాలను చూడటం నాలో అపా రమైన ఆనందం మరియు ఆశను నింపుతుంది, ఎందుకంటే అవి సాంస్కృతిక మార్పిడి, పర్యావరణ స్పృహ శాశ్వత స్ఫూర్తిని కలిగి ఉంటాయి అని అన్నారు.

దాదాపు మూడు దశాబ్దాలుగా ఇకెబనాలో చురుకైన అభ్యాసకురాలు, శిక్షకురాలు అయిన రేఖ, ఆమె తల్లి శ్యామల, ఆమె గురువు గ్రాండ్మాస్టర్ హోర్యు మీనా అనంతనారాయణ నుండి స్ఫూర్తిని పొందారు. ఆమె తన అభిరుచిని జీవితకాల అభిరుచిగా మార్చడంలో మీనా ఎంతగానో సహాయపడ్డారు. ఇకెబనా మరియు భారతీయ వంటకాల మిశ్రమం అయిన మిశ్రానా, ఇకెబానా, ఎమ్ ఎఫ్ హుస్సేన్ పెయింటింగ్ల కలయిక పె టల్స్ పాలెట్, భారతీయ చీరల గొప్ప అందాలతో జతగా ఉండే బ్లూమ్స్ లూమ్స్తో సహా ప్రత్యేకమైన ప్రచురణలను ప్రచురించడం ద్వారా రేఖ ఇకెబనా కమ్యూనిటీకి కూడా ఎంతగానో సహకరించారన్నారు.

## కేనన్ 21వ గ్లోబల్ ఇంటర్‌ఛేంజ్

Canon
Delighting You Always

కేనన్ ఇండియా. సంస్థ లెన్స్ డిజిటల్ కెమెరాలు 2003 నుండి 2023 వరకు వరుసగా 21 సంవత్సరాలు ప్రపంచ మార్కెట్లో నం. 1 వాటాను కలిగి ఉన్నాయని ప్రకటించింది. ఈఓఎస్ సిరీస్ మార్చుకోగలిగిన లెన్స్ డిజిటల్ కెమెరాలు స్పీడ్, కంఫర్ట్ మరియు హై ఇమేజ్ క్వాలిటీ అనే ప్రాథమిక భావనపై ఆధారపడిన ఇమేజింగ్ సిస్టమ్లు, దీని కోసం కంపెనీ సిఎంఓఎస్ ఇమేజ్ సెన్సార్లు, డిజిక్ ఇమేజ్ ప్రాసెసర్లు మరియు మార్చుకోగలిగిన వాటితో సహా యాజమాన్య కీలక భాగాలను అభివృద్ధి చేసింది. కటకములు. విస్తృత-శ్రేణి ఉత్పత్తి శ్రేణిని కలపడం-నిపుణులచే అత్యంత విశ్వసనీయమైన అధిక-పనితీరు గల ఫ్లాగ్షిప్ మోడల్ల నుండి ప్రారంభ-స్థాయి మోడల్ల వరకు వినియోగదారులను సులభమైన ఆపరేషన్తో పూర్తి స్థాయి షూటింగ్ను ఆస్వాదించడానికి అనుమతిస్తుంది, అలాగే 115 కంటే ఎక్కువ ఆర్ఎఫ్ మరియు రిచ్ ఎంపిక సృజనాత్మక వ్యక్తీకరణ యొక్క సంపదను సాధ్యం చేసే ఈఎఫ్ సిరీస్ లెన్సులు-కానన్ కస్టమర్ల విభిన్న అవసరాలకు మద్దతునిస్తూనే ఉంది.

కానన్ దాని యాజమాన్య ఇమేజింగ్ సాంకేతికతలను మెరుగుపరచడం కొనసాగిస్తుంది, అలాగే ప్రజల దైనందిన జీవితాలకు సంతృప్తిని మరియు ఉత్తేజాన్ని అందిస్తుంది, అలాగే దాని వినియోగదారుల యొక్క విభిన్న అవసరాలను తీర్చే ఉత్పత్తులు, సేవలు మరియు పరిష్కారాలను అందించడం ద్వారా ఫోటో మరియు వీడియో సంస్కృతిని వ్యాప్తి చేస్తుంది.

## ఏఐసీటీఈతో సర్వీస్‌నౌ భాగస్వామ్యం



ప్రముఖ డిజిటల్ వర్క్ఫ్లో కంపెనీ సర్వీస్నౌ, తమ సర్వీస్నౌ ప్లాట్ఫారమ్ పై మొదటి సంవత్సరంలో 10,000 మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)తో ఈరోజు అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది. ఈ ఎంఓయూ మూడు సంవత్సరాలలో 25,000 మంది విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేసుకున్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో మొదటి అడుగు.

సర్వీస్నౌ మరియు పియర్సన్ల తాజా పరిశోధన ప్రకారం, కృత్రిమ మేధస్సు మరియు ఆటోమేషన్ రంగం లో భారతదేశంలో 16.2 మిలియన్ల (సుమారు 1.6 కోట్లు) కార్మికులు పునః నైపుణ్యం మరియు అదనపు నైపుణ్యం పెంచుకోవాలి, అదే సమయంలో సాంకేతిక రంగంలో 4.7 మిలియన్ల కొత్త ఉద్యోగాలను కూడా సృష్టించాలి. అందువల్ల, డిజిటల్ యుగంలో వృత్తిపరమైన వృద్ధిని సాధించడానికి మరియు అభివృద్ధి చెందడానికి పరిశ్రమల్లో డిజిటల్ అప్స్కిల్లింగ్ మరియు రీస్కిల్లింగ్ కీలకం.

ఏఐసీటీఈ నాయకత్వాన్ని న్యూ ఢిల్లీ లో కలుసుకున్న అనంతరం సర్వీస్నౌలో చీఫ్ స్ట్రాటజీ మరియు కార్పొరేట్ వ్యవహారాల అధికారి నిక్ ట్జిట్జోన్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ ఎకానమీలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలతో ఇంజినీరింగ్ విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఏఐసీటీఈ తో భాగస్వామ్యం చేసుకోవడం పట్ల సర్వీస్నౌ వద్ద మేము సంతోషంగా ఉన్నాము. సర్వీస్నౌ వద్ద మేము డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ కు టాలెంట్ ట్రాన్స్ఫర్మేషన్ కీలకమని నమ్ముతున్నాము మరియు రైజ్అప్ విత్ సర్వీస్నౌ ప్రోగ్రామ్ ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న యువ ఇంజనీర్లకు సాధికారత కల్పించడానికి రూపొందించబడింది. ఈ ఎంఓయూ భారతదేశం అంతటా ఏఐసీటీఈ అనుబంధ సంస్థలను భారతదేశంలో తదుపరి సాంకేతిక ఆవిష్కరణలను నడిపించే అర్హత కలిగిన ప్రతిభావంతుల సమూహాన్ని రూపొందించడానికి వీలు కల్పిస్తుంది... అని అన్నారు.

## కొత్త ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు ప్రారంభించిన రక్షణ మంత్రి



లక్నో నగరంలో వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు లక్నో మున్సిపల్ కార్పొరేషన్తో కలిసి లక్నో స్వచ్ఛతా అభియాన్ ద్వారా కొత్త ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రారంభించారు.

లక్నో స్వచ్ఛతా అభియాన్ , రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, ఇటీవల లక్నో మునిసిపల్ కార్పొరేషన్తో ఒక ముఖ్యమైన ఒప్పందాన్ని ఖరారు చేసింది, ఇది లక్నో నగరంలో వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను మార్చడానికి అంకితమైన ప్రయత్నాన్ని కలిగి ఉంది. ఈ విప్లవాత్మక నిబద్ధత లక్నోలో స్థిరమైన మరియు వినూత్న వ్యర్థ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో కీలకమైన దశను సూచిస్తుంది. సుస్థిరత మరియు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చే అత్యాధునిక వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిష్కారాలను అమలు చేయడంలో లక్నో స్వచ్ఛత అభియాన్ యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తూ, వ్యర్థ నిర్వహణ సేవల యొక్క సమగ్ర శ్రేణిని ఈ ఒప్పందం కలిగి ఉంది. స్మార్ట్ ఎలక్ట్రానిక్ వెహికల్స్ ఫ్లీట్ను ఉపయోగించి ఇంటింటికీ వేరుచేయబడిన వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించడం, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ఏర్పాటు మరియు నిర్వహణ, ట్రాన్స్ఫర్ స్టేషన్లు మరియు తడి మరియు పొడి చెత్త రవాణా రెండింటినీ నిశితంగా నిర్వహించడం వంటివి కీలకమైన నిబంధనలలో ఉన్నాయి. నియమించబడిన ప్రాసెసింగ్ సైట్లు. అన్ని కార్యకలాపాలు నిజ సమయంలో అత్యాధునిక కమాండ్ మరియు నియంత్రణ కేంద్రాన్ని ఉపయోగించి 24/7 పర్యవేక్షణకు లోనవుతాయి. ఈ కార్యకలాపాలు తదుపరి ఆరు నెలల్లో క్రమంగా మరియు క్రమపద్ధతిలో అమలు చేయబడతాయి.

## అప్పర్ కేస్ పాఠశాల బ్యాక్ ప్యాక్



హైదరాబాద్ : వీఐపీ ఇండస్ట్రీస్ మాజీ ఎండీ సుదీప్ ఘోష్కు చెందిన ప్రముఖ డీ2సీ స్టార్టప్ ఏసెఫౌర్ యాక్సెసరీస్ కు చెందిన అప్పర్ కేస్ దేశంలోనే తొలి సుస్థిర స్కూల్ బీ బ్యాక్ ప్యాక్ కేటగిరీలోకి ప్రవేశించింది. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాల మరియు కళాశాల అవసరాల కోసం రూపొందించిన 27 ఎస్కెయులతో, ఈ కొత్త శ్రేణి 360-డిగ్రీల ట్రావెల్ గేర్ బ్రాండ్ గా అప్పర్ కేస్ ఉనికిని పూర్తి చేస్తుంది నేటి వినియోగదారుల కోసం రూపొందించబడిన ఈ కొత్త జోడింపు ఫ్యాషన్, కార్యాచరణ మరియు సుస్థిరతను మిళితం చేస్తుంది. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేసిన ఈ స్కూల్ బ్యాగులు కంపెనీ సొంత ప్లాట్ఫామ్ , అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మింత్రాతో పాటు దేశవ్యాప్తంగా రిటైల్ అవుట్లెట్లలో రూ.1800 నుంచి ప్రారంభమవుతాయి. భారతదేశం యొక్క అతిపెద్ద మరియు గ్లోబల్ సస్టెయినబుల్ ట్రావెల్ యాక్సెసరీస్ బ్రాండ్ ను నిర్మించడానికి అప్పర్ కేస్ కట్టుబడి ఉంది. ఈ ఎకో ఫ్రెండ్లీ బ్యాక్ ప్యాకల పరిచయం సుస్థిరత యొక్క ప్రధాన విలువకు కట్టుబడి ఉంటూనే పెరుగుతున్న మార్కెట్ యొక్క డిమాండ్లను తీర్చడంలో అప్పర్ కేస్ యొక్క నిబద్ధతకు స్పష్టమైన సంకేతం.

ఈ పొడిగింపు లగేజీ పరిధిని దాటి చేరుకోవడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, అప్పర్ కేస్ ను బహుముఖ మరియు పర్యావరణ అనుకూల ట్రావెల్ గేర్ బ్రాండ్ గా ఉంచింది. కొత్త కేటగిరీ విస్తరణ గురించి అప్పర్ కేస్ మరియు అసెఫౌర్ యాక్సెసరీస్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ ఘోష్ మాట్లాడుతూ, మా కొత్త సుస్థిర పాఠశాల బ్యాక్ ప్యాక్ సేకరణ నిత్యావసరాలను తీసుకువెళ్ళే విధానంలో నవీకరణకు అప్పర్ కేస్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ విస్తరణ అప్పర్ కేస్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, ఎందుకంటే మేము రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ బాటిళ్ల నుండి రూపొందించిన కొత్త వర్గంలోకి ప్రవేశిస్తామన్నారు.

## కుష్టు వ్యాధికి వ్యతిరేకంగా
# టాటా మోటార్స్



జంషెడ్పూర్ లో, నవ్ జాగ్రత్ మానవ్ సమాజ్ అనే సంస్థ లెక్కలేనన్ని వ్యక్తుల జీవితాల్లో నిశ్శబ్దంగా మార్పును కలిగిస్తోంది. నవ్ జాగ్రత్ మానవ్ సమాజ్ కుష్టు వ్యాధి నివారణ మరియు నియంత్రణకు అంకితమైన లాభాపేక్ష లేని సంస్థ. టాటా మోటార్స్ నుండి మద్దతుతో, ఈ బలహీనపరిచే వ్యాధిని నిర్మూలించడానికి మరియు దీని బారిన పడిన వారిని శక్తివంతం చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. జంషెడ్పూర్ మరియు పరిసర ప్రాంతాలలో కుష్టు వ్యాధిని తగ్గించడంలో ఇది ముఖ్యమైన మైలురాళ్లను సాధించింది. టాటా మోటార్స్ ఉద్యోగులు మరియు ఇతర ఆలోచనలు గల పరోపకారితో సహా 500 మందికి పైగా స్థానిక వాలంటీర్లతో సహా, నవ్ జాగ్రత్ మానవ్ సమాజ్ ఆరోగ్యం, విద్య, ఉపాధి మరియు జీవనోపాధి కార్యక్రమాల వంటి వివిధ అంశాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది.

నవ్ జాగ్రత్ మానవ్ సమాజ్ వార్షిక డోర్-టు-డోర్ సర్వేను నిర్వహిస్తుంది, ఇది 75,000 మంది వ్యక్తులను ముందస్తుగా కుష్టు వ్యాధిని గుర్తించడం కోసం చేరుకుంది. కేవలం మూడు సంవత్సరాలలో, జంషెడ్పూర్లో ప్రతి 1000 మందికి 1.5 నుండి 0.5 మందికి కేసులు తగ్గాయి. అంత్యోదయ్ భవన్, నవ్ జాగ్రత్ మానవ్ సమాజ్ 4000+ కుష్టు రోగులకు ఉచిత వైద్య సంరక్షణ, బోర్డింగ్ మరియు వసతిని అందిస్తుంది. పిల్లల చదువులు, జీవనోపాధికి కూడా తోడ్పాటునందిస్తున్నాయి. టాటా మోటార్స్ యొక్క కీలకమైన మద్దతు కుష్టు వ్యాధి నివారణలో నవ్ జాగ్రత్ మానవ్ సమాజ ప్రభావవంతమైన పనిని ప్రోత్సహిస్తుంది, దీని ఫలితంగా కుష్టు వ్యాధి సంభవం గణనీయంగా తగ్గుతుంది మరియు తద్వారా జంషెడ్పూర్ మరియు వెలుపల జీవితాలను మార్చింది.

టాటా మోటార్స్ సిఎస్ఆర్ హెడ్ వినోద్ కులకర్ణి నొక్కిచెప్పారు, నవ్ జాగ్రత్ మానవ్ సమాజ్ కుష్టు వ్యాధిని నిర్మూలించడంలో మరియు ఈ వ్యాధి బారిన పడిన వ్యక్తులను శక్తివంతం చేయడంలో వారి అచంచలమైన నిబద్ధతలో కరుణ మరియు స్థితిస్థాపకత యొక్క నిజమైన సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది. కుష్ఠువ్యాధి రహిత సమాజాన్ని రూపొందించడంలో వారి అమూల్యమైన కృషిని గుర్తిస్తూ, వారి అమూల్యమైన కృషిని గుర్తిస్తూ, సహకార ప్రయత్నాలు మరియు అచంచలమైన అంకితభావం ద్వారా, ప్రతి వ్యక్తి, వారి ఆరోగ్య సవాళ్లతో సంబంధం లేకుండా, గౌరవప్రదంగా మరియు చేరికతో కూడిన జీవితాన్ని గడపగల భవిష్యత్తును పెంపొందించుకోవాలని మేము విశ్వసిస్తున్నామన్నారు.

## రూ. 6,999 ప్రారంభ ధరలలో
## రెడ్‌మి ఏ3 విడుదల



గ్లోబల్ టెక్నాలజీ బ్రాండ్ షవోమి, ఏ సిరీస్లో తన తాజా స్మార్ట్ఫోన్ రెడ్మి ఏ3 విడుదలైంది. రూ. 6,999 ప్రారంభ ధరలో అందుబాటులోకి వచ్చింది. రెడ్మి ఏ3 శక్తివంతమైన పనితీరుతో అద్భుతమైన డిజైన్ సౌందర్యాన్ని మిళితం చేస్తూ, వినియోగదారులకు ప్రీమియం స్మార్ట్ఫోన్ అనుభవాన్ని అందిస్తోంది. రెడ్మి ఏ3 ఒక పెద్ద 17.04 సెం.మీ (6.71) ఎల్సీడీ డాట్ డ్రాప్ డిస్ప్లే మరియు 1650 720 రిజల్యూషన్ని కలిగి ఉంది. స్మార్ట్ఫోన్లో ప్రత్యేకమైన 90హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్తో పాటు కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 రక్షణను కలిగి ఉంది. వినియోగదారులు సాటిలేని మేటి పరికర స్పష్టతతో శక్తివంతమైన విజువల్స్ను వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో డీసీ డిమ్మింగ్ టెక్నాలజీని ఉండగా, ఎటువంటి వెలుగు పరిస్థితులలో అయినా సౌకర్యవంతమైన వీక్షణ అనుభవాన్ని పొందవచ్చు. 6జీబీ వరకు వర్చువల్ ర్యామ్తో సహా 12జీబీ వరకు రామ్ మరియు 128జీబీ వరకు విస్తారమైన స్టోరేజ్ సామర్థ్యంతో, వినియోగదారులు వేగంగా యాప్స్ వినియోగించుకుంటూ, వేగంగా డేటా బదిలీ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ 14 ఆధారితమైన ఈ స్మార్ట్ఫోన్ క్రమబద్ధీకరించబడిన ఆండ్రాయిడ్ ఇంటర్ఫేస్ను కలిగి ఉంది. ఇది వినియోగదారునికి స్పష్టమైన అనుభవాన్ని అందిస్తుంది.

వేగం, సామర్థ్యంపై ప్రీమియం అనుభవాన్ని అందిస్తుంది. రెడ్మి ఏ3 సురక్షితమైన సైడ్ ఫింగర్ప్రింట్ ఫీచర్తో వస్తుండగా, సౌందర్యం మరియు సౌలభ్యం రెండింటికి ప్రాధాన్యతనిస్తుంది. ఇది విద్యార్థులకు, కొత్తగా ఉద్యోగాలక వెళ్లేవారికి గో-టు ఎంపికగా ఉంటుంది.

## ఇలా అయితే వాట్సాప్ సుక్షితం



వాట్సాప్ లో సురక్షితమైన మెసేజ్ అనుభవాన్ని నిర్ధారించడానికి 9 మార్గాలు ఉన్నాయి మనుషులు తమ యొక్క కొంత వ్యక్తిగత ఆలోచనలను సమాచారాన్ని మెసేజింగ్ యాప్స్ ద్వారా పంచుకుంటారు. వాట్సాప్ మీ మెసేజులను దానికి సెట్ చేయబడ్డ ఎండ్ టు ఎండ్ ఎన్క్రిప్షన్ తో మీ మెసేజులను కాపాడుతుంది.- అంటే మీరు మరియు మీరు ఎవరితో చాట్ చేస్తున్నారో వారు మాత్రమే వాటిని చూడగలరు. సురక్షితమైన ఇంటర్నెట్ డే కి ముందు మీ సంభాషణలను సురక్షితంగా ఉంచుకోవడానికి ఉపయోగపడే కొన్ని లేయర్స్ ని అదనంగా జోడించి వాడడానికి ఇక్కడ కొన్ని సురక్షితమైన మరియు మెరుగైన అభ్యాసాలను మరియు ముఖ్యమైన ఫీచర్స్ ని తెలుసుకుందాం. మీ ఖాతా ని రక్షించుకోవడానికి టూ- స్టెప్ వర్ఫికేషన్ ని వాడండి 2. ఎప్పుడూ అధికారిక యాప్ నే వాడండి 3. సందేశాలు అదృశ్యం అయ్యే ఎంపికలతో సున్నితమైన సమాచారాన్ని భద్రపరచండి 4. చాట్ లాక్స్ తో మీ అత్యంత వ్యక్తిగత సమాచారాన్ని భద్రపరుచుకోండి 5. మీ గ్రూప్/సంఘానికి మీరు ఉత్తమ ఎడ్మిన్ గా ఉండండి 6. స్కాం ల నుంచి రక్షించుకోండి 7. తెలియని కాలర్స్ ని సైలెన్స్ లో పెట్టుకోండి 8. నమ్మదగ్గ వారి దెగ్గర మాత్రమే పరికరాన్ని లింక్ చెయ్యండి

## మొబైల్ ఏఐ యుగానికి స్వాగతం




గెలాక్సీ ఎస్ 24 సిరీస్ను అభివృద్ధి చేయడం నా కెరీర్లో అత్యంత లాభదాయకమైన కాలం. ఇంజనీర్గా, నేను నమ్మశక్యం కాని ఆవిష్కరణలకు ఎన్నో ఉదాహరణలను చూశాను, కానీ, ఏఐ అనేది ఈ శతాబ్దపు అత్యంత పరివర్తనాత్మక సాంకేతికత. కొంతమంది ఇంజనీర్లు అటువంటి సమూల మార్పులు చేయగల సంభావ్యత కలిగిన సాంకేతికతతో పాల్గొనడానికి అవకాశం పొందుతారు. ఇది శాంసంగ్ మరియు మొబైల్ పరిశ్రమకు మాత్రమే కాకుండా, మానవాళికి గొప్ప మార్పును తెస్తుంది. ఫోన్లలో ఏఐ ను అనుసంధానించబడినప్పుడు, దానిని సరళంగా చెప్పాలంటే, ఒక విప్లవం.

మొబైల్ అనుభవాలకు ఇది సరి కొత్త యుగం. శాంసంగ్ గెలాక్సీ ఇందులో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. మొబైల్ పరికరాలు ఏఐ కి ప్రాథమిక యాక్సెస్ పాయింట్గా మారతాయి మరియు శాంసంగ్ గెలాక్సీ - మా విస్తృత మరియు సమగ్రమైన ఉత్పత్తి పోర్ట్ఫోలియో, ఆవిష్కరణల వారసత్వం మరియు బహిరంగ సహకారం యొక్క తత్వశాస్త్రంతో - దాని ప్రపంచ విస్తరణను వేగవంతం చేయడానికి గొప్ప స్థానంలో ఉంది. మేము మొబైల్ ఏఐ ని సులభంగా పొందే అవకాశం అందిస్తున్నాము మరియు అందరికీ కొత్త అవకాశాలను అందిస్తామని కంపెనీ ప్రకటించింది.

DBS

వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని 27.02.2024న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు 27.02.2024న ఉదయం 11.00 గంటలకు లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి. తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | కస్టమర్ పేరు | బ్రాంచ్ పేరు | స్థూల ఆదాయం | నికర ఆదాయం |
|---|---|---|---|---|
| 27332677 | చాగంటిపాటి శివ రామ కృష్ణ ప్రసాద్ | గురునానక్ కాలనీ, విజయవాడ | 337.40 | 315.10 |
| 75436322 | దుర్గా భవాని గంధం | తాడేపల్లి | 26.60 | 18.00 |

తేదీ : 19.02.2024
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
విజయవాడ
గురువారం
22 ఫిబ్రవరి 2024


## దుబాయ్ కోర్టు క్షమాభిక్ష

### 18 ఏళ్ల తర్వాత స్వదేశానికి ఐదుగురు తెలంగాణ వాసులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ఉపాధి కోసం దుబాయ్కెళ్లి ఓ హత్య కేసులో ఇరుక్కుని 18 ఏళ్లు జైలు శిక్ష అనుభవించిన తెలంగాణకు చెందిన ఐదుగురిని అక్కడి కోర్టు క్షమాభిక్ష ప్రసాదించింది. దశాబ్దకాలంపాటు ఎదురుచూసిన వారి కుటుంబసభ్యులు ఆ వలస కార్మికులు సొంత ఊరికి చేరుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది.ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. రాజన్న సిరిసిల్లా జిల్లాకు చెందిన ఐదుగురు ఉపాధి కోసం దుబాయ్వెళ్లారు. అయితే, ఊహించని విధంగా నేపాల్కు చెందిన వాచ్మెన్నహదూర్సింగ్హత్య కేసులో నేరస్థులుగా మారారు. ఈ కేసులో 10 మంది ఆరోపణలు ఎదుర్కోగా, తెలంగాణకు చెందిన ఈ ఐదుగురు అందులో ఉన్నారు. దీంతో తొలుత పదేళ్లు జైలు శిక్ష విధించిన దుబాయ్కోర్టు.. నేరం నిరూపణ కావడంతో ఆ శిక్షను 25 ఏళ్లకు పెంచింది.ఈ విషయం మీడియా ద్వారా 2011లో కేటీఆర్ దృష్టికి వెళ్లడంతో వారిని సురక్షితంగా రప్పించేందుకు ప్రయత్నం చేశారు. స్వయంగా నేపాల్కు వెళ్లి బాధిత కుటుంబానికి రూ.15 లక్షల పరిహారం ఇచ్చి క్షమాభిక్ష రాయించారు. ఆ తర్వాత అక్కడి ప్రభుత్వం మారడంతో నిబంధనలు కఠినతరం కావడంతో జాప్యం జరిగింది. బాధితులకు అక్కడి భాష తెలియకపోవడం, ఎవరిని ఆశ్రయించాలో తెలియక ఇబ్బంది పడుతున్న కుటుంబ సభ్యులకు కేటీఆర్న్యాయ పోరాటం కోసం ఆర్థిక సహాయం అందించారు.మరోసారి బాధితుడి అనారోగ్య కారణాలను చూపుతూ మాజీ మంత్రి కేటీఆర్ ప్రయత్నించారు. వారి దీనస్థితిని గమనించిన అప్పటి మంత్రి కేటీఆర మాభిక్ష కింద విడిపించేందుకు ప్రయత్నించారు. ఎన్నో ప్రయత్నాల అనంతరం కోర్టు క్షమాభిక్ష ప్రసాదించడంతో వలస కార్మికులు స్వదేశానికి వచ్చేందుకు మార్గం సుగమమైంది. ఇందులో భాగంగా 6 నెలల క్రితం జగిత్యాల జిల్లా వాసి విడుదల కాగా, హన్మంతు ఇటీవల 17న ఇంటికి చేరుకున్నారు.

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది

# ఫాలీ నారీమన్ కన్నుమూత



### పలువురి సంతాపం

ఢిల్లీ: ప్రముఖ న్యాయ నిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్ (95) కన్నుమూశారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. బాంబే హైకోర్టులో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నారీమన్.. సుప్రీంకోర్టు న్యాయవాదిగా నియమితులు కావడంతో ఢిల్లీ వెళ్లారు. 1972లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను అడిషనల్ సొలిసిటర్ జనరల్గా నియమించింది. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించడాన్ని నిరసిస్తూ.. తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కుమారుల్లో ఒకరైన జస్టిస్ రోహింటన్ నారీమన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. 2011 నుంచి 2013 వరకు ఆయన కూడా సొలిసిటర్ జనరల్గా విధులు నిర్వర్తించారు.

1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఫాలీ నారీమన్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. 1999 నుంచి 2005 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఒక తరం ముగిసిందంటూ నారీమన్ మృతిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వంటి న్యాయనిపుణులు సంతాపం ప్రకటించారు.

ప్రధాని మోదీ సంతాపం..

ఫాలీ నారీమన్జీ న్యాయనిపుణులు, మేధావులలో ఒకరు. సామాన్య ప్రజలకు న్యాయాన్ని చేరువచేసేందుకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన మరణం నన్నెంతగానో బాధించింది. ఆయన కుటుంబం గురించే నా ఆలోచనంతా అని ప్రధాని మోదీ ఎక్స్(ట్విటర్)లో పోస్టు పెట్టారు. నారీమన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ తమ సంతాపం ప్రకటించారు.

# కొడంగల్‌ను గుండెల్లో పెట్టుకుంటా

### కోస్గి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :కొడంగల్ ప్రజలు గుండెల్లో హత్తుకుని ఆదరించడంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇక్కడ నిలబడగలిగానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఆనాడు పార్లమెంటులో నోరులేకపోయినా,పాలమూరులో ఊరు లేకపోయినా కేసీఆర్ ను గెలిపించారన్నారు.తన సొంత ప్రాంతమైన కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని కోస్గి లో బుధవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూఈ సభా వేదిక నుంచి కేసీఆర్ ను అడుగుతున్నానని, తెలంగాణకు రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసిఆర్ పాలమూరుకు చేసిందేంటి అని ప్రశ్నించారు.పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదు?,పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వని నీకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు.ప్రజలు ఛీకొట్టినా కేసీఆర్ కు సిగ్గు రాలేదన్నారు.అయ్యా కొడుకులు ఏం మొహం పెట్టుకుని పాలమూరు జిల్లాకు వస్తారు? పాలమూరును ఎండబెట్టి కొడంగల్ ను పడావు పెట్టి ఎడారి చేశారు.70 ఏండ్ల మన గోస తీరుస్తానని మొన్నటి ఎన్నికల్లో మాట ఇచ్చా. ఇప్పుడు మాట నిలబెట్టుకుంటున్నా. నారాయణపేట్–కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని 2014లో నేను మంజూరు చేయించుకొచ్చా.కానీ కేసీఆర్ ప్రభుత్వం నారాయణపేట్–కొడంగల్ పథకాన్ని పదేండ్లు పడావు పెట్టిందిఅంటూ ఆయన మండిపడ్డారు.కొమ్మోడి వెంబడి సన్నాయివాడు పడినట్లు బీజేపీ వైఖరి ఉన్నదని, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, డీకే అరుణ, జితేందర్ రెడ్డిలను అడుగుతున్నానని, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని 2014లో మోడీ మాట ఇచ్చారన్నారు.పదేండ్లుగా ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదో డీకే అరుణ, కిషన్ రెడ్డి, జితేందర్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కృష్ణా రైల్వే లైన్ ఎందుకు ముందుకు సాగలేదని నేను అడుగుతున్నా.కేంద్రంలో ప్రభుత్వం ఉన్నా,నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నా, రాష్ట్రానికి నాలుగు రూపాయలైన తెచ్చారా?.మరి పాలమూరు జిల్లాలో ప్రజలను ఓట్లు వేయాలని ఎలా అడుగుతారు?.కృష్ణా జలాలు కొడంగల్ రైతులకు అందేంచే పని మా ప్రభుత్వం చేస్తోంది.పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50వేల మెజారిటీ ఇవ్వండి.మళ్లీ 5వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం.కాంగ్రెస్ కార్యకర్తలకు నేను పిలువునిస్తున్నా. ఇదివిరామం మాత్రమే. ఇంకా యుద్ధం ముగిసిపోలేదుఅని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# తవ్వకాలు నిజమే

● కేవలం 40రీచ్‌లలో మ్యానువల్ మైనింగ్‌కు ఈసీ అనుమతి ● 500 లకు పైగా రీచ్‌లలో ఈసీ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు ● సాక్ష్యాధారాలతో సుప్రీంకు నివేదించిన కేంద్ర కమిటి ● ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని గతంలో ఎన్జీటీ ఆదేశాలు ● జేపీ పవర్ వెంచర్స్‌కి 18 కోట్లు తాత్కాలికంగా ఎన్జీటీ జరిమానా ● సుప్రీంలో సవాల్ చేసిన జేపీ పవర్స్



న్యూఢిల్లీ.. ఎన్జీటీలో ఏపీ సీఎం జగన్ కు ఎదురుదెబ్బ తగిలింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీ మండిపడింది. ఏపీలో అక్రమ మైనింగ్పై సుప్రీంకోర్టుకు ఎన్జీటీ నివేదించింది. ఏపీలో అక్రమ మైనింగ్పై ఎన్జీటీ లో సామాజిక కార్యకర్త దండా నాగేంద్ర పిటిషన్ దాఖలు చేశారు. ఆయన పిటిషన్పై విచారించి ఏపీలో ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని గతంలో ఎన్జీటీ ఆదేశించింది. ఏపీలో అక్రమ మైనింగ్పై నేడు ఎన్జీటీకి కేంద్ర పర్యావరణ అటవీశాఖ కమిటీ నివేదిక ఇచ్చింది. పర్యావరణ అనుమతులు లేకుండా ఏపీలో ఇంకా భారీగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు నివేదికలో కేంద్ర కమిటి నిర్ధారించింది. ఫోటోలతో పాటు ఇతర సాక్ష్యాధారాలతో నివేదికను కేంద్ర కమిటి ఎన్జీటీకి అందజేసింది.

**18 కోట్ల జరిమానా..**

కేంద్ర కమిటి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని కేంద్ర పర్యావరణ అటవీశాఖకు ఎన్జీటీ ఆదేశాలను జారీ చేసింది. యంత్రాలతో ఇసుక మైనింగ్కు అనుమతులు లేనప్పటికీ భారీ యంత్రాలతో భారీగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు నివేదికలో కేంద్ర కమిటి పేర్కొంది. గతంలో ఇసుక అక్రమాలపై జేపీ పవర్ వెంచర్స్ కి 18 కోట్లు తాత్కాలికంగా ఎన్జీటీ జరిమానా విధించింది. మొత్తం ఎన్ని రీచ్లలో అక్రమ మైనింగ్ జరుగుతుందో తేల్చాలని కమిటీని కూడా నియమించింది. అక్రమాలు జరిగినట్లు నివేదికలో వెల్లడైతే ప్రతి రీచ్ కి కోటి రూపాయల చొప్పున జరిమానా చెల్లించాలని కూడా ఎన్జీటీ ఆదేశించింది. ఏపీలో 40రీచ్లలో మ్యానువల్ మైనింగ్కి ఈసీ అనుమతులుంటే 500 లకు పైగా రీచ్లలో ఈసీ అనుమతులు లేకుండా యంత్రాలతో ఇసుక మైనింగ్ చేస్తున్నట్లు కేంద్ర కమిటీ నివేదికలో బట్టబయలు చేసింది. కేంద్ర కమిటీ నివేదిక ప్రకారం జేపీ పవర్ వెంచర్ కంపెనీ రూ.500 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి ఉంటుందని ఎన్జీటీ అభిప్రాయపడింది. గతంలో ఎన్జీటీ ఆదేశాలను జేపీ పవర్ వెంచర్స్ సుప్రీంలో సవాలు చేసింది. ఎన్జీటీ విధించిన జరిమానాను నిలిపివేసేందుకు సుప్రీంకోర్టు షరతులు విధించింది. మైనింగ్ను వెంటనే నిలిపివేయడమే కాకుండా అసలు ఎంతమేరకు అక్రమ మైనింగ్ జరిగిందో కేంద్ర కమిటి ద్వారా నిగ్గు తేల్చాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతవరకూ ఎన్జీటీ విధించిన జరిమానాపై తాత్కాలికంగా సుప్రీంకోర్టు స్టే విధించింది.

గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను సుప్రీంలో సవాలు చేసినందున ఇసుక మైనింగ్ అక్రమాలపై కేంద్ర పర్యావరణ, అటవీశాఖ కమిటీ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఎన్జీటీ ఆదేశించింది. తమ ఆదేశాలను కూడా ఏపీ ప్రభుత్వం ఖాతరు చేయడం లేదని కేంద్ర కమిటీ నివేదిక ద్వారా స్పష్టమవుతోందని ఎన్జీటీ తెలిపింది. సుప్రీంకోర్టే ఏపీలో జరుగుతున్న అక్రమ ఇసుక మైనింగ్పై తుది నిర్ణయం తీసుకుంటుందని కేసును సుప్రీంకు ఎన్జీటీ రిఫర్ చేసింది. వచ్చే వారం సుప్రీంకోర్టులో ఏపీ అక్రమ ఇసుక తవ్వకాలపై విచారణ జరిగే అవకాశం ఉంది

# గగన్‌యాన్ ఇంజిన్ సిద్ధం..!

● మానవ ప్రయాణానికి అనుకూలమైన సిఈ20 క్రయోజనిక్ ఇంజిన్ సిద్ధం
● ఇంజిన్లను విజయవంతంగా పరీక్షించినట్లు సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రకటన
● ఎల్వీఎం3 లాంచ్ వెహికల్ క్రయోజనిక్ దశలో వాడే ఆస్త్రం





మిషన్ గగన్యాన్: ఇస్రోకు చెందిన సీఈ20 క్రయోజనిక్ ఇంజిన్ గగన్యాన్లో మానవ ప్రయాణానికి అనువైనదిగా రుజువైంది. ఇది కఠిన పరీక్షలను ఎదుర్కొంది. ఇక మానవ రహిత యాత్రకు వినియోగించే ఎల్వీఎం3 జీ1కు వాడే వాటి ప్రమాణ పరీక్షలు పూర్తయ్యాయి అని పేర్కొంది. రాకెట్ ఇంజిన్లలో హ్యూమన్ రేటింగ్ అనేది కీలకం. ఇది మనుషులు సురక్షితంగా ప్రయాణించేందుకు ఆ యంత్రాలు ఏ మేరకు సరిపోతాయో అంచనావేసే వ్యవస్థ. తాజాగా గగన్యాన్కు సంబంధించిన వాటిని చివరి సారిగా ఫిబ్రవరి 13వ తేదీన ఏడో సారి పరీక్షించారు. మహేంద్రగిరిలోని ఇస్రోలోని హైఆల్టిట్యూడ్ టెస్ట్ కేంద్రంలో ఇది జరిగింది. మొత్తం నాలుగింటిని 39 సార్లు మండించి వాటి పనితీరును అంచనావేశారు. ఇది దాదాపు 8,810 సెకన్ల పాటు జరిగింది. వాస్తవానికి ప్రమాణాల ప్రకారం 6,350 సెకన్లు నిర్వహిస్తే చాలు. ఇక ఈ ఏడాది రెండో త్రైమాసికంలో జరగనున్న మానవ రహిత గగన్ యాన్ ప్రాజెక్టుకు అవసరమైన వాటికి యాక్సెప్టెన్సీ టెస్టు కూడా పూర్తి చేసినట్లు ఇస్రో పేర్కొంది. భారత్ ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తున కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం 3 రోజులపాటు జరగనుంది. వారు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది.

# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్

● ఇవ్వకపోతే బిజెపిని ఓడిస్తాం ● కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదంటూ మండిపాటు ● మాదిగలను ఓటు బ్యాంకుగా బిజెపి చూస్తున్నదని ధ్వజం ● తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి స్పష్టీకరణ ● హైదరాబాద్ నుంచి మాదిగల జోడో యాత్రకు శ్రీకారం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే బిజెపి పార్టీని ఓడించి తీరుతామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బుధవారం హైదరాబాద్ అమీర్పేట్ హరిజనవాడలో మాదిగల జోడోయాత్ర ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పంతం బిజెపి అంతం అనే నినాదంతో ముందుకు వెళ్తామని ప్రకటించారు.ఎస్సీ వర్గీకరణ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పార్టీ, 10 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు వర్గీకరణ చేయకుండా మాదిగల ను కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే బిజెపి వాడుకుంటుందని డాక్టర్ పిడమర్తి రవి ఆరోపించారు. వర్గీకరణ చేస్తామని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణలో స్వయంగా ఈ దేశ ప్రధాని మోడీ హామీ ఇచ్చి చివరి పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ చేయకుండా కమిటీతో కాలయాపన చేయడం మాదిగలను మోసం చేయడమేనని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కేవలం 10 శాతంగా ఉన్న అగ్రవర్ణాల కోసమే పనిచేస్తుందని 9 శాతం గా ఉన్న ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీల గురించి ఏ రోజు ఆలోచించలేదని అన్నారు.ఈ వర్గాలను బిజెపి పార్టీ తీరని అన్యాయం చేస్తున్నదని, అందుకనే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీకి పుట్టగతులు లేకుండా చేయడ కోసం మాదిగ జేఏసీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగల జోడో యాత్ర ఉమ్మడి పది జిల్లాలలో ఉంటుందని వ్యాఖ్యానించారు.మాదిగలను బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రామస్థాయికి తీసుకు వెళ్తామని అన్నారు. మాదిగల జోడోయాత్ర అమీర్పేట్ నుంచి ప్రారంభమై మెదక్ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్,నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బుదాల బాబురావు, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య, మాదిగ రాజకీయ వేదిక అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, మహా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగం నరసింహారావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, దళిత దండు రాష్ట్ర అధ్యక్షులు మొగులయ్య, మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ వీరేందర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ప్రసాద్, మాదిగ యూత్ జెసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నక్క మహేష్, రాష్ట్ర నాయకులు సరస్వతి, విజయలక్ష్మి, గద్దం శ్రీరామ్,దేవరకొండ నరేష్, గద్దల రమేష్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### మేడారం జాతరకు నిండు శోభ

# సమ్మక్క తల్లి ఆగమనం

● కోట్లాదిమంది భక్తుల ఎదురుచూపులు ఫలించే వేళ
● నలుగురు దేవత మూర్తులు కొలువుదీరనున్న మేడారం



మేడారం సూర్య బ్యూఎందం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్) : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాగ శుద్ధ పౌర్ణమి రోజు జరిగే తంతు కోసం కొట్లాదిమంది భక్తజనం ఎదురు చూస్తుంటారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారు తల్లులుగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఫిబ్రవరి 21 నుండి 24 వరకు అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఇప్పటికే సమ్మక్క సారలమ్మ తల్లులను సుమారు 50 లక్షలకు పైగా భక్తులు మొక్కులు చెల్లించుకుని తిరుగు ముఖం పట్టగా, గత నెల రోజులుగా వరద ప్రవాహంల భక్తుల రాక కొనసాగుతూనే ఉంది. అయితే బుధవారం కన్నెపల్లి నుండి సారలమ్మ తల్లి గద్దె పైకి చేరుకోగా పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులు బుధవారమే మేడారం గద్దెలపైకి వచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. గురువారం మేడారం చిలకలగుట్ట నుండి సమ్మక్క తల్లి గద్దె పైకి వచ్చి చేరునుండగా నలుగురు దేవత మూర్తులు కొలువై ఉన్న నిండు మేడారం కోట్లాదిమంది భక్తులకు అత్యంత పుణ్యస్థలం. సమ్మక్క తల్లి ఆగమనంతో మేడారం మహా జాతర ఘట్టంలో అత్యంత ముఖ్యమైన రెండవ భాగం పూర్తిచేసినట్టు అవుతుంది. సమ్మక్క రాక కోసమే రెండు సంవత్సరాల వరకు భక్తులు ఎదురుచూస్తూ ఉండటం ఆ తల్లుల మహిమలకు నిలువెత్తు నిదర్శనం.

# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

● ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు ● కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి ● థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి ● ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క ● సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు ● సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రికట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రికట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి చైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు. సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు.

# హరీష్ రావుది గురువింద రీతి

● ఉద్యమం పేరుతో యువతను పొట్టన పెట్టుకున్న కేసీఆర్ కుటుంబం ● దళితులకు సైతం శఠగోపం ● కేసుల నుంచి బయటపడేందుకే మోడీని కలిసేందుకు తహతహ ● ఆరు గ్యారంటీలు అమలు చేస్తా ● రెచ్చగొట్టడం వల్లే ఉద్యమంలో బలిదానాలు ● సీనియర్ కాంగ్రెస్ నేత గజ్జల కాంతం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :హరీష్ రావుకు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నేత గజ్జల కాంతంధ్వజమెత్తారు.దొర అహంకారంతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఅధికారం కోల్పోయాక హరీష్ రావుకు మతి స్థిమితం పోయిందని వ్యాఖ్యానించారు. హరీష్ రావుకు అగ్గిపెట్టె దొరకక అమాయక పిల్లలు చనిపోయారన్నారు.శ్రీకాంత చారి మరణానికి కెసిఆర్, హరీశ్ రావులే కారణం అంటూ ఆయన ఆరోపించారు.రెచ్చగొట్టడం వల్లే తెలంగాణ ఉద్యమంలో అనేక బలిదానాలు జరిగాయని,తెలంగాణ సెంటి మెంట్ ను వాడుకొని అధికారంలోకి వచ్చారన్నారు.పదేళ్ల పాలనలో ఎంత మంది అమరవీర కుటుబలాను ఆదుకున్నారో చెప్పాలంటూ గజ్జల కాంతం డిమాండ్ చేశారు.12 వందల మంది అమరులైతే ఒక్క కుటుంబాన్నైనా దగ్గరకు తీశారా..?దళిత ముఖ్యమంత్రిని చేస్తామన్నారు, ఎందుకు చేయలేదు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.మూడెకరాల భూమి ఎంత మందికి ఇచ్చారు..?డబుల్ బెడ్రూం ఇండ్లు ఏమయ్యాయి అంటూ ఆయన నిలదీశారు.నీళ్ళు, నిధులు, నియామకాలు జరుగుతాయి అన్నారు కదా, ఏమయ్యాయి అంటూ పేర్కొన్నారు.బీసీ బందు పేరుతో లక్ష రూపాయలు ఇస్తామన్నారు ఇచ్చారా..?తెలంగాణ ప్రజలను ఎలా మభ్యపెట్టాలో కల్వకుంట్ల కుటుంబానికి బాగా తెలుసునని విమర్శించారు.ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు జరుగుతాయన్నారు.కెసిఆర్ కు పార్లమెంట్ ఎన్నికల భయం పట్టుకున్నది అని,మోడీ అపాయింట్ మెంట్ కోసం కెసిఆర్ ఎదురుచూస్తున్నాడని,కెసిఆర్ స్కాం ల నుంచి బయట పడాలంటే మోడీతో మూల కథ కావాల్సిందేనని గజ్జల కాంతం ఎద్దేవా చేశారు.



## సీఎం జగన్‌ని కలిసిన వైసీపీ రాజ్యసభ ఎంపీలు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి బుధవారం కలిశారు. రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ఎంపీలుగా ఎన్నికైన ధృవపత్రాలు తీసుకుని సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు రోజుల మహానగరం మేడారం

మేడారం సూర్య బ్యూరో,21( మేజర్ న్యూస్): తెలంగాణ కుంభమేళగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మూడు రోజులపాటు మహానగరంగా మేడారం అభయారణ్యం పూర్తిగా లక్షలాదిమంది భక్తులతో కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి లక్షలాదిమంది భక్తులు తమ ఇలవేల్పు దేవతలను దర్శించుకునేందుకు మేడారం చేరుకున్నారు. బుధవారం సారలమ్మ తల్లి గద్దెల పైకి రావడంతో జాతర మహా ఘట్టం ప్రారంభమైంది. గురువారం రాత్రి సమ్మక్క తల్లి ఆగమనంతో మహా జాతరకు నిండుదనం సంతరించుకుంటుంది. గత రెండు నెలలుగా లక్షలాదివంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తరించారు.



అయినప్పటికీ తల్లి బిడ్డలు గద్దెలపై ఉన్నప్పుడు ఓడి బియ్యం సమర్పించి బెల్లం, బంగారం సమర్పించి భక్తులు తన్మయత్వం పొందుతారు.

# అత్యాచారాల్లో ఏపీ నెంబర్ వన్

- వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర పరిస్థితులు దిగజారాయి
- అరాచకాల గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి
- మహిళలకు అప్పుడు ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు ఎంతో చేశారు
- కుప్పంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర
- ఆడబిడ్డలకు ఆర్థిక స్వేచ్ఛ కార్యక్రమంలో మహిళలతో ముఖాముఖి



చిత్తూరు జిల్లా కుప్పం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం కుప్పంలో పర్యటించారు. నిజం గెలవాలి యాత్ర కోసం వచ్చిన నారా భువనేశ్వరి ఆడబిడ్డలకు ఆర్థికస్వేచ్ఛ కార్యక్రమంలో కుప్పం మహిళలతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం పరిస్థితి క్షీణించిందని అన్నారు. జగన్ పాలనలో ఏపీని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని, మహిళలపై అత్యాచారాల్లో ఏపీని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని నారా భువనేశ్వరి విమర్శించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం కుప్పం నియోజకవర్గం శాంతిపురంలో మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలకు మొట్టమొదటగా అన్ని విధాలగా గౌరవం తీసుకువచ్చింది నందమూరి తారకరామారావే అని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ మహిళలకు రెగ్యులేషన్ తీసుకొచ్చారన్నారు. మహిళలకు తిరుపతిలో మహిళా పద్మా యూనివర్సిటీ ప్రత్యేకంగా స్థాపించారన్నారు. లోకల్ బాడీస్లో నందమూరి తారకరామారావు మహిళలకు రిజర్వేషన్స్ తీసుకొచ్చారని వెల్లడించారు.

ఆయన వల్లే మహిళలకు లోకల్ బాడీస్లో ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. తర్వాత చంద్రబాబు నాయుడు హయాంలో హైస్కూలు ప్రతి మండలాల్లో ఉండాలని, అలాగే జూనియర్ కాలేజీలు కూడా తీసుకొచ్చారన్నారు. ఇంజినీరింగ్ కాలేజ్ తర్వాత ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ బాబు తీసుకొచ్చారని గుర్తు చేశారు. మహిళలకు విద్యారంగంలో స్థానిక సంస్థలో 53శాతం రిజర్వేషన్ చంద్రబాబు నాయుడు చట్టం తీసుకొచ్చారన్నారు. డ్వాక్రా మహిళా గ్రూప్ చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని తెలిపారు. 1997లో బాలిక శిశు సంరక్షణ పథకాన్ని కింద పుట్టిన ఆడబిడ్డలకి రూ.5000 అకౌంట్లో వేశారన్నారు. దేశంలో తొలిసారిగా దళిత్ మహిళా స్పీకర్గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు విభజన జరిగిన తర్వాత కూడా మహిళలకి చాలా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వం దిశ పథకం తీసుకొచ్చిందని, దిశా పథకం ద్వారా మహిళలకు రక్షణ ఏమన్నా ఉందా అని ప్రశ్నించారు.

ఇప్పుడు గంజాయి నంబర్ వన్ స్టేట్గా మారిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ స్టేట్ ఇన్ రేపింగ్ అత్యాచారంగా మారిందని, ఇది ఎంత సిగ్గుచేటని మండిపడ్డారు. ఆడపిల్లని నిర్బంధించి అత్యాచారాలు పెరిగిపోయాయని నారా భువనేశ్వరి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇలా జరిగేది కాదు : ఓ మహిళకు గంజాయి అలవాటు చేసి నలుగురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ విషయాలపై జగన్ సిగ్గుపడాలి. ఏపీలో 2019 నుండి 2021వరకు 30,196 మంది మహిళలు మిస్ అయ్యారని చట్టసభల్లో వైసీపీ ప్రజాప్రతినిధులు మాట్లాడుకుంటున్నారు. మిస్ అయిన వారిని కనిపెట్టడానికి పోలీసులు, వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదే పరిస్థితిలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇలా జరిగేది కాదని భువనేశ్వరి స్పష్టం చేశారు. ఆయన వల్లే మహిళలు రాజకీయాల్లో ముందుకు : కుప్పం నారీమణులకు పేరు పేరునా నా నమస్కారాలు. ఒకప్పుడు స్త్రీని అబలగా చూసేవారు. వారిని వంటింటికే పరిమితం చేసేవారు. స్త్రీలకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సమాజంలోకి తీసుకొచ్చిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. 1986లో ఎన్టీఆర్ స్త్రీలకు ఆస్తిలో సమానహక్కును కల్పించి చరిత్ర సృష్టించారు. మహిళలకు తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీని తీసుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేశారు. ఆయనవల్లే మహిళలు నేడు రాజకీయాల్లో ముందుకెళుతున్నారు. చంద్రబాబు హయాంలో ప్రతి కిలోమీటరుకు ప్రాథమిక పాఠశాలలు, మూడు కిలోమీటర్లలో అప్పర్ ప్రైమరీ, 5 కిలోమీటర్లకు హైస్కూలు వీటితో పాటు జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. చంద్రబాబు తెచ్చిన ఐటీ వల్ల యువత మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. వారి కుటుంబాలు బాగున్నాయి. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్, డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ముందుచూపుతో తీసుకొచ్చారన్నారు.

వాటి గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవు : జగన్ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవు. చంద్రబాబు పాలనలో మహిళలు ధైర్యంగా బయట తిరిగేవారు. కానీ, నేడు జగన్ పాలనలో ఆ భరోసా లేదు. ప్రొద్దుటూరులో 6 సంవత్సరాల బాలికపై 60 ఏళ్ల వృద్ధుడు అత్యాచారానికి పాల్పడితే ఆ నిందితుడిని కఠినంగా శిక్షించాలని చంద్రబాబు ఆర్డర్ వేస్తే ఆ నిందితుడు ప్రాణభయంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దిశ యాప్, పథకం ద్వారా మహిళలకు రక్షణ ఎక్కడా దొరకడం లేదు. చట్టం కాగితాలకే పరిమితమైంది. మహిళలను మాయ చేయడానికి, మహిళలకు ఏదో చేస్తున్నామని చెప్పుకోవడానికే దిశ పథకాన్ని జగన్ అమలు చేస్తున్నారని విమర్శించారు.



## నైపుణ్యం ఉంటే ఏ రంగంలోనైనా రాణించగలం

- గ్రామీణ, పేద విద్యార్థులకు వరం ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులు
- తల్లితండ్రుల ఆకాంక్షలను నెరవేర్చటానికి సీడాప్ ఎప్పుడూ ముందుంటుంది
- రాష్ట్రంలో పోర్టు ఆధారిత పరిశ్రమల్లో నైపుణ్య యువతకు భారీగా ఉపాధి అవకాశాలు
- మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువత నైపుణ్య శిక్షణ పొందాలి
- టెక్నాలజీపై అవగాహన, నైపుణ్యం పెంచుకుంటే మనం ఎంచుకున్న రంగంలో సత్ఫలితాలు సాధ్యం
- రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి జోగి రమేష్



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సీడాప్ ద్వారా ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణా తరగతులు గ్రామీణ పేద విద్యార్థులకు వరమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఉచిత శిక్షణ పొంది ఉపాధి పొందిన యువత అపూర్వ ఆత్మీయ కలయిక ఎంకేవీ శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గృహ నిర్మాణ శాఖామాత్యులు జోగి రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల్లో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేకపోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్య శిక్షణ ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్థిక స్థోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపివేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు. ఉపాధి పొందిన వారు మరో పది మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో జోగి రమేష్, స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలు చేస్తున్న కృషిని కొనియాడారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మన యువతకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇచ్చి తామున్న ప్రాంతంలోనే ఉపాధి పొందేలా చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో యువతను కలిగిఉందని, అందుకనే ప్రపంచ దేశాలు ఇప్పుడు మన దేశంవైపు చూస్తున్నాయని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాలతో దిగ్గజ సంస్థలు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలిరావటం శుభసూచకమని మంత్రి జోగి రమేష్ అన్నారు. యువత పెద్ద చదువులు చదవడంతో పాటు నేడు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్య శిక్షణ పొందటం, అలాగే ఇంగ్లీషు పై పట్టు సాధించటం, ఇంటర్వ్యూలను సమర్థవంతంగా ఎదుర్కోవటం, వేదికలపై ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం వంటి అంశాలు వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని గృహ నిర్మాణ శాఖామాత్యులు జోగి రమేష్ అన్నారు. మన రాష్ట్రంలో 2019 నుండి ఇప్పటి వరకు 76వేలకు పైగా యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వగా వారిలో 56వేలకు పైగా యువత ఉపాధి పొందారని తెలిపారు. అలాగే యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వటానికి రాష్ట్రంలో ఒక స్కిల్ యూనివర్సిటీ, రాష్ట్రవ్యాప్తంగా 27స్కిల్ ట్రైనింగ్ కాలేజీలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున స్కిల్ ట్రైనింగ్ సెంటర్ లు(స్కిల్ హబ్స్) ఏర్పాటు చేసి యువతకు పెద్ద సంఖ్యలో నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు అవుతున్నాయని, ఆయా సంస్థలకు అవసరమైన నైపుణ్య యువతను రాష్ట్రం ఇప్పటికే సిద్ధం చేయటం జరిగిందని, దీంతో యువత స్థానికంగానే ఉపాధి పొందుతారని మంత్రి జోగి రమేష్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా మేధా లాంగ్వేజ్ థియోటర్, వాద్వాని ఫౌండేషన్, టాటా ట్రెన్ట్ లిమిటెడ్ సంస్థలతో ఎంఓయులు కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో జోగి రమేష్ చైర్మన్ ఎస్. శ్యామ్ ప్రసాద్ రెడ్డి, స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ, ప్రభుత్వ సలహాదారులు జి. శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాతృ భాష మాధుర్యాన్ని మరవద్దు

- రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ నందమూరి లక్ష్మీ పార్వతి
- అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పలువురికి ఘన సన్మానం

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మాతృ బాష మాధుర్యాన్ని మరవద్దని రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ నందమూరి లక్ష్మి పార్వతి అన్నారు. గుంటూరు జిల్లాలో ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆచార్య ఎల్ వేణుగోపాల రెడ్డి సెమినార్ హాల్లో బుధవారం తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ నందమూరి లక్ష్మి పార్వతి, సంచాలకులు వి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి రాజశేఖర్, విశిష్ట అతిథిగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు పాల్గొన్న ఈ వేడుకల్లో వక్తలు తెలుగు భాషా సాంస్కృతిక విశిష్టత గురించి గొప్పగా వివరించారు. ఆచార్య పి వర ప్రసాద మూర్తి సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఈ వేడుకల్లో కవులు రచయితలు, పండితులు, తెలుగు భాషను అందరూ మట్లాడాలని, పట్టు సాధించేందుకు కృషి చేయాలని పిలువునిచ్చారు. పలువురికి ఘన సన్మానం : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విజయవాడకి చెందిన పలువురికి తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.

ఈ సందర్భంగా రాష్టవ్యాప్తంగా తెలుగు భాష అభివృద్ధికి బాటలు వేసి విశిష్ట సేవలందించిన మొత్తం 18 మందిని రాష్ట్ర ప్రభుత్వం తరవున ఘనంగా సన్మానించారు. వారిలో సీనియర్ జర్నలిస్టులు, రచయితలైన యేమినేని వెంకట రమణ, అన్నవరపు బ్రహ్మయ్య, ప్రముఖ నవలా రచయిత్ర, గేయ రచయిత్ర పుప్పాల సూర్యకుమారి, సామాజిక సేవకురాలు, రచయిత్ర సునీత లఖంరాజు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రచనా రంగంలో లబ్ధ ప్రతిష్టులైన 18 మందికి పురస్కార ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి ' డి లిట్ ' పట్టా పొందిన లక్ష్మీపార్వతికి ఘన సత్కారం జరిగింది. అలాగే ముఖ్య అతిథి రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య పి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, అకాడమీ సంచాలకులు వి రామకృష్ణ, తెలుగు జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ ప్రణాళికల అమలుతో పోలింగ్ నమోదు శాతాన్ని పెంచండి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ నమోదు శాతాన్ని విస్తృత స్థాయిలో పెంచే లక్ష్యంతో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా స్వీప్ సూక్ష్మ ప్రణాళికలను అమలు పర్చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లాల స్వీప్ నోడల్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారుల బృందం రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో క్రమబద్దమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాల అమలు పై అన్ని జిల్లాల స్వీప్ నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమీక్షా సమావేశం ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా పాల్గొని అన్ని జిల్లాల స్వీప్ నోడల్ అధికారులకు దిశ, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో స్వీప్ ప్రణాళికలు ఉన్నాయని, వాటి అమలుకు భారత ఎన్నికల సంఘం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదన్నారు. అయితే జిల్లా స్థాయిలో పాటు నియోజక వర్గాలు, పోలింగ్ స్టేషన్ల స్థాయిల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా స్వీప్ సూక్ష్మ ప్రణాళికలను



రూపొందించి అమలు పర్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా పట్టణాల్లో అపార్టుమెంట్లలో నివాసం ఉండేవారు, పలు కంపెనీల్లో పనిచేసే కార్మికులు, ఐ.టి. ఉద్యోగులు, విద్యార్థులు మరియు గిరిజన ప్రాంతాల్లోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్దగా శ్రద్ధ చూపడం లేదన్నారు.

ఇటు వంటి వర్గాల వారికి ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల విద్య పై అవగాహ కల్పించి, వారిని కూడా ఎన్నికల్లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసేందుకు అనువైన సూక్ష్మ ప్రణాళిలను రూపొందించి అమలు పరిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ విధంగా స్వీప్ నోడల్ అధికారులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సూక్ష్మ ప్రణాళికలను ప్రణాళికా బద్ధంగా అమలు పరిస్తే అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలోని సామాన్య ప్రజలు కూడా చైతన్య వంతులై ఎన్నికల ప్రక్రియలో పూర్తి స్థాయిలో భాగస్వామ్యులు అవుతారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్వీప్ **కార్యక్రమాల అమలుపై సంతృప్తి :** జిల్లాల స్వీప్ నోడల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న భారత ఎన్నికల సంఘం అధికారుల బృందం రాష్ట్రంలో అమలు చేస్తోన్న స్వీప్ కార్యక్రమాలపై సంతృప్తిని వ్యక్తం చేసింది. 2019 లో జరిగిన ఎన్నికల్లోని అత్యల్ప స్థాయిలో పోలింగ్ శాతం నమోదు అయిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అందుకు గల కారణాలను విశ్లేషించి, ఆయా కేంద్రాల పరిధులో పోలింగ్ శాతం పెద్ద ఎత్తున పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యకారులు, ఉన్నత చదువులకై ఇతర ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థుల విషయంలో కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తూ వారు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చైతన్య పర్చాలన్నారు. మొత్తం మీద గత ఎన్నికల్లో కంటే ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోలింగ్ శాతం నమోదు అయ్యే విధంగా అన్ని జిల్లాల స్వీప్ నోడల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాల వారీగా అమలు చేయబడుచున్న ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలను ఆయా జిల్లాల స్వీప్ నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా భారత ఎన్నికల సంఘం అధికార బృందం సభ్యులకు వివరించారు. భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారుల బృందం సభ్యులు రాహుల్ కుమార్, ఆర్.కె.సింగ్ తో పాటు అదనపు సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు, రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన స్వీప్ నోడల్ అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో కొడంగల్

- కోస్గిలో స్విచ్ ఆన్ చేసి ఒకేసారి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రూ.4,369.143 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రూ.2,945 కోట్లతో నారాయణపేట్ - కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.6.8 కోట్ల అంచనా వ్యయంతో కొడంగల్ లో ఆర్ అండ్ బి అతిధి గృహ నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు, రూ.344.5 కోట్ల అంచనా వ్యయంతో కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్లు,వాటి విస్తరణ,పలు బ్రిడ్జిల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా రూ.27.886 కోట్లతో వికారాబాద్ జిల్లాలో బిటి రోడ్డు సదుపాయం లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేసేందుకు శంకుస్థాపనతో పాటు,

**రూ.5 కోట్లతో గిరిజన సంక్షేమ హాస్టల్ భవనానికి భూమి పూజ...**


రూ.25 కోట్లతో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ శాశ్వత భవనానికి శంకుస్థాపన సైతం నిర్వహించారు. అలాగే రూ.40 కోట్లతో సి.సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన ,రూ.7.13 కోట్లతో దౌల్తాబాద్ జూనియర్ కాలేజికి శంకుస్థాపన,రూ.7.13 కోట్లతో బొమ్రాస్పేట్ జూనియర్ కాలేజికి శంకుస్థాపన, రూ.25 కోట్లతో నీటూర్ గ్రామం, దౌల్తాబాద్ మండలం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్,కాలేజికి శంకుస్థాపన చేయడం జరిగింది. రూ.360 కోట్లతో చంద్రకల్ గ్రామం,దౌల్తాబాద్ మండలంలో నూతన వెటర్నరీ కాలేజి నిర్మాణానికి, రూ.30 కోట్లతో కోస్గి మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు, రూ.11 కోట్లతో కోస్గి మండల కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాలకు, రూ.20 కోట్లతో మద్దూర్ మండల కేంద్రంలో బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కాలేజికి శంకుస్థాపన చేశారు. రూ.25 కోట్లతో కొడంగల్ మండల కేంద్రంలో బాలుర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కాలేజి, రూ.224.50 కోట్లతో మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజి, ఫిజియోథెరపీ కాలేజి,220 పడకల హాస్పిటల్ కు, రూ.213.2070 కోట్లతో కొడంగల్ నియోజకవర్గంలో హెచ్ఎల్బిఎస్ మరియు / అప్రోచ్ రోడ్ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. రూ.3.99 కోట్లతో దుద్యాల్ మండలంలోనీ హస్నాబాద్ గ్రామ నూతన 33/11 కెవి సబ్ స్టేషన్ కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

**మహిళా సంఘాల బలపేతం**

మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. స్కూల్ యూనిఫామ్ ల కుట్టుపనిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఇప్పటికే అధికారులకు స్పష్టం చేశామన్నారు. బుధ వారం కొస్గి లో మహిళా స్వయం సహాయక సంఘాల ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఐకేపీ సెంటర్లను మరింత బలోపేతం చేస్తామని,కుటీర పరిశ్రమల్లో మహిళలకు ప్రోత్సాహకం అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని ఆయన పేర్కొన్నారు. మహిళల స్వయం ప్రతిపత్తి కోసం తాము అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు మహిళకు సంబందించి మాట తప్పేది లేదు అని అన్నారు.

## జనసేన నా సేనకోసం నా వంతు విరాళాల సేకరణ

- రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా విజయవాడలో 'నాసేన కోసం నా వంతు' కార్యక్రమం ప్రారంభం
- ప్రారంభించిన జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్
- ఆన్ లైన్ పేమెంట్ చేసిన జనసేన పార్టీ అభిమానులు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో డబ్బులు తీసుకొని ఓట్లు వేసే చట్టవ్యతిరేకమైన చర్యలకు తిలోదకాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జనసేన పార్టీ నాయకులు పిలువు మేరకు ఓటర్లే డబ్బులు ఇచ్చి (విరాళాలు రూపంలో) ఓట్లు వేసే మార్పులు చెయ్యడానికి నాంది గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 41 వ డివిజను ఆశ్రమం రోడ్డులో నాసేన కోసం నావంతు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కృష్ణా జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సమ్మెట రాజా నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిగా బాడిత శంకర్ అల్ లైన్ పేమెంట్ చేసి విరాళాల సేకరణ లాంఛనంగా ప్రారంభించారు. సుమారు 2 వందల మంది జనసేన పార్టీ అభిమానులు ఆన్ లైన్ పేమెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కప్పిరెడ్డి సూర్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక స్వేచ్ఛను హరించే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవు

### కర్నూలు ఈనాడు కార్యాలయంపై దాడికి ఏపీయూడబ్ల్యూజే నిరసన

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడి పత్రికా స్వేచ్ఛను హరించాలనే ఆలోచన ఉన్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్( ఏపీయూడబ్ల్యూజే ) నాయకులు హెచ్చరించారు. రాప్తాడు ఫోటో జర్నలిస్ట్ పై పాశవిక దాడికి పాల్పడిన, కర్నూలులో ఈనాడు కార్యాలయం పై రాళ్ల దాడికి ఒడిగట్టిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు.

గాంధీనగర్ ప్రెస్ క్లబ్ వద్ద బుధవారం ఉదయం ఏపీయూడబ్ల్యూజే అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనాడు కార్యాలయం పై దాడులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు, జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఇదే తరహాలో దాడులను కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ రెండు సంఘటనల్లో నిందితులను గుర్తించి తక్షణమే కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

యూనియన్ సీనియర్ నాయకుడు ఎస్కే బాబు మాట్లాడుతూ




జర్నలిస్టులపై దాడులు చేసే సంస్కృతి ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియాని కాపాడాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య వాదులందరిపై ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అర్బన్ అధ్యక్షుడు చావా రవి, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి డి. నాగరాజు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కర్, ఉపాధ్యక్షుడు సాంబశివరావు, నారాయణ, సామ్నా నగర అధ్యక్షుడు ఎం వి సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

# మూడో విజయం కోసం మోడీ సోపానాలు


## ఎన్నికల నగరా మోగించిన ప్రధాని

## 400 స్థానాలే లక్ష్యంగా అడుగులు

## దేశ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు



**2014 సార్వత్రిక ఎన్నికలలో పార్టీ యొక్క గొప్ప పునరాగమనానికి వేదికగా నిలిచిన గర్జనతో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి ... బిజెపి ప్రధాన మంత్రి అభ్యర్థి నరేంద్ర మోడీ స్టేడియంపైకి దిగారు. 'లాల్కర్ ర్యాలీ' నిర్వహణ సమయంలో ఇచ్చిన పిలుపు ఇప్పటికీ ప్రతిధ్వనించే ఒక స్పష్టమైన పిలుపుగానే బిజేపి శ్రేణులు చెప్తాయి. నాడు కేవలం ఓ వక్తగా కాకుండా గర్జించిన సింహంలా ఏడు దశాబ్దాలుగా జమ్మూ కాశ్మీర్ సమస్యలపై రాజకీయ వాక్చాతుర్యాన్ని పూర్వపు రాష్ట్ర చరిత్రలో అల్లిన భావోద్వేగాల ప్రసంగం అందరి మనసులు తాకింది. ఆసమయంలో ద అతని ప్రతి మాట తూటాల్లా అందరినీ తాకాయని చెప్పక తప్పదు. ప్రధానంగా మోడీ తన ప్రసంగంలో వివాదాస్పదమైన ఆర్టికల్ 370. పైనా వేర్పాటువాదానికి ఉత్ప్రేరకంగా దాని పాత్ర గురించి మాట్లాడటంలో పాటు భారతీయ ఐక్యత కోసం నిర్మూలించాల్సిన అవసరం ఉందంటూ తాము అధికారంలోకి రాగానే ఆర్టికల్ 370 రద్దు చేస్తామంటూ చేసిన. వాగ్దానం సాహసోపేతమైనది – మోడీ నాయకత్వంలో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధిస్తే, ఆర్టికల్ 370 చరిత్ర అవుతుందన్న నాటి ప్రసంగాల కల ఇప్పుడు నిజమై యావత్ దేశంతో ప్రతిధ్వనించే ప్రకటనగా ప్రతిధ్వనించడంతో పాటు 2024 సార్వత్రిక ఎన్నికలకు బిజేపి నేతృత్వంలోని ఎన్డిఏ కూటమికి ప్రధాన ఎన్నికల అస్త్రంగా మారిందనే చెప్పాలి. ఈ క్రమంలో దేశ మంతటా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ప్రధాని మోడి ఎన్నికల శంఖారావం పూరించినట్టే కనిపిస్తోంది. ఈ అంశాలపై సూర్య ప్రత్యేక కథనం ...**



మోడీ కథనం అక్కడితో ఆగలేదు. అతను జమ్మూ మరియు కాశ్మీర్లో నివసిస్తున్న వేలాది మంది పశ్చిమ పాకిస్తాన్ శరణార్థుల ఇబ్బందులను పరిశోధించాడు, అయినప్పటికీ ప్రాథమిక పౌరసత్వ హక్కులను నిరాకరించాడు. తమ వార్డు సభ్యులను ఎన్నుకోలేనప్పుడు, ప్రధానమంత్రిని ఎన్నుకునే వారి సామర్థ్యం యొక్క వ్యంగ్యం ఒక పదునైన హైలైట్. ఈ వివక్షకు స్వస్తి పలుకుతామని మోడీ ప్రతిజ్ఞ చేశారు, ఇది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. మోడీ ఉపన్యాసంలో పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదం పెద్దగా కనిపించింది. కేంద్రంలోని బలహీన ప్రభుత్వం ఈ దుస్థితిని చూసి కళ్లుమూసుకుని తిరుగుతోందని ఆరోపించారు. అతని ప్రకారం, పాకిస్తాన్కు ఒక గుణపాఠం నేర్పించడంలో పరిష్కారం ఉంది, ఇది సరిహద్దులో భవిష్యత్తులో జరిగే దుస్సాహసాలను నిరోధించే పాఠం. అని చెప్పాలి. జమ్మూ కాశ్మీర్లో కొన్ని ప్రభావవంతమైన కుటుంబాలు అధికారం చెలాయించే విషయం మోడీ పరిశీలన నుండి తప్పించుకోలేదు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నుంచి పంపిన నిధులను ఇకపై ఈ కుటుంబాలకు స్వాహా చేయబోమని శపథం చేశారు. జమ్మూ మరియు కాశ్మీర్ ప్రజలు తమ పురోగతికి కేటాయించిన వనరుల నుండి నేరుగా ప్రయోజనం పొందేలా చూడాలనే నిబద్ధత ఇది. ఒక దశాబ్దం కిందట రాజకీయ నేతగా ఇచ్చిన మోడీ హామీ ఆపై రెండో దఫా ప్రధానిగా కార్యరూపం దాచటం విశేషం . ఇదే అంశాన్ని ఇటీవల జమ్ము కాశ్మీలర్లో పర్యటించిన మోడీ అదే ఎంఎ స్టేడియంకు తిరిగి వచ్చి ఆర్టికల్ 370 మరియు 35 ఎ అబద్ధం రద్దు చేయబడిన విషయాన్ని గత కాంగ్రెస్ పాలకుల హయాంలో దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయబడిన విషయంతో పాటు ఈ ప్రాంతంలో అనేక ఏళ్లుగా నివశిస్తున్న పశ్చిమ పాకిస్థానీయులు మరియు వాల్మీకులకు సమాన పౌరులుగా చోటు దక్కించుకున్నారని ప్రకటించడం మరో విశేషం.

ఒకప్పుడు సర్జికల్ స్ట్రైక్స్ మరియు బాలాకోట్ వైమానిక దాడులతో సహా రెచ్చగొట్టే చర్యలకు గురైన అస్థిర నియంత్రణ రేఖ ఇప్పుడు కఠినమైన చర్యలతో ఇప్పుడు శాంతిని కలిగి ఉంది. ఇప్పుడు పనిచేయని హురియత్ కాన్ఫరెన్స్ ద్వారా వర్ణించబడిన వేర్పాటువాద సంస్థలు చాలా వరకు శిధిలమై పోయాయి. ఒకప్పుడు అశాంతికి చిహ్నమైన రాళ్లు రువ్వడం అనేది గతానికి సంబంధించిన అవశేషాలుగానే మిగిలి పోయాయి. ఉగ్రవాదం కారణంగా పౌరులు మరియు భద్రతా దళాల హత్యలు 75 శాతానికి పైగా తగ్గాయనటంలో సందేహం లేదు.

### లబ్ధిదారులతో ప్రధాని మోదీ సంభాషణ..

జమ్మూ కాశ్మీర్లో రూ. 32,000 కోట్ల విలువైన విద్య, రైల్వే, విమానయానం, రోడ్డు రంగాలకు సంబంధించిన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. జమ్మూ నుంచి ప్రధాని దేశవ్యాప్తంగా రూ. 13,500 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు.. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ), సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నాయి. అంతేకాకుండా.. జమ్మూ కాశ్మీర్లో కొత్తగా రిక్రూట్ అయిన సుమారు 1,500 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ లెటర్లను పంపిణీ చేశారు.




వికసిత్ భారత్, వికసిత్ జమ్మూ కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాల లబ్ధిదారులతో కూడా సంభాషించారు. మోదీ ప్రారంభించిన రైల్వే ప్రాజెక్టులలో బనిహాల్-ఖరీ-సంబర్-సంగల్దాన్ (48 కి.మీ) మధ్య రైల్వే లైన్, కొత్తగా విద్యుద్దీకరించిన బారాముల్లా-శ్రీనగర్-బనిహాల్-సంగల్దన్ సెక్షన్ (185.66 కి.మీ) ఉన్నాయి. లోయలో తొలి ఎలక్ట్రిక్ రైలును, సంగల్దాన్, బారాముల్లా స్టేషన్ల మధ్య రైలు సర్వీసును ఆయన పచ్చాజెండా ఊపి ప్రారంభించారు. బనిహాల్-ఖరీ-సంబర్-సంగల్దాన్ సెక్షన్ను ప్రారంభించడం చాలా ముఖ్యమైనది. ఇది ప్రయాణీకులకు మెరుగైన రైడ్ అనుభూతిని అందించే మార్గం పొడవునా బ్యాలస్ట్ లెస్ ట్రాక్ వినియోగాన్ని కలిగి ఉంటుంది.

బారాముల్లా- శ్రీనగర్- సంగల్దాన్ మార్గంలో రెండు విద్యుత్ రైళ్లకూ జమ్మూ నుంచి వర్చువల్గా పచ్చజెండా ఊపి ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇక కాశ్మీర్ లోయలో ఎలక్ట్రిక్ రైళ్లను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఉధంపుర్- శ్రీనగర్- బారాముల్లా రైల్ లింక్లో 11 టన్నెల్లు ఉండగా.. ఈ టీ-50 రైలు సొరంగం అత్యంత పొడవైంది కావడం గమనార్హం. అయితే ఈ సొరంగం నిర్మాణ పనులు 2010 లో ప్రారంభమయ్యాయి. అప్పటి యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ టన్నెల్ పనులు పూర్తయ్యేందుకు 14 సంవత్సరాలు పట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అత్యవసర పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకు -50 టన్నెల్కు సమాంతరంగా ఒక ఎస్కేప్




టన్నెల్ నిర్మించినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సొరంగం లోపల అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ 12.77 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ టన్నెల్లో ప్రతీ 375 మీటర్ల వద్ద ఎస్కేప్ టన్నెల్కు కనెక్టింగ్ పాస్ నిర్మించినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు.

ఈ టీ-50 రైల్వే టన్నెల్లో ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే అందులోని ప్రయాణికులు ఎస్కేప్ టన్నెల్ ద్వారా బయటికి వచ్చి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటపడవచ్చని రైల్వే అధికారులు వివరించారు. ఇక అగ్ని ప్రమాదాలు సంభవించినవుడు వెంటనే మంటలను ఆర్పేందుకు సొరంగానికి రెండు వైపులా వాటర్ పైప్లు కూడా ఏర్పాటు చేశారు. టన్నెల్ లోపల ప్రతీ 375 మీటర్లకు ఒక ఓపెనింగ్ వాల్వ్ను అమర్చారు.

బనిహాల్-సంగల్దాన్ సెక్షన్ ప్రారంభమైతే కాశ్మీర్ లోయ నుంచి కన్యాకుమారి వరకు రైలును నడపాలనే ఆశయానికి బాటలు వేసినట్లు అవుతుందని ఉత్తర రైల్వే జోన్ అధికారులు వెల్లడించారు. ఈ ఉదంపూర్ ఉదంపూర్- శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును రూ.41 వేల కోట్లతో చేపట్టారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం పొడవు 272 కిలోమీటర్లు కాగా.. ప్రస్తుతం బారాముల్లా- సంగల్దాన్, ఉధంపుర్-కాత్రా సెక్షన్ల మధ్య రైలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. కాత్రా-సంగల్దాన్ల మధ్య 63 కిలోమీటర్ల మేర పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జి అయిన చీనాబ్ వంతెన, దేశంలో తొలి తీగల రైలు వంతెన అంజీఖాడ్ ఈ మార్గంలోనే ఉండటం మరో విశేషం.

### దేశ మంతటా వరుస అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

భారతదేశం పొడవైన రవాణా సొరంగం టి-50 (12.77 కిమీ) ఖరీ, సుంబెర్ మధ్య భాగంలో ఉంది. రైల్వే ప్రాజెక్టులు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, పర్యావరణ సుస్థిరతను నిర్ధారించడానికి, ప్రాంతం యొక్క మొత్తం ఆర్థిక అభివృద్ధికి ఊతమిస్తాయని భావిస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల కోసం దాదాపు రూ.13,500 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టులో ఐఐటి భిలాయ్, ఐఐటి తిరుపతి, ఐఐటి జమ్మూ, ఐఐటిడిఎం కాంచీపురం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ (ఐఐఎస్), అగర్తల (త్రిపుర), కాన్పూర్లో ఉన్న అధునాతన సాంకేతికతలపై మార్గదర్శక నైపుణ్యాల శిక్షణా సంస్థ, దేవప్రయాగ్ (ఉత్తరాఖండ్)లోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయ క్యాంపస్లు ఉన్నాయి. దేశంలోని మూడు కొత్త ఐఐఎంలు.. ఐఐఎం జమ్ము, ఐఐఎం బోధ్ గయా, ఐఐఎం విశాఖపట్నం, కేంద్రీయ విద్యాలయాలకు (కెవిలు) 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా కొత్త జవహర్ నవోదయ విద్యాలయాలు (జెఎన్వి) భవనాల కోసం 13 కొత్త భవనాలను కూడా ఆయన ప్రారంభించారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలకు సమగ్రమైన, నాణ్యమైన, సంపూర్ణమైన తృతీయ-సంరక్షణ ఆరోగ్య సేవలను అందించడానికి తన ప్రభుత్వ ప్రయత్నాలలో భాగంగా, ప్రధాని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్), విజయపూర్ (సాంబా), జమ్మూ భవనాలను కూడా ప్రారంభించారు.

ఫిబ్రవరి 2019లో ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వ ప్రధాన్ మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద స్థాపించారు. 1,660 కోట్ల వ్యయంతో 227 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఆసుపత్రిలో 720 పడకలు, 125 సీట్లతో మెడికల్ కాలేజీ, 60 సీట్లతో నర్సింగ్ కాలేజీ, 30 పడకలతో ఆయుష్ బ్లాక్, రెసిడెన్షియల్ అకామిడేషన్ ఉన్నాయి. అధ్యాపకులు, సిబ్బందికి, యుజి, పిజి విద్యార్థులకు హాస్టల్ వసతి, ఇతర సౌకర్యాలతో పాటు షాపింగ్ కాంప్లెక్స్, ఇతర ప్రాజెక్టులతో పాటు జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి మోదీ శంకుస్థాపన చేశారు. 40,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, కొత్త టెర్మినల్ భవనంలో రద్దీ సమయాల్లో సుమారు 2,000 మంది ప్రయాణికులకు సేవలు అందించే ఆధునిక సౌకర్యాలు ఉంటాయి. ఢిల్లీ-అమృతసర్-కత్రా ఎక్స్ప్రెస్వే రెండు స్ట్రెచ్లు (44.22 కి.మీ) జమ్మూని కత్రాకు కలిపే, శ్రీనగర్ రింగ్ రోడ్డు నాలుగు-లేనింగ్ కోసం దశ-రెండవ దశలతో సహా ముఖ్యమైన రహదారి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు.

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

### అత్యంత పొడవైన రైల్వే సొరంగ మార్గం



మన దేశంలోనే అత్యంత పొడవైన రైల్వే సొరంగ మార్గం జమ్మూలో ప్రారంభం అయింది. ప్రధాని నరేంద్ర మోదీ.. ఈ రైల్వే టన్నెల్ను ప్రారంభించారు. ఈ టన్నెల్ జమ్మూ కాశ్మీర్లో అందుబాటులోకి వచ్చింది. ఉధంపుర్- శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 48.1 కిలోమీటర్ల పొడవైన బనిహాల్- ఖడీ-సుంబడ్-సంగల్దాన్ సెక్షన్లో ఈ సొరంగం ఉంది. ఈ మార్గం లోనే ఖడీ-సుంబడ్ల మధ్య ఈ టీ-50 సొరంగం ఉంటుంది. ఈ టీ-50 రైల్వే టన్నెల్ పొడవు 12.77 కిలోమీటర్ల పొడవు ఉంది.

### జమ్మూ కశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి



2014తో పోలిస్తే కశ్మీర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్ లోని వివిధ ప్రాంతాల ప్రజలతో వీడియో కాన్ఫరెన్స్లో ముచ్చటించారు. విద్యా , వైద్య రంగాల్లో జమ్ముకశ్మీర్కు కేంద్రం పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 15000 మందికి జాబ్ సర్టిఫికేట్లను అందజేయడంతో పాటు.. వారందరినీ అభినందించారు. జమ్ముకశ్మీర్ యువత ఆకాంక్షలను తమ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందన్నారు మోదీ. జమ్ముకశ్మీర్లో ఉగ్ర వాదం తగ్గుముఖం పట్టిందన్నారు. అవినీతిని , వారసత్వ రాజకీయాలను జమ్ముక శ్మీర్ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు మోదీ. ఆర్టికల్ 370 జమ్ముకశ్మీర్ అభివృద్ధికి అడ్డంకి గా ఉందన్నారు మోదీ. అందుకే ఆర్టికల్ 370ని రద్దు చేసినట్టు తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందని మోదీ తెలిపారు. వనేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న జమ్మూకాశ్మీర్ వైపు ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది. గతంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఆర్టికల్ 370 అతిపెద్ద అడ్డంకిగా ఉండేది. రాజ్యాంగపరమైన నిబంధనల కారణంగా ఈ ప్రాంతం సమగ్ర అభివృద్ధికి నోచుకోలేకపోయింది. అందుకే ఈ అడ్డంకిని బీజేపీ ప్రభుత్వం తొలగించింది అని మోదీ తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుకు గుర్తుగా వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని 370 సీట్లలో గెలిపించాలని దేశ ప్రజలను కోరారు. వచ్చే లోక్సభ ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమన్నధీమా వ్యక్తం చేసారు.



## బజ్‌బాల్ వర్కౌట్ కాదు.. విమానం ఎక్కేయడం బెటర్

ఇంగ్లండ్ బజ్బాల్ బ్యాటింగ్ అప్రోచ్పై టీమిండియా దిగ్గజ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ విమర్శలు గుప్పించాడు. టెస్టో బజ్బాల్ అప్రోచ్ ఎప్పటికీ వర్కౌటవ్వదని చెప్పాడు. పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేయకుండా.. ప్రతీ బంతిని బాదుతామంటే కుదురదన్నాడు. భారత్తో జరుగుతున్న ఐదు టెస్ట సిరీస్లో శుభారంభం చేసిన ఇంగ్లండ్.. తర్వాతి రెండు మ్యాచ్లో దారుణంగా విఫలమైంది.రాంచీ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నాలుగో టెస్టో విజయం సాధిస్తేనే ఇంగ్లండ్ సిరీస్ రేసులో నిలుస్తోంది. ఇంగ్లండ్ బజ్బాల్ అప్రోచ్పై స్పందించిన శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'తొలి టెస్టో భారత్ ఓడినా.. అద్భుతంగా పుంజుకుంది. ఇంగ్లండ్ మాత్రం ఈ సిరీస్లో పుంజుకోలేదు. వారికి విమానం దొరికితే ఇంగ్లండ్ వెళ్లిపోవడం ఉత్తమం. చివరి రెండు టెస్టోనూ బజ్ బాల్ వ్యూహంతో బరిలోకి దిగితే ఇంగ్లండ్కు ఓటమి తప్పదు. ఇక బజ్ బాల్ వ్యూహం వారు ప్రచారం చేసినంత అయితే లేదు. యాషెస్లోనూ ఫలితం రాలేదు. నిజాయితీగా చెప్పాలంటే టెస్ట్ క్రికెట్లో ఈ బజ్బాల్ వ్యూహం పనికిరాదు. దూకుడుగా ఆడటం కంటే పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేయడం నేర్చుకోవాలి.అలాగే బౌలింగ్ ఎలా చేయాలనేదీ కూడా కీలకం. మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ బాగానే బ్యాటింగ్ చేసింది. కానీ ఆ తర్వాత దూకుడుగా ఆడే క్రమంలో వరుసగా వికెట్లు కోల్పోయింది. దూకుడుగా ఆడే బ్రెండన్ మెక్కల్లమ్, బెన్ స్టోక్స్కు మాత్రమే బజ్ బాల్ అప్రోచ్ వర్కౌట్ అవుతుంది. ప్రతీ ఒక్కరు దూకుడుగానే ఆడాలంటే కుదురదు. సహజసిద్ధమైన ఆటనే ఆడాలి.'అని కృష్ణమాచారి శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు.

రాజ్కోట్ టెస్టో దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. జోరూట్ చెత్త షాట్తో మూల్యం చెల్లించుకుంది. బుమ్రా బౌలింగ్లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయిన జో రూట్ క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు.

# టైతో తెలుగు టైటాన్స్ బైబై..!




ప్రో కబడ్డీ లీగ్ పదో సీజన్లో తమ ఆఖరి మ్యాచ్ను తెలుగు టైటాన్స్ 'టై'తో ముగించింది. పంచకుల వేదికగా మంగళవారం యు ముంబాతో జరిగిన ఉత్కంఠ భరిత మ్యాచ్లో 45-45తో తెలుగు టైటాన్స్ స్కోరును సమం చేసింది. ఈ సీజన్లో తెలుగు టైటాన్స్ పూర్తిగా నిరాశపరిచింది. కేవలం 21 పాయింట్లతో సీజన్ను ముగించింది. 22 మ్యాచ్లు ఆడిన టైటాన్స్ కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించింది. 19 మ్యాచ్లో ఓడి పాయింట్ల టేబుల్లో అట్టడుగున నిలిచింది.అయితే ఆఖరి మ్యాచ్లో తెలుగు టైటాన్స్ గొప్పగా పోరాడింది. ఓదార్పు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నించింది. మ్యాచ్ ఆద్యంతం యు ముంబా, తెలుగు టైటాన్స్ నువ్వానేనా అన్నట్లుగా పోటీపడ్డాయి. తొలి అర్ధభాగంలో ఇరు జట్లు 19-19 స్కోరుతో సమంగా నిలిచాయి. ముంబా జట్టు రైడింగ్, ట్యాకిల్లో సమానంగా పాయింట్లు సాధించగా, మన జట్టు రైడింగ్లో ఎక్కువగా పాయింట్లు కొల్లగొట్టింది. సాధించిన 19 పాయింట్లలో 11 పాయింట్లు రైడర్లే తీసుకువచ్చారు. అంతేగాక యుముంబాను ఒక్కసారి ఆలౌట్ చేశారు.

సెకండ్ హాఫ్లో పాయింట్లు పోటెత్తాయి. ఇరు జట్లు చెరో రెండు సార్లు ఆలౌటయ్యాయి. అయితే ఓ దశలో తెలుగు టైటాన్స్ మరోసారి ఓటమి దిశగా సాగింది. కానీ కెప్టెన్ పవన్ సెహ్రావత్ మరోసారి వీరోచిత పోరాటం చేశాడు. ఆఖరి రైడ్లలో మల్టిపుల్ పాయింట్లు సాధించాడు. టైటాన్స్ జట్టులో పవన్ సెహ్రావత్ 14 పాయింట్లు, రాబిన్ చౌదరి ఆరు పాయింట్లతో రాణించారు.యు ముంబా జట్టులో అమిర్ మహమ్మద్ 11 పాయింట్లు, గుమాన్ సింగ్ 8 పాయింట్లు సాధించారు.కాగా, ఇవాళ చివరి రౌండ్ లీగ్ మ్యాచ్లు జరగనున్నాయి. పంచకుల వేదికగా రాత్రి 8 గంటలకు పుణెరి పల్టాన్తో యూపీ యోధాస్, రాత్రి 9 గంటలకు హర్యానా స్టీలర్స్తో బెంగళూరు బుల్స్ తలపడనున్నాయి. ఫిబ్రవరి 26 నుంచి నాకౌట్ మ్యాచ్లు ప్రారంభం కానున్నాయి. తొలుత ఎలిమినేటర్-1,2 మ్యాచ్లు జరుగుతాయి. అనంతరం ఫిబ్రవరి 28 నుంచి సెమీఫైనల్స్, మార్చి 1న ఫైనల్ జరగనున్నాయి. జైపుర్ పింక్ పాంథర్స్, పుణెరి పల్టాన్, గుజరాత్ జెయింట్స్, దబాంగ్ ఢిల్లీ, హర్యానా స్టీలర్స్, పట్నా పైరేట్స్ ప్లేఆఫ్స్కు అర్హత సాధించిన విషయం తెలిసిందే.

## ఇక అంతులేని ఆనందాలు..
## విరుష్క దంపతులకు శుభాకాంక్షలు



- బాబుకు జన్మనిచ్చిన కోహ్లి-అనుష్క దంపతులు
- ప్రపంచం నలుమూలల నుంచి శుభాకాంక్షలు
- మీ ప్రపంచాన్ని అంతులేని ఆనందం, నవ్వులతో నింపుతాడంటూ సచిన్ అభినందనలు

తమకు రెండో సంతానంగా అబ్బాయి పుట్టినట్టు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, అనుష్క దంపతులు నిన్న ప్రకటించారు. ఫిబ్రవరి 15నే బాబు జన్మించినట్టు తెలిపారు. వారికి ఇప్పటికే మూడేళ్ల వామిక ఉంది. ఇప్పుడా కుటుంబంలోకి అకాయ్ వచ్చి చేరాడు. కోహ్లి ఆ ప్రకటన చేయడంతోనే ప్రపంచం నలుమూలల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అనుష్క-విరాట్ కోహ్లికి అభినందనలు. ఆర్సీబీ కుటుంబంలోని అతి పిన్న వయస్కుడైన అకాయ్కు పెద్ద స్వాగతం. ఇది చాలా సంతోషకరమైన వార్త. దేశం ఈ రాత్రి హాయిగా నిద్రపోతుంది అని ఐపీఎల్లో కోహ్లి ప్రాతినిధ్యం వహిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒక పోస్టులో పేర్కొంది. కింగ్ కోహ్లి నుంచి ప్రిన్స్ కోహ్లి వరకు.. కొత్త అధ్యాయం ప్రారంభమైంది. కోహ్లి కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు అని పంజాబ్ కింగ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అందమైన కుటుంబంలోకి అమూల్యమైన అకాయ్ వచ్చి చేరినందుకు విరాట్, అనుష్కకు అభినందనలు. ఆ పేరే గదిని వెలుగులతో నింపేస్తుంది. అకాయ్ మీ ప్రపంచాన్ని అంతులేని ఆనందం, నవ్వులతో నింపుతాడు. లిటిల్ చాంప్కు ఈ ప్రపంచంలోకి స్వాగతం అని సచిన్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేసారు.

జనవరిలో కేప్టౌన్లో సౌతాఫ్రికాతో జరిగిన రెండో టెస్టు తర్వాత కోహ్లి జట్టుకు దూరమయ్యాడు. ఆ టెస్టులో ఇండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కోహ్లి ఆ మ్యాచ్లో 46, 12 పరుగులు చేశాడు. ప్రస్తుతం ఇంగ్లండ్తో స్వదేశంలో జరుగుతున్న ఐదు మ్యాచ్ల టెస్టు సిరీస్కు కోహ్లి దూరంగా ఉన్నాడు. ఇది పలు ఊహాగానాలకు కారణమైంది. కోహ్లి దంపతులు రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్నారంటూ జోరుగా పుకార్లు షికారు చేశాయి. అయితే వాటిపై విరుష్క దంపతులు స్పందించలేదు. ఇప్పుడు అకాయ్ జన్మించినట్టు ప్రకటించి ఊహాగానాలకు ఫుల్స్టాప్ పెట్టారు.

# ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టుకు జట్టుని ప్రకటించిన బీసీసీఐ

- 4వ టెస్టుకు బుమ్రాకు విశ్రాంతి ఇచ్చిన సెలక్టర్లు
- కేఎల్ రాహుల్ కూడా ఆడడం లేదని బీసీసీఐ ప్రకటన
- రాజ్‌కోట్ టెస్టుకు దూరమైన ముకేశ్ కుమార్‌కు చోటు




భారత్ - ఇంగ్లండ్ మధ్య 5 మ్యాచ్ల టెస్ట్ సిరీస్లో అత్యంత కీలకమైన నాలుగవ మ్యాచ్ శుక్రవారం నుంచి రాంచీ వేదికగా షురూ కానుంది. ముఖ్యమైన ఈ మ్యాచ్ కోసం భారత జట్టుని బీసీసీఐ ప్రకటించింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చింది. ఇప్పటివరకు ఆడిన అన్ని మ్యాచ్లకు అందుబాటులో ఉండడంతో బుమ్రాకు విరామం ఇచ్చినట్టు పేర్కొంది. ఇక బ్యాట్స్మెన్ కేఎల్ రాహుల్ కూడా నాలుగవ టెస్టు ఆడడంలేదని తెలిపింది. ధర్మశాల వేదికగా జరగనున్న చివరి మ్యాచ్లో కేఎల్ రాహుల్ ఆడడం అతడి ఫిట్నెస్కు లోబడి ఉంటుందని తెలిపింది. కాగా రాజ్కోట్ టెస్టుకు దూరంగా ఉన్న పేసర్ ముకేశ్ కుమార్ ను రాంచీ టెస్టుకి ఎంపిక చేసింది.

**టీమిండియా జట్టు ఇదే..**

రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), కేఎస్ భరత్ (వికెట్ కీపర్), దేవ్దత్ పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, ఆకాశ్ దీప్.

కాగా నాలుగవ టెస్ట్ మ్యాచ్లో బుమ్రా అందుబాటులో లేకపోవడం కాస్త మైనస్గా భావించాలి. మంచి ఫామ్లో ఉన్న బుమ్రా ఈ సిరీస్లో ఇప్పటివరకు అత్యధికంగా 17 వికెట్లు తీశాడు. వైజాగ్ వేదికగా జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్లో ఒంటి చేత్తో జట్టుని గెలిపించాడు.

## ఎవరి ఏరియాకి వచ్చి
## ఎవరికి సీన్ చూపిస్తున్నారు?



భారత్లో ఇంగ్లండ్ బజ్బాల్ పనిచేయదని, ఇక్కడ పరిస్థితులు సహకరించవని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. ఇంగ్లండ్తో జరుగుతున్న అయిదు టెస్టుల సిరీస్లో భారత్ 2-1తో ఆధిక్యంలో నిలిచిన సంగతి తెలిసిందే. రాజ్కోట్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమిండియా 434 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. భారత టెస్టు చరిత్రలో పరుగుల పరంగా ఇదే రికార్డు విజయం.కాగా, ఫిబ్రవరి 23 నుంచి రాంచీ వేదికగా నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో గంగూలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. డబుల్ సెంచరీ హీరో యశస్వీ జైస్వాల్, అరంగేట్రంలోనే అదరగొట్టిన సర్ఫరాజ్ ఖాన్ను కొనియాడాడు. స్టార్ ఆటగాళ్లు లేకుండానే టీమిండియా సత్తాచాటుతుందని అన్నాడు. "యశస్వీ జైస్వాల్ మంచి ఆటగాడు. క్రికెట్లో అన్ని ఫార్మాట్లలో సత్తాచాటే సామర్థ్యం అతడికి ఉంది. సర్ఫరాజ్ ఖాన్ గొప్పగా ప్రారంభించాడు. ఇక అతడు విదేశాల్లో కూడా పరుగులు చేస్తూ సత్తాచాటాలి. వర్ధమాన క్రికెటర్లకు సర్ఫరాజ్ ఓ మంచి ఉదాహరణ. నిలకడగా పరుగులు సాధిస్తే అవకాశాలు పొందవచ్చని నిరూపించాడు""ఇక బజ్బాల్ విషయానికొస్తే అది మంచిదే. కానీ భారత్లో బజ్బాల్తో ఇంగ్లండ్ విజయవంతం కాలేదు. ఇక్కడ పరిస్థితులు కఠినంగా ఉంటాయి. భారత్ సిరీస్ ఓడిపోతే ఇక్కడ పెద్ద ఆశ్చర్యం. విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్ లేకుండా టీమిండియా ఆడుతోంది. యువ ప్లేయర్లు జట్టులో ఉన్నారు. అయినప్పటికీ ఇంగ్లండ్ కష్టంగా పోరాడుతోంది. భారత్ జట్టు ఎంతో విశ్వాసంతో కనిపిస్తోంది. టెస్టు మధ్యలో అశ్విన్కు అనుమతి ఇచ్చారు. అయినా అదరగొట్టారు. ఈ జట్టు ఎంతో ఉత్సాహంగా కనిపిస్తోంది" అని గంగూలీ అన్నాడు.వ్యక్తిగత కారణాలతో మూడో టెస్టులో మూడో రోజు అశ్విన్ ఆటకు దూరమైన విషయం తెలిసిందే. అశ్విన్ లేనప్పటికీ మిగిలిన బౌలర్లు గొప్పగా ఆడారు. నాలుగో రోజు ఆటలో రెండో సెషన్కు అశ్విన్ తిరిగి అందుబాటులోకి వచ్చాడు. మరోవైపు కోహ్లి సిరీస్ మొత్తానికి, కేఎల్ రాహుల్ రెండు, మూడు, నాలుగు టెస్టులకు దూరమైన విషయం తెలిసిందే. ఫిట్నెస్ సాధించి ఆఖరి టెస్టుకు అందుబాటులో ఉండాలని రాహుల్ ప్రయత్నిస్తున్నాడు.

# నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వనున్న రాంచీ మైదానంలో రికార్డులు




భారత్, ఇంగ్లండ్ మధ్య 5 టెస్టుల సిరీస్లో భాగంగా అత్యంత కీలకమైన నాలుగవ టెస్ట్ మ్యాచ్ రాంచీలోని జేఎస్సీఏ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్ వేదికగా జరగనుంది. శుక్రవారం నుంచి ఈ మ్యాచ్ మొదలుకానుంది. ఈ సిరీస్లో ఇప్పటికి మూడు మ్యాచ్లు జరగగా 2-1 తేడాతో భారత్ ఆధిక్యంలో ఉంది. అందుకే నాలుగవది అత్యంత కీలకం కానుంది. ఈ మ్యాచ్లో టీమిండియా గెలిస్తే మరో మ్యాచ్ మిగిలివుండగానే 3-1 తేడాతో సిరీస్ను కైవశం చేసుకుంటుంది. అదే ఇంగ్లండ్ గెలిస్తే 2-2తో సిరీస్ సమం అవుతుంది. ఒకవేళ మ్యాచ్ డ్రా అయితే భారత్ ఆధిక్యం కొనసాగనుంది. మ్యాచ్కు సమీకరణాల నేపథ్యంలో రాంచీలో టీమిండియా ట్రాక్ రికార్డు ఏ విధంగా ఉందనేది ఆసక్తికరంగా మారింది.

ఇక రాంచీలో భారత్, ఇంగ్లండ్ మధ్య జరగనున్నది మొత్తం మీద చూస్తే మూడవ టెస్ట్ మ్యాచ్ కానుంది. అంతకుముందు రాంచీ మైదానంలో కేవలం రెండు మ్యాచ్లు మాత్రమే జరిగాయి. ఈ రెండింట్లో ఒక మ్యాచ్లో భారత్ గెలవగా.. మరో మ్యాచ్ డ్రా అయ్యింది. 2017లో ఇండియా-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్ డ్రా అయ్యింది. 2019లో ఇదే మైదానంలో దక్షిణాఫ్రికాపై భారత్ 202 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. దీనిని బట్టి చూస్తే రాంచీ మైదానంలో టీమిండియా గణాంకాలు సానుకూలంగానే ఉన్నాయని చెప్పాలి.కాగా రాజ్కోట్లోని నిరంజన్ షా స్టేడియంలో జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్లో టీమిండియా చారిత్రాత్మక విజయం సాధించిన విషయం తెలిసిందే. ఏకంగా 434 పరుగుల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించింది. మొదటి ఇన్నింగ్స్లో సెంచరీతో పాటు రెండవ ఇన్నింగ్స్ లో 5 వికెట్లు తీసిన రవీంద్ర జడేజాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కిన విషయం తెలిసిందే.

## గంభీర్ గొడవతోనే కోల్పోయా
## అయిపోతావ్ అని బెదిరించి!



ఇటీవల క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించిన మనోజ్ తివారీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ వల్లే తన కెరీర్ నాశనమైనందని పేర్కొన్న తివారీ తాజాగా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ గురించి కీలక విషయాలు మాట్లాడాడు. ఐపీఎల్లో కోల్కతా నైట్ రైడర్స్తో తన కాంట్రాక్టు తొందరగా ముగియడానికి గంభీర్ కారణమని మనోజ్ తివారీ ఆరోపించాడు. గంభీర్తో గొడవ జరగకపోతే తన కాంట్రాక్టును మరి కొన్నాళ్లు పొడగించేవారని అన్నాడు."ఐపీఎల్లో కోల్కతా నైట్ రైడర్స్ జట్టులో ఉన్నప్పుడు డ్రెస్సింగ్ రూమ్లో గంభీర్తో పెద్ద గొడవ జరిగింది. అయితే ఆ విషయం వెలుగులోకి రాలేదు. 2012లో కేకేఆర్ ఛాంపియన్గా నిలిచింది. 2013లో గంభీర్తో గొడవ జరగకపోతే మరో రెండు నుంచి మూడు ఏళ్లు ఆడేవాడిని. అంటే నా కాంట్రాక్ట్ మరికొంత కొనసాగి నాకు పెద్ద మొత్తంలో డబ్బు వచ్చేది. బ్యాంక్ బ్యాలెన్స్ పెరిగేవి" "కానీ అలా జరగలేదు. అయితే వీటి గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. గంభీర్తో గొడవ జరిగినప్పుడు అతడు 'బయట చూసుకుందాం.. ఈ రోజు నువ్వు అయిపోతావ్' అంటూ వార్నింగ్ ఇచ్చాడు. దానికి నేను.. ఓకే అంటూ నవ్వుతూ బదులిచ్చా. అవన్నీ పరిణితిలేనితనం వల్ల వచ్చిన గొడవలు" అని మనోజ్ తివారీ పేర్కొన్నాడు. కేకేఆర్ తరఫున 2010 నుంచి 2013 వరకు మనోజ్ తివారీ ప్రాతినిధ్యం వహించాడు. 2012 ఛాంపియన్గా నిలిచిన కేకేఆర్ జట్టులో కీలక సభ్యుడిగా ఉన్నాడు. అంతకుముందు ఢిల్లీ ఫ్రాంచైజీ తరఫున ఆడాడు.అయితే ఢిల్లీ తుదిజట్టు ఎంపిక చూసి విసుగుచెందానని తివారీ పేర్కొన్నాడు.

# నరాలు తెగే ఉత్కంఠ.. ఆఖరి బంతికి ఛేజింగ్



వెల్లింగ్టన్ వేదికగా పరుగుల వరద పారిన తొలి టీ20 మ్యాచ్లో న్యూజిలాండ్పై ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టిమ్ డేవిడ్ (31★; 10 బంతుల్లో) విధ్వంసకర బ్యాటింగ్తో ఆసీస్ ఆఖరి బంతికి గెలిచింది. నరాలు తెగే ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 215 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర(68; 35 బంతుల్లో), కాన్వే (63; 46 బంతుల్లో) అర్ధశతకాలతో సత్తాచాటారు.ఆది నుంచే న్యూజిలాండ్ దూకుడుగా ఆడింది. ఓపెనర్లు ఫిన్ అలెన్ (32; 17 బంతుల్లో), కాన్వే తొలి వికెట్కు 32 బంతుల్లో 61 పరుగులు చేశారు. అలెన్ను స్టార్క్ ఔట్ చేయడంతో వీరిద్దరి భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన రచిన్.. కాన్వేతో కలిసి స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. అయితే రచిన్ తొలుత నిదానంగా ఆడాడు. 14 బంతుల్లో 16 పరుగులే చేసిన రచిన్ ఆ తర్వాత ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తాను ఎదుర్కొన్న చివరి 19 బంతుల్లో 54 పరుగులు చేశాడు. ఆఖర్లో గ్లెన్ ఫిలిప్స్ (19; 10 బంతుల్లో), చాప్మన్ (18; 13 బంతుల్లో) పరుగులు చేశారు. అనంతరం ఛేదనకు వచ్చిన ఆస్ట్రేలియా ఆదిలోనే వికెట్ కోల్పోయింది. ట్రేవిస్ హెడ్ (24; 15 బంతుల్లో)ను నాలుగో ఓవర్లో మిల్నీ బోల్తాకొట్టించాడు. వన్డౌన్లో వచ్చిన మిచెల్ మార్ష్ (72★; 44 బంతుల్లో) ఆఖరి వరకు క్రీజులో నిలిచాడు. కీలక భాగస్వామ్యాలను నెలకొల్పుతూ కొండతం లక్ష్యాన్ని కరిగించాడు. అతడికి తోడుగా డేవిడ్ వార్నర్ (32; 20 బంతుల్లో), గ్లెన్ మాక్స్వెల్ (25; 11 బంతుల్లో), జోస్ ఇంగ్లిస్ (20; 20 బంతుల్లో) బ్యాటును ఝుళిపించారు.

అయితే ఆసీస్ విజయానికి ఆఖరి రెండు ఓవర్లలో 35 పరుగులు అవసరమయ్యాయి. అప్పుడే టిమ్ డేవిడ్ తన ఊచకోత మొదలుపెట్టాడు. మిల్నీ వేసిన 19వ ఓవర్లో వరుసగా ఫోర్, రెండు సిక్సర్లు బాదాడు. ఆ ఓవర్లో 19 పరుగులు వచ్చాయి. దీంతో గెలుపు సమీకరణం చివరి ఆరు బంతుల్లో 16 పరుగులుగా మారింది. సౌథి తొలి మూడు బంతుల్లో 4 పరుగులే ఇచ్చాడు. కానీ డేవిడ్ నాలుగో బంతిని సిక్సర్గా మలిచాడు. అయిదో బంతికి ఎక్స్ట్రా కవర్ మీదుగా రెండు పరుగులు తీశాడు. ఇక ఆఖరి బంతికి నాలుగు పరుగులు అవసరమవ్వగా కౌ కార్నర్ మీదుగా బౌండరీ సాధించి జట్టును గెలిపించాడు.

## వరుణ్‌తేజ్ ముఖ్య అతిథిగా మస్తు షేడ్స్ వున్నాయ్ రా



ఈ నగరానికి ఏమైంది, మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్ చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాందించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం. అయితే తాజాగా ఈ నగరానికి ఏమైంది చిత్రంలో అతని పాపులర్ డైలాగ్ అయిన మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా టైటిల్‌తోనే అభినవ్ హీరోగా ఓ చిత్రం రూపొందుతుంది. వైశాలి రాజ్ హీరోయిన్. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకపంపై తిరుపతి రావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 23న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. మంగళ వారం ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర బిగ్‌టికెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ మాట్లాడుతూ అభినవ్ తొలిసారిగా లీడ్ రోల్ చేస్తున్నాడు. విభిన్న పాత్రల ద్వారా ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాడు. ఈచిత్రంతో అభినవ్‌కి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. కంటెంట్‌ను నమ్మి చేసిన సినిమాలా అనిపిస్తుంది. టీమ్ అంతా కాన్ఫిడెంట్‌గా వున్నారు. అభినవ్‌లో నటన పరంగా మంచి షేడ్స్ వున్నాయి. చిత్రంలో అన్ని భావోద్వేగాలు వున్నాయని తెలిసింది. అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలని కోరుకుంటున్నాను. ఈ చిత్రం విజయం సాధించి చిత్ర దర్శక, నిర్మాతలకు కూడా మంచి బ్రేక్ రావాలని ఆశిస్తున్నాను అన్నారు. అభినవ్ గోమఠం మాట్లాడుతూ ఈ వేడుకకు వరుణ్తేజ్‌రావడం ఎంతో హ్యాపీగా వుంది. విభిన్న కథలను ఎంచుకుంటూ సక్సెస్‌ఫుల్‌గా కెరీర్‌ను కొనసాగిస్తున్న వరుణ్‌తేజ్ అంటే నాకు ఎంతో ఇష్టం. ఆయన ఈ వేడుకకు రావడం ఎంతో పాజిటివ్ వైబ్ వుంది. ఈ సినిమా కోసం టీమ్ అందరూ ఎంతో కష్టపడ్డారు. ఈ సినిమా నా కెరీర్‌లో ఎంతో స్పెషల్. ఈ సినిమా కోసం నా కెరీర్‌లో ఒడిదుడు కులు ఎదుర్కొన్నాను. ఈ సినిమాలో నటించడం లక్కీగా ఫీలవతున్నాను. ఈ కథ నచ్చి ఈ సినిమా చేశాను. నా సినిమా కంటెంట్ చూడండి. మీకు నచ్చితే సినిమా చూడండి. తప్పకుండా అందరి అభి మానంతో సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని అనుకుంటున్నాను అన్నారు.

## భూతద్ధం భాస్కర్ నారాయణ

### ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ ని పంచుతుంది



శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్ధం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి వురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అలరించిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెంచింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాతలు స్నేహాల్, శశిధర్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. 2014లో ష్మీహల్ అనే ఇండిపెండెంట్ సినిమా చేశాం. 2020లో 'నీతో' అనే సినిమా చేశాం. 2022 భూతద్ధం భాస్కర్ నారాయణ కథ విన్నాం. స్క్రిప్ట్ అద్భుతంగా అనిపించింది. సినిమాని ఎక్కడా రాజీపడకుండా మంచి క్యాలిటీతో నిర్మించాం. అవుట్ అవుట్ అద్భుతంగా వచ్చింది. టీజర్ ట్రైలర్ పాటలు చాలా మంచి బజ్ ని క్రియేట్ చేయడం ఆనందంగా వుంది. భూతద్ధం భాస్కర్ నారాయణ డిటెక్టివ్ థ్రిల్లర్. దర్శకుడు ఈ కథని చాలా కొత్తగా తీశారు. డిటెక్టివ్ కథని వురాణాలతో ముడిపెట్టిన విధానం ప్రేక్షకులకు చాలా థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. ఇందులో ఇన్వెస్ట్ గేషన్ చాలా ఆసక్తిగా వుంటుంది. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. ప్రేక్షకులకు ఖచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం వుంది. డిటెక్టివ్ పాత్రలో శివ కందుకూరి గారు అద్భుతంగా చేశారు. ఇందులో డిటెక్టివ్ రోల్ రెగ్యులర్ కి భిన్నంగా వుంటుంది. శివ కందుకూరి గారు ఈ పాత్రకు యాప్ట్. చాలా సహజంగా ఆ పాత్రలో ఒదిగిపోయారు. అలాగే హీరోయిన్ రాశి సింగ్ కూడా చాలా హార్డ్ వర్క్ చేసింది. తనకి చాలా మంచి ప్రతిభ వుంది. భూతద్ధం భాస్కర్ నారాయణ కథ చాలా కొత్తగా వుంటుంది. ఈ కథకు బడ్జెట్ కావాలి. మేము ముందు అనుకున్నదానికంటే ఎక్కువే అయ్యింది. అయితే కథకు కావలసినది సమకూర్చి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. సినిమా చాలా గ్రాండ్ గా వచ్చింది. బిజినెస్ పరంగా చాలా హ్యాపీగా వున్నాం. ఓవర్సిస్, ఓటీటీ బిజినెస్ క్లోజ్ అయ్యింది.

## ఫిబ్రవరి 23న 14డేస్ లవ్



సుప్రియ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై హరిబాబు దాసరి నిర్మాతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో..నాగరాజు బోడెం దర్శకత్వంలో నిర్మించిన యూత్ ఫుల్ అండ్ కుటుంబ కథా చిత్రం 14 డేస్ లవ్. అత్యధిక థియేటర్లలో విడుదల అవుతున్న ఈ చిత్రంలో మనోజ్ వుట్టూర్, చాందిని భాగవని హీరో హీరోయిన్లు గా నటించారు. రాజా రవీంద్ర, సనా సునూర్ కీలక పాత్రలు పోషించగా, అంజలి, ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు.. కుటుంబ విలువల్ని కాపాడే ప్రయత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది అన్న కోణంలో దర్శకుడు నాగరాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంప్రదాయ విలువ లున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 23న విడుదల అవుతుంది.

# కంగువ డబ్బింగ్ స్టార్ట్




నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ సినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ హీరోయిన్‌గా నటిస్తోన్న 'కంగువ'లో బాబీ డియోల్ కీ రోల్ ప్లే చేస్తున్నారు. తాజాగా 'కంగువ' సినిమాకు సంబంధించిన డబ్బింగ్ వర్క్స్ స్టార్ట్ చేశారు హీరో సూర్య. డబ్బింగ్ వర్క్స్ జరుగుతున్న అద్నాన్ ఆర్ట్స్ స్టూడియోస్ లో హీరో సూర్యతో డైరెక్టర్ శివ, ఇతర టెక్నీషియన్స్ ఫొటో తీసుకున్నారు. పాన్ వరల్డ్ మూవీగా మొత్తం పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ'లో వరల్డ్ క్లాస్ మేకింగ్, సూర్య పర్ ఫార్మెన్స్ హైలైట్ కానుంది. హీరో సూర్య కెరీర్ లో హై బడ్జెట్ మూవీగా రూపొందుతున్న కంగువ ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఒక స్పెషల్ ఫిల్మ్ కాబోతోంది. త్వర లోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు. త్రీడీలోనూ 'కంగువ' ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బాబుకు జన్మనిచ్చిన హీరో నిఖిల్ దంపతులు



యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ భార్య డాక్టర్ పల్లవి వర్మ ఈరోజు హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బాబుకు జన్మనిచ్చారు. తల్లీబిడ్డా ఇద్దరూ ఆరోగ్యంగా వున్నారు. ఈ సందర్భంగా నిఖిల్, పల్లవి కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆసుప త్రికి వెళ్లి దంపతులకు శుభాకాంక్షలు తెలి పారు. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటోలను పంచుకున్నారు నిఖిల్. సందర్భంగా నిఖిల్ అభిమానులు, స్నేహితులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 2020లో నిఖిల్, పల్లవిల వివాహం జరిగింది. ప్రస్తుతం పాన్‌ఇండియా మూవీ స్వయంభూలో నిఖిల్ నటిస్తున్నారు. దీంతో పాటు ది ఇండియా హౌస్, కార్తికేయ 3 చిత్రాలు కూడా పైప్లైన్లో ఉన్నాయి.

## భీమా గూస్‌బంప్స్ టైటిల్ సాంగ్



మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా టీజర్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రస్తుతం ప్రచార కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. గోపీచంద్, మాళవిక శర్మల అందమైన కెమిస్ట్రీని చూపించిన ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఎ హర్ష దర్శకత్వంలో శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ లావిష్‌గా నిర్మించిన ఈ చిత్రం సెకండ్ సింగిల్ గల్లీ సౌండుల్లో పాటని విడుదల చేశారు. లైవ్‌లీ కంపోజిషన్‌కు పేరు పొందిన రవి బస్రూర్ గూస్ బంప్స్ తెప్పించే మ్యాసీవ్ ట్రాక్‌ని స్కోర్ చేసారు. గోపీ చంద్ పాత్ర గురించి చెప్పే టైటిల్ ట్రాక్ ఇది. తను నేర స్తులను భయపెట్టే ఆరో గెంట్ పోలీసు. సంతోష్ వెంకీ వోకల్స్ పాటలోని ఎనర్జీని పర్ఫెక్ట్‌గా మ్యాచ్ చేశాయి. ఆసక్తి కరమైన విషయం ఏమిటంటే, కంపోజర్ రవి బస్రూర్, సింగర్ సంతోష్ వెంకీ కలిసి ఈ పాటకు సాహిత్యాన్ని అందించారు. అద్భుతమైన కంపోజి షన్, సాహి త్యం, పవర్ ఫుల్ వోకల్స్‌తో ఈ పాట మాస్‌ని అలరిస్తోంది. ఈ సిని మాలో ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

## బడే మియాన్ చోటే మియాన్ టైటిల్ ట్రాక్



బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తో కలిసి నటిస్తున్న సినిమా బడే మియాన్ చోటే మియాన్. అలీ అబ్బాస్ జాఫర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇటీవలే ఫస్ట్ పోస్టర్ బయటకి వచ్చింది. అక్షయ్, టైగర్ ఇద్దరు గన్స్ పట్టుకోని యాక్షన్ మోడ్ లో కనిపిస్తున్న పోస్టర్ తో రిలీజ్ డేట్ ని కూడా మేకర్స్ అనౌన్స్ చేసారు. ఈద్ సందర్భంగా ఏప్రిల్ లో బడే మియాన్ చోటే మియాన్ సినిమా రిలీజ్ కాబోతుంది. బడే మియాన్ చోటే మియాన్ సినిమా నుండి టైటిల్ ట్రాక్ విడుదల అయ్యింది. విశాల్ మిశ్రా తనదైన శైలిలో సాంగ్ ను అందించాడు. ఈ ట్రాక్ లో అక్షయ్, టైగర్ హుక్ స్టెప్ ఫ్యాన్స్ ను, మూవీ లవర్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ గ్లిమ్స్ కు విశేష స్పందన లభించింది. ఈ సినిమాకు ఏక్ థా టైగర్, సుల్తాన్ సినిమాల ఫేమ్ అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుండగా.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ లో ఈ చిత్రం హిందీ తో పాటు తెలుగు లో విడుదల అవుతోంది.

## మార్చి 22న రోటి కపడా రొమాన్స్

హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ డోస్ (టీజర్)కు అనూహ్యమైన స్పందన వచ్చింది. సెకండ్‌డోస్‌లో భాగంగా విడుదల చేసిన ఈ సినిమాలోని అరెరె.. అరెరె అనే లిరికల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. మార్చి 22న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నలుగురు స్నేహితుల కథ ఇది. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈ చిత్రంలో చూపిస్తు న్నాం. నేటి యువతరాన్ని అమితంగా ఆకట్టుకునే ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడా వున్నాయి. అభిరుచి గల నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌తో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. తప్పకుండా ఈ చిత్రం యూత్కు ఓ ఫెస్ట్‌లో వుంటుంది అన్నారు.





## వేదిక ఫియర్ స్పెషల్ పోస్టర్

కాంచన 3, రూలర్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన టాలెంటెడ్ హీరోయిన్ వేదిక. ఆమె లీడ్ రోల్ లో నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూ సర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి మరియు సామ సురేందర్ రెడ్డి కో ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. దర్శకురాలు హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. ఇవాళ హీరోయిన్ వేదిక వుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్ డే విశెస్ చెబుతూ ఫియర్ మూవీ టీమ్ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో వేదిక బ్యూటిఫుల్ మేకోవర్ లో కనిపించి ఆకట్టుకుంటోంది. ఫియర్ సినిమాలో వేదిక క్యారెక్టర్ కొత్తగా ఉంటూ ప్రేక్షకు లను మెస్మరైజ్ చేయనుంది. ఆమె కెరీర్ లో ఇదొక స్పెషల్ మూవీ అవుతుందని చిత్రబృందం చెబుతు న్నారు. ప్రస్తుతం ఫియర్ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరువుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయబోతున్నారు.

## నేను కూడా వాళ్లలానే



మాజీ మిస్ వరల్డ్..మిస్ ఇండియా మానుషీ చిల్లర్ సుపరిచితురాలే. బాలీవుడ్ లో 'సామ్రాట్ పృథ్వీరాజ్'లో కనిపించింది. కానీ అమ్మ డికి డెబ్యూ ఆశించిన ఫలితా న్నివ్వ లేదు. అటుపై నటించిన 'గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ' కూడా నిరాశే మిగిల్చింది. అయినా ఆ వైఫల్యాలేవి మానుషి కెరీర్ పై పెద్దగా ప్రభావం చూపలేదు. కొత్త అవకాశాలు అందుకుంటూనే ఉంది.

ప్రస్తుతం టాలీవుడ్ లో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తోంది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'ఆపరేషన్ వాలంటైన్' తో పాటు..మరో రెండు మూడు సినిమాలు చేస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన 'ఆపరేషన్ వాలంటైన్' ప్రచార చిత్రాలు సినిమాకి మంచి బజ్ తీసుకొచ్చాయి. మార్చిలో సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో యూనిట్ ప్రచారం పనులు మొదలు పెట్టింది. దీనిలో భాగంగా మానుషి కెరీర్ కి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. 'ప్రస్తుతం అనేది కేవలం ఏడాది మాత్రమే ఉంటుందేమో. ఆ తర్వాత కెరీర్ ని నిర్దేశించాల్సింది నటన మాత్రమే. మిస్ ఇండియా –మిస్ వరల్డ్ వంటి ప్లాట్ఫారమ్లు అనేవి కేవలం ఎంట్రీ వరకే. అవి పరిచయం చేయడం వరకే పరిమితం. నా దృష్టిలో అది కూడా కష్టమే. అలా కానీ పక్షంలో నటన అనేది ప్రారంభించాల్సి ఉంటుంది. కాల క్రమంలో మెరుగైన నటనతో మెప్పించాల్సి ఉంటుంది. నటి ఎప్పుడూ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ ఉండాలి. ఆపరేషన్ వాలెంటైన్ ఫలితం గురించి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఐశ్వర్యరాయ్ – సుస్మితా సేన్ పోషించిన గ్లామర్ పాత్రలు నేను పోషించడానికి సిద్ధంగా ఉన్నాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044